నిజం చెప్తుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక




సూర్యాపేట ఆదివారం 4-1-2026 ఎడిటర్: కామళ్ల కాంతయ్య సంపుటి: 4 సంచిక:354 పేజీలు: 4 వెల: రూ.1/-

## కొండగట్టు ఆలయంలో పవన్ కల్యాణ్

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శనివారం ఉదయం హెలికాప్టర్ లో కొండగట్టు చేరుకున్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పర్యటన నేపథ్యంలో పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఏపీ ఉప ముఖ్యమంత్రి హోదాలో ఆలయానికి వచ్చిన జనసేనానికి అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం అంజన్నకు ప్రత్యేక పూజలు చేశారు.





### బీఆర్ఎస్ హయంలోనే కృష్ణా జాలాల్లో

# రాష్ట్రానికి అన్యాయం

- కృష్ణా జలాలపై తెలంగాణ హక్కులను వదులుకోం
- ఈ అంశంలో మాపై పదే పదే దుష్ప్రచారం చేస్తున్నార
- బీఆర్ఎస్ కంటే మిన్నగా నీటి హక్కులు కాపాడే ప్రయత్నం చేస్తున్నాం
- తెలంగాణకు 299 టీఎంసీలు చాలని రాసిచ్చిన ఘనత బీఆర్ఎస్ దే
- కాళేశ్వరంపై అధిక మోజు.. పాలమూరు నిర్లక్ష్యం

హైదరాబాద్,జనవరి3,(నిజం చెప్తుతాం)

కృష్ణా జలాలపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలంగాణ అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. బీఆర్ఎస్ సభ్యులు సభకు ఎందుకు రావడంలేదని, దీనిపై బీఆర్ఎస్ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. కృష్ణా జలాలపై తెలంగాణ హక్కులను వదులుకోమని, ఈ అంశంలో మాపై పదే పదే దుష్ప్రచారం చేస్తున్నారని మంత్రి ఉత్తమ్ మండిపడ్డారు. బీఆర్ఎస్ కంటే మిన్నగా నీటి హక్కులు కాపాడే ప్రయత్నం చేస్తున్నామని, బీఆర్ఎస్ హయంలోనే కృష్ణా జాలాల్లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. తెలంగాణకు 299 టీఎంసీలు చాలని రాసిచ్చిన ఘనత బీఆర్ఎస్ దే అని ఆయన విరుచుపడ్డారు. కృష్ణా ట్రైబ్యునల్ తీర్పు వచ్చే వరకు ఆంధ్రప్రదేశ్ కి 512 టీఎంసీలు ఇవ్వొచ్చని, బీఆర్ఎస్ హయంలో ఇరిగేషన్ పై రూ.1.83 లక్షల కోట్లు ఖర్చు చేసినప్పటికి ఎక్కడ కూడా చెప్పుకోదగ్గ స్థాయిలో కొత్త ఆయకట్టును సృష్టించలేకపోయారని ఇరిగేషన్ మంత్రి ఎద్దేవా చేశారు. 2022 వరకు పాలమూరు రంగారెడ్డికి డీపీఆర్ కూడా తయారు చేయలేదని, ఈ ప్రాజెక్ట్ ను 90 శాతం పూర్తి చేసినట్టు కేసీఆర్ చెబుతున్నారని అన్నారు. కానీ 33 శాతానికి మించి ఈ ప్రాజెక్ట్ పనులు పూర్తి కాలేదని, డీపీఆర్ ఇచ్చేలోపే 20 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశారని తెలిపారు.మేం అధికారంలోకి వచ్చేనాటికి రూ.10 వేల కోట్లు ఇరిగేషన్ బిల్లులు పెండింగ్ ఉన్నాయి



## మెక్సికోలో భూకంపం

- రిక్టర్ స్కేల్‌పై 6.3 గా నమోదైనట్లు పేర్కొన్న జీఎఫ్‌జెడ
- దక్షిణ మెక్సికోలోని గెరెరో రాష్ట్రంలో భూ ప్రకంపనలు
- రాజధాని సిటీలో ఎలాంటి నష్టం జరగలేదన్న మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షీన్‌బామ్

జనవరి3,(నిజం చెప్తుతాం)

మెక్సికోలో నిన్న ఉదయం భారీ భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 6.3గా నమోదైనట్లు జర్మన్ రీసెర్చ్ సెంటర్ ఫర్ జియోసైన్సెస్ (జీఎఫ్‌జడ్) తెలిపింది. దక్షిణ మెక్సికోలోని గెరెరో రాష్ట్రంలో ఈ భూకంపం సంభవించగా, భూకంప కేంద్రం భూమికి సుమారు 10 కిలోమీటర్ల (6.21 మైళ్లు) లోతులో ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

### వ్యక్తిగత దూషణలు, అర్థంలేని ఆరోపణలు చేయడం

# దురదృష్టకరం

- మోదీపై కూనంనేని వ్యాఖ్యలు.. తీవ్రంగా స్పందించిన కిషన్ రెడ్డి
- అంతర్జాతీయస్థాయిలో దేశం గౌరవాన్ని పెంచుతున్న నాయకుడు మోదీ అన్న కిషన్ రెడ్డి
- ప్రధానిపై కూనంనేని అభ్యంతరకర వ్యాఖ్యలను ఖండిస్తున్నానన్న కిషన్ రెడ్డి

హైదరాబాద్,జనవరి3,(నిజం చెప్తుతాం)



రాజకీయాల్లో హుందాతనం, పరిణతి అవసరమని, కానీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వ్యక్తిగత దూషణలు, అర్థంలేని ఆరోపణలు చేయడం దురదృష్టకరమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ప్రధానిపై ఆయన చేసిన వ్యాఖ్యలు హేయమైనవని అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికై, దేశాభివృద్ధికి అహోరాత్రులు శ్రమిస్తూ, అంతర్జాతీయస్థాయిలో భారతదేశ గౌరవాన్ని పెంచుతున్న నాయకుడు మోదీ అని కొనియాడారు.అలాంటి ప్రధానిపై కూనంనేని అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయడాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని కిషన్ రెడ్డి అన్నారు. ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయ దివాలాకోరుతనాన్ని బయటపెట్టాయని విమర్శించారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారనే విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. కూనంనేని వంటి వారు చేస్తున్న వ్యాఖ్యలతో ప్రజాస్వామ్య విలువలపై, రాజకీయ వ్యవస్థపై ఏవగింపు కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రధాని మోదీపై కూనంనేని సాంబశివరావు చేసిన వ్యాఖ్యలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని కోరారు. ఇలాంటి అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయకుండా, సభా మర్యాదలు పాటించేలా చొరవ తీసుకోవాలని కిషన్ రెడ్డి సభాపతిని కోరారు.



### ప్రధాని మోదీకి సీపీఐ ఎమ్మెల్యే

# క్షమాపణ చెప్పాల్సిందే

- ప్రధానిపై సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వ్యాఖ్యలను ఖండిస్తున్నానన్న బండి
- కమ్యూనిస్టు భావజాలం ప్రజాదరణ కోల్పోవడానికి బాధ్యతలేని, అసభ్యకరమైన భాషే కారణం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి తెలంగాణ సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు క్షమాపణ చెప్పాల్సిందేనని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. ప్రధాని మోదీపై కూనంనేని చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.

# వెనెజులాపై అమెరికా దాడి..

- వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోను అరెస్ట్ చేసిన అమెరికా
- సైనిక స్థావరంపై దాడి చేసి మదురో దంపతులను బంధించిన యూఎస్ దళాలు
- అమెరికా చర్యపై ఐక్యరాజ్యసమితి తీవ్ర ఆందోళన, అభ్యంతరం
- ఇది ప్రమాదకరమైన సంప్రదాయానికి దారితీస్తుందని హెచ్చరించిన యూఎన్ చీఫ్




జనవరి3,(నిజం చెప్తుతాం)

వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా సైన్యం బందీగా పట్టుకోవడంపై ఐక్యరాజ్యసమితి (ఐరాస) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అమెరికా చేపట్టిన ఈ సైనిక చర్య ప్రమాదకరమైన సంప్రదాయానికి దారితీస్తుందని యూఎన్ సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రస్ హెచ్చరించారు. ఈ పరిణామం అంతర్జాతీయ చట్టాలను గౌరవించకపోవడమేనని ఆయన తీవ్రంగా ఆక్షేపించారు. శనివారం తెల్లవారుజామున అమెరికాకు చెందిన డెల్టా దళాలు వెనిజులాలోని ఒక సైనిక స్థావరంపై దాడి చేశాయి. ఈ ఆపరేషన్‌లో అధ్యక్షుడు మదురోతో పాటు ఆయన భార్య సిలియా ఫ్లోరెస్‌ను అదుపులోకి తీసుకున్నారు.

### రెండేళ్లుగా కేసీఆర్ సభకు

# రాకపోవడం విచారకరం

- కేసీఆర్ నదీ జలాల గురించి మాట్లాడారన్న ముఖ్యమంత్రి
- ఆయన చెప్పినందువల్లే నదీ జలాల అంశాన్ని చర్చకు పెట్టామని వెల్లడి
- కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి సలహాలు ఇస్తారని భావించాను: సభలో రేవంత్ రెడ్డి



హైదరాబాద్,జనవరి3,(నిజం చెప్తుతాం)

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నదీ జలాల గురించి మాట్లాడితే, ఆయన సభకు వచ్చి రాష్ట్రానికి ఉపయోగపడే సలహాలు ఇస్తారని భావించానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నదీ జలాలపై కేసీఆర్ మాట్లాడిన వెంటనే అసెంబ్లీలో చర్చకు పెట్టామని, కానీ ఆయన మాత్రం సభకు రాలేదని అన్నారు. శాసనసభలో 'నీళ్ల-నిజాలు'పై జరిగిన స్వల్పకాలిక చర్చలో భాగంగా ముఖ్యమంత్రి మాట్లాడారు.కృష్ణా నది ప్రాజెక్టులపై ప్రజలకు వాస్తవాలు తెలియాల్సి ఉందని ఆయన అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో, గత పదేళ్లలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు అన్యాయం జరిగిందని తెలిపారు.



# 'డిజిటల్ టెర్రరిజం'


- పాకిస్థాన్‌లో 8 మంది జర్నలిస్టులు, యూట్యూబర్లకు జీవిత ఖైదు
- ఇమ్రాన్ ఖాన్ అరెస్ట్ తర్వాత జరిగిన అల్లర్లతో సంబంధం ఉన్న కేసులో తీర్పు
- నిందితులు విదేశాల్లో ఉండటంతో వారి గైర్హాజరీలోనే విచారణ

పాకిస్థాన్‌లో యాంటీ-టెర్రరిజం కోర్టు (ఏటీసీ) సంచలన తీర్పు వెలువరించింది. 'డిజిటల్ టెర్రరిజం' ఆరోపణలు ఎదుర్కొంటున్న 8 మంది జర్నలిస్టులు, యూట్యూబర్లకు యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. నిందితులంతా విదేశాల్లో నివసిస్తుండటంతో, వారి గైర్హాజరీలోనే ఇస్లామాబాద్ ఏటీసీ న్యాయమూర్తి తాహిర్ అబ్బాస్ సిప్రా శుక్రవారం ఈ తీర్పును ప్రకటించారు.

### వేగంగా విస్తరిస్తున్న మెదడును తినే

# అమీబా

- ప్రపంచవ్యాప్తంగా 'బ్రెయిన్ ఈటింగ్ అమీబా' ముప్పు పెరుగుతోందని హెచ్చరిక
- వాతావరణ మార్పులు, పాత నీటి వ్యవస్థలే ప్రధాన కారణాలని అధ్యయనం వెల్లడి



జనవరి3,(నిజం చెప్తుతాం)

ప్రపంచవ్యాప్తంగా ప్రజారోగ్యానికి 'బ్రెయిన్ ఈటింగ్ అమీబా' (మెదడును తినే అమీబా) ముప్పు అంతకంతకూ పెరుగుతోందని తాజా అధ్యయనం హెచ్చరిస్తోంది. వాతావరణ మార్పులు, పాతబడిన నీటి సరఫరా వ్యవస్థలు, పర్యవేక్షణలో లోపాల కారణంగా ఈ ప్రమాదకర సూక్ష్మజీవులు నీటిలో, పర్యావరణంలో విస్తరిస్తున్నాయని పర్యావరణ, ప్రజారోగ్య శాస్త్రవేత్తల బృందం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ అధ్యయన వివరాలు 'బయోకంటామినెంట్' జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.సాధారణంగా మట్టి, నీటిలో కనిపించే ఈ ఏకకణ జీవులను 'ఫ్రీ-లివింగ్ అమీబే' అని కూడా పిలుస్తారు. వీటిలో చాలా వరకు ప్రమాదకరం కానప్పటికీ, కొన్ని జాతులు ప్రాణాంతక ఇన్ఫెక్షన్లకు కారణమవుతాయి.

# కొనసాగుతున్న ఎన్ కౌంటర్

- 12 మంది మావోయిస్టుల మృతి
- దక్షిణ బస్తర్ జిల్లా అడవుల్లో కాల్పుల మోత
- ఉదయం 5.30 గంటలకు ప్రారంభమైన కాల్పులు
- కొనసాగుతున్న సెర్చ్ ఆపరేషన్



జనవరి3,(నిజం చెప్తుతాం)

ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి మావోయిస్టులపై భద్రతా బలగాలు విరుచుకుపడుతున్నాయి. బీజాపూర్ జిల్లా దక్షిణ అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో 12 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఈ ఉదయం భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య తీవ్రస్థాయిలో కాల్పులు చోటుచేసుకున్నాయి. దక్షిణ బస్తర్ ప్రాంతంలో మావోయిస్టుల సంచారం ఉందన్న సమాచారం అందడంతో డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ) బృందాలు గాలింపు చర్యలు ప్రారంభించాయి. ఈ క్రమంలో ఉదయం సుమారు 5.30 గంటల సమయంలో అటవీ ప్రాంతంలో దాగి ఉన్న మావోయిస్టులు ఒక్కసారిగా కాల్పులకు దిగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. భద్రతా బలగాలు కూడా వెంటనే ప్రతిస్పందించడంతో రెండు వైపులా ఎదురుకాల్పులు జరిగాయి.కాల్పులు ముగిసిన తర్వాత ఆ ప్రాంతాన్ని పూర్తిగా జల్లెడ పట్టిన భద్రతా బలగాలకు 12 మంది మావోయిస్టుల మృతదేహాలు లభ్యమయ్యాయి.

# పూలజీ బాబా వార్షికోత్సవ కరపత్రలు విడుదల

**- న్యాయవాది పంద్రం శంకర్ ఆధ్వర్యంలో**

బోథ్ జనవరి 03,(నిజం చెపుతాం): ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం పట్నాపూర్ గ్రామపంచాయతిలోని ఇంకర్ పల్లి గ్రామంలో నిర్వహించనున్న పూలజీ బాబా 18వ ధ్యాన కేంద్రం వార్షికోత్సవ కార్యక్రమన్ని విజవంతం చేయాలనీ న్యాయవాది పంద్రం శంకర్ పిలుపునిచ్చారు ఈసందర్భంగా శనివారం గ్రామస్తులతో కలిసి కరపత్రలను విడుదల చేశారు . తేదీ 5.1.2026 నుండి 6.1.2026 మంగళవారం రోజు వరకు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పూలజీ బాబా భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమన్ని విజయవంతం చేయాలనీ కోరారు. ఈకార్యక్రమంలో ధ్యాన కేంద్రం అధ్యక్షులు ఆడేం నాగోరావ్ గ్రామపటేల్ ఆడేం జూగాదిరావు సర్మేడి ఆడేం భీంరావ్



మాజీ సర్పంచ్ తోడషం గోపాల్ ఆడేం పురుషోత్తం సిడం రాంపలకు ప్రభాకర్ శంబు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఏఆర్ కాన్వర్షన్‌పై వచ్చిన బెటాలియన్ కానిస్టేబుల్స్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు

నిర్మల్, జనవరి 3: (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) 2013 బ్యాచ్‌కు చెందిన 7వ బెటాలియన్ తెలంగాణ స్టేట్ స్పెషల్ పోలీస్ కానిస్టేబుల్స్ నిర్మల్ జిల్లాకు ఏఆర్ కాన్వర్షన్‌పై నియామకం పొందిన సందర్భంగా, వారు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్‌ను జిల్లా పోలీస్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నూతనంగా నియామకం పొందిన కానిస్టేబుల్స్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ....పోలీస్ విభాగంలో క్రమశిక్షణ, విధి నిబద్ధత, అంకితభావం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ, చట్ట పరిరక్షణ, శాంతి భద్రతల నిర్వహణలో నిష్పక్షపాతంగా, సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు. అలాగే, జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, బందోబస్తు విధులు, ప్రత్యేక ఆపరేషన్లు, ప్రజా



భద్రతకు సంబంధించిన విధుల్లో పూర్తి నైపుణ్యం, సమన్వయంతో పని చేయాలని తెలిపారు. పోలీస్ శాఖ ప్రతిష‘ను మరింత పెంచే విధంగా ప్రతి ఒక్కరు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలని తెలియ జేశారు.

# బీఆర్ఎస్ లో చేరిన దేగామ సర్పంచ్ దుర్వ దేవు బాయి లక్ష్మణ్

కండువా కప్పి ఆహ్వానించిన మాజీ మంత్రి హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి బజారత్నూర్ జనవరి 03,(నిజం చెపుతాం):అదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని దేగామ గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన దుర్వ దేవుబాయి లక్ష్మణ్ ని శనివారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి వర్యులు హరీష్ రావు మరియు సబితా రెడ్డి గార్ల సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనిల్ జాదవ్ నాయకత్వాన్ని బలపరచాలని, అభివ ృద్ధి ఎమ్మెల్యే తోనే సాధ్యమని, బీఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం కష్టపడాలని, పార్టీ అధికారంలోకి రాగానే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు.



# సావిత్రి బాయి ఫూలే జయంతి

**- మహిళ ఉపాధ్యాయినుల దినోత్సవం సందర్భంగా సన్మాన కార్యక్రమం**

జనవరి 3 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)జిల్లాలో సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా మహిళ ఉపాధ్యాయినుల దినోత్సవం తేదీ 03.01.2026 న మధ్యాహ్నం 2.00 గం.లకు జిల్లా కలెక్టరేట్ ఐ డి ఓ సి లోని కానారేన్స్ హాల్ లో నిర్వహించబడుతుంది. ఈ సందర్భంగా గౌరవ జిల్లా కలెక్టర్ గారి చే జిల్లాలో పనిచేయుచున్న ఉత్తమ మహిళా ఉపాధ్యాయినులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించబడును. కావున జిల్లాలోని అన్నీ ఉపాధ్యాయ సంఘ బాధ్యులు, అందరూ ఉపాధ్యాయులు మరియు పాత్రికేయ ప్రముఖులు సమయానికి హాజరు అయి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు. అని నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజనం కోరారు




# బొరిగాంలో భక్తిశ్రద్ధలతో బంజారా దేవతల 'భోగ్' పూజలు

**- గ్రామానికి చెడు దృష్టి పడకుండా ప్రత్యేక ప్రార్థనలు**

**- పాల్గొన్న సర్పంచ్ రాథోడ్ వినేష్ మరియు గ్రామస్థులు**

నేరడిగొండ జనవరి 03(నిజం న్యూస్, ప్రతినిధి ):నేరడిగొండ,:మండలలోని బొరిగాం గ్రామంలో బంజారా సంస్క ృతీ సంప్రదాయాల ప్రకారం శనివారం 'భోగ్' కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ రాథోడ్ వినేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజా కార్యక్రమాల్లో గ్రామ ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

లోక కల్యాణం కోసం

గ్రామంలో ఎటువంటి దుష్ట శక్తులు ప్రవేశించకుండా, ప్రజలందరూ పాడిపంటలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ బంజారాల ఆరాధ్య దైవాలైన జగదాంబ దేవి, శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మరియు రామారావు మహారాజ్లకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, ప్రతి ఇల్లు ఆయురారోగ్యాలతో విరాజిల్లాలని ఈ భోగ్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.



ఆధ్యాత్మిక శోభలో బొరిగాం:

ఉదయం నుంచే గ్రామస్థులు ఆధ్యాత్మిక చింతనతో పూజల్లో నిమగ్నమయ్యారు. శాస్త్రోక్తంగా హోమం నిర్వహించి, అనంతరం దైవానికి నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సామూహిక ప్రసాద వితరణలో కులమతాలకు అతీతంగా గ్రామస్థులందరూ పంక్తి భోజనాలు చేశారు. ఈ వేడుకతో బొరిగాం గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్త్రీ విద్యకై పరితపించిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే

– రత్న సాన్వి వెలౌరే సొసైటీ ఫౌండర్ సత్యరాజ్ ఉపారపు

గుడిహత్నూర్ జనవరి 3 (నిజం చెపుతాం ప్రతినిధి)ఈ దేశంలోస్త్రీలకుదళితులకు, నిమ్మ వర్గాల వారికి విద్యను అందించడానికి పరి తపించిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే అని రత్న సాన్వి వెలౌరే సొసైటీ వ్యవస్థాపకులు ఉపారపు సత్యరాజ్ అన్నారు. సావిత్రి బాయిపూలే 195 వ జయంతి సందర్భంగా జయంతి వేడుకలు లింగాపూర్ లో ఘనంగా నిర్వహించారు

సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఇల్లాలి చదువుఇంటికే వెలుగు నింపుతుందని ఆనాడే గుర్తించిన మహోన్నత మూర్తి.. దేశంలో కుల, మత వివక్షకు వ్యతిరేకంగా ఉద్యమించిన ఆధునిక సమాజ దార్శనికురాలు సావిత్రిబాయి పూలే అని విద్యా భివ ృద్ధితోనే మహిళలకు సాధికారత ఏర్పడుతుందని సుమారు రెండు దశాబ్దాల క్రితమే



గుర్తించి, ఆ దిశగా ఉద్యమించిన ఆదర్శమూర్తి సావిత్రి భాయి పూలే అని ఆమె సేవలనుకొనియాడారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు రాహుల్, గణేష్, శివ కుమార్ గ్రామ యువకులు దిగంబర్ ఓం కుమార్ సునీల్ సుశీల్ పప్పు సంగరతన్ తదితరులు ఉన్నారు.

# జ్యోతిబాపూలే దంపతుల త్యాగం మరువలేనివి

– నల జనవరి 03,(నిజం చెపుతాం): ఆదిలాబాద్ జిల్లా సొనల మండల కేంద్రంలోని సంస్క ృత, విద్యావేత్త, భారతదేశపు మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శనివారం పూలే వెలౌరే సొసైటీ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సొసైటీ నాయకులు గాజుల పోతన్న, బత్తుల రమేష్ మాట్లాడుతూ.. అక్షరం తోటే జ్ఞానం వస్తుందని ఆ జ్ఞానం అంధకారాన్ని తొలగించి జీవితంలో వెలుగులు నింపుతుందనే ఉద్దేశంతో నాడు జ్యోతిబా పూలే అండతో సావిత్రిబాయి పూలే చదువుకొని అన్ని వర్గాలకు ముఖ్యంగా స్త్రీలకు విద్యను అందించే ద ృఢ సంకల్పంతో నాడు ఎన్నో పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యను అందించారని వారి దంపతుల త్యాగం మరువలేనిదని వారిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు



చదువులో ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బత్తుల రమేష్ , బీమార్మి అసెంబ్లీ ప్రెసిడెంట్ భగత్ ప్రవీణ్ బుద్ధిష్టు సొసైటీ ఆఫ్ ఇండియా మండలాధ్యక్షులు అమ ృత్ రావ్ పాటిల్, నాయకులు శీను, చంద్రకాంత్, బందు, కొమరం శంభు, సి రవీందర్, విట్టల్, తదితరు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర రెడ్డి ఐక్య వేదిక యూత్ ప్రధాన కార్యదర్శి పదవికి క్యాతం శివప్రసాద్ రెడ్డి రాజీనామా

గుడిహత్నూర్ ఆదిలాబాద్ జనవరి 3 2026 (నిజం చెపుతాం ప్రతినిధి)తెలంగాణ రాష్ట్ర రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ రెడ్డి సంఘానికి చేసింది ఏమి లేదని.. కేవలం మాటలతో కాలయాపన చేస్తూ ముందుకు వెళ్తుందని, రాష్ట్ర కమిటీ ఒంట్టేత్తు పోకడలు నచ్చక రాజీనామా చేస్తున్నట్టు క్యాతం శివప్రసాద్ రెడ్డి అన్నారు,చేసే పనులకంటే చెప్పే మాటలే ఎక్కువ ఉన్నాయని, కమిటీలు వేసుకొని సాధించింది శూన్యమని అన్నారు,రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ లకి తెలిపారు



సమన్వయము లేదని జిల్లాలో ఉన్న రెడ్డి కులస్థులకు ఇప్పటివరకు ఏ లాంటి సహాయం చేయలేదని మండిపడ్డారున్యాయం చేయలేనపుడు పదవులు ఎందుకని అన్నారు, ముఖ్య మంత్రి కి వినతిపత్రం ఇవ్వటం ద్వారా ఆదిలాబాద్ రెడ్డి సంఘానికి నిధులు మంజూరు అయ్యాయని గుర్తు చేశారు,కానీ రాష్ట్ర కమిటీ సోషల్ మీడియాలో మరెక్కడ కనిపించటం లేదన్నారు, అందుకే తెలంగాణ రాష్ట్ర రెడ్డి ఐక్య వేదిక యూత్ ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా చేస్తున్నట్టు

# అటవీ శాఖ పర్యావరణం అవగాహన







జనవరి 3 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) నిర్మల్ రేంజ్ సారంగపూర్ సెక్షన్‌లో కస్తూరిబా గాంధీ బాలికల ఉన్నత పాఠశాలలో అదుతేమైన అవగాహన కార్యక్రమం నిర్వహించాం!అడవి మంటల ప్రమాదాల గురించి, చైనా మాంజా నిషేధం గురించి, ప్లాస్టిక్ వాడకం మరియు ప్రక ృతిపై దాని ప్రభావం గురించి, అడవి-వన్యప్రాణుల చట్టాల గురించి విద్యార్థులకు అవగాహన .ఈ కార్యక్రమంలో మహమ్మద్ నజీర్ ఖాన్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సారంగపూర్, అన్నపూర , (ఎస్ ఓ ) (కే జి బి వి) రషీద్ (ఎఫ్ ఎస్ ఓ) వెన్నెలా సుజాత భూమేష్ (ఎఫ్ బి ఓ లు) ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. అందరం సురక్షితంగా, పర్యావరణాన్ని కాపాడుకుందాం! అని అటవీశాఖ అధికారులు తెలిపారు

# ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు వినియోగించుకోవాలి

**- సామాజిక కార్యకర్త సాబ్లే సంతోషింగ్**

నేరడిగొండ జనవరి 03(నిజం న్యూస్, ప్రతినిధి): అదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండల కేంద్రంలో నిర్వహించబోయే ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సామాజిక కార్యకర్త సాబ్లె సంతోష్ సింగ్ తెలిపారు. నేరడిగొండ సర్పంచ్ ఏలేటి నీలిమ – రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ గోతి గులాబ్ సింగ్ సౌజన్యంతో ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. సబ్లె సంతోష్ సింగ్ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఆరోగ్య సరిజికల్ అండ్ క్యాన్సర్ హాస్పిటల్ జనని జానీ సెంటర్ నేత్ర ఆప్టికల్స్ సహకారంతో వివిధ భాగాలకు చెందిన వైద్య నిపుణులచే సేవలను అందించనున్నట్లు



తెలిపారు. ఈ శిబిరం ద్వారా సాధారణ వైద్య పరీక్షలు ప్రత్యేక పరీక్షలు ఉచితంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. నెరడిగొండ మండలంలోని గ్రామపంచాయతీలకు చెందిన సర్పంచులు ఉప సర్పంచ్ లు,వార్డు సభ్యులు, మరియు ప్రజా ప్రతినిధులు, గ్రామ నాయకులు, పటేళు ్ల,దేవార్లు,కారోబారీలు, గ్రామ పెద్దలు, యువకులు,తమ తమ గ్రామ ప్రజలకు ఈ సమాచారాన్ని అందజేయాలని ఉచిత వైద్య సేవలను వినియోగించుకునేలా సహకరించాలని కోరారు. రేపు అనగా తేదీ 04/01/2026 రోజున ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు నేరడిగొండ మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ లో ప్రాంగణంలో నిర్వహించినట్లు తెలిపారు.

# రామ్ టెక్ గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన బొమ్మల గంగాధర్ ముదిరాజ్ కి శుభాకాంక్షలు!

జనవరి 3 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) సంతోష్ ప్రసాద్ రమేష్ ముదిరాజ్ గంగాధర్ ముదిరాజ్ కి సన్మానం చేసి, వారి నాయకత్వంలో గ్రామం అభివ ృద్ధి చెందాలని కోరారు ఈ సందర్భంగా గంగాధర్ ముదిరాజ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతో రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతో గ్రామాన్ని అభివ ృద్ధి బాటలో వైపు నడిపిస్తానని ఈ సందర్భంగా గ్రామాన్ని అభివ ృద్ధి చేస్తానని వెల్లడించారు ఈ సందర్భంగా సంతోష్ ముదిరాజ్ సర్పంచ్ గంగాధర్ కి మా హ ృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు అలాగే గ్రామ ప్రజలకు సన్మానించిన సోదరులకు ముద్రాజ్ నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు



## డ్రాయింగ్, టైలరింగ్ పరీక్షల హాల్ టికెట్లు సిద్ధం

జనవరి 3 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)డ్రాయింగ్ , టైలరింగ్ పరీక్షల హాల్ టికెట్లు సిద్ధం. బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో ఈనెల 10 నుండి 13 వరకు నిర్వహించబడుతున్న డ్రాయింగ్ ,టైలరింగ్ లోయర్ హయ్యర్ టెక్నికల్ సర్టిఫికెట్ పరీక్షల హాల్ టికెట్లు వెబ్సైట్లో సిద్ధంగా కలవని నిర్మల్ జిల్లా విద్యాధికారి దర్శనం భోజన్న తెలిపారు. ఈ పరీక్షలకు దరఖాస్తు చేసిన అభ్యర్థులు బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ వెబ్సైట్ నుండి హాల్ టికెట్ను డౌన్లోడ్ చేసుకొని ఈ పరీక్షలకు హాజరు కావచ్చు అని సూచించారు. ఈ పరీక్షలు నిర్మల పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల జుమ్మెరత్ పేట్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల సోమవార్ పేట్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల కస్బా యందు ఉదయము మరియు పగలు నిర్వహించబడతాయని వెల్లడించారు

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

**- సర్పంచ్ గోదావరి**
**- లస్మన్నఉప సర్పంచ్ ఆడెపు రవిలి**



నేరడిగొండ జనవరి 03,(నిజం చెపుతాం): ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండల కేంద్రంలోని సంస్క ృత, విద్యావేత్త, భారతదేశపు మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శనివారం పాఠశాలలో ఆమె చిత్రపటానికి కుమారి గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి – లస్మన్న, ఉపసర్పంచ్ ఆడేపు రవి, ప్రధానోపాధ్యాయులు బి.గంగాధర్, ఉపాధ్యాయురాలు రాథోడ్ వాణిశ్రీ, శివ లీల, వివి శైలజ, చైర్మన్ చిట్టి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు రాథోడ్ వాణిశ్రీ మాట్లాడుతూ, అక్షరం తోటే జ్ఞానం వస్తుందని ఆ జ్ఞానం అంధకారాన్ని తొలగించి జీవితంలో వెలుగులు నింపుతుందనే ఉద్దేశంతో నాడు జ్యోతిబా పూలే అండతో సావిత్రిబాయి పూలే చదువుకొని అన్ని వర్గాలకు ముఖ్యంగా స్త్రీలకు విద్యను అందించే ద ృఢ సంకల్పంతో నాడు ఎన్నో పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యను అందించారని వారి దంపతుల త్యాగం మరువలేనిదని వారిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు చదువులో ముందుకు వెళ్లాలని తెలిపారు.

# చట్టాలపై అవగాహన కార్యక్రమం కల్పించిన ఇచ్చోడా సీఐ రమేష్ - ఎస్సై ఇమ్రాన్ ఖాన్




నేరడిగొండ జనవరి 03(,నిజం న్యూస్, ప్రతినిధి,):నేరడిగొండ మండలం లక్కంపూర్ గ్రామ పంచాయతీలో ఇచ్చోడ సిఐ రమేష్ చట్టాల పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా ఈ రోజుల్లో సైబర్ క్రైమ్ లో జరుగుతున్న మోసాలపై జాగ్రత్తలు, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరుగుతున్న ప్రమాదాలు వంటి అంశలపై అవగాహన కల్పించారు. మరియు యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగ ఉండాలన్నారు.డైల్ 100 మరియు 1930 నెంబర్ల వినియోగాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో సీఐతో పాటు ఎస్సైఇమ్రాన్, హెడ్ కాన్స్టేబుల్ జాదవ్ అశోక్, సర్పంచ్ సుజాత–గంగాధర్, ఉప సర్పంచ్ పూజ–సిద్దేశ్వర్, పోలీసులు మరియు గ్రామస్తులు ఉన్నారు.అనంతరం సీఐ మరియు ఎస్సై లను గ్రామస్తులు శాలువ కప్పి సన్మానించారు.

# పలు కుటుంబాలను పరమర్శించిన బిఆర్ఎస్ నాయకులు



తాంసి జనవరి 03,(నిజం చెపుతాం) : ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలం పాలోడి గ్రామం లో ఇటివల ట్రాక్టర్ నుండి పడి గాయలైన ప్రవీణ్ అదేవిధంగా బైక్ అదుపుతప్పి గాయలైన రమాకాంత్ ఈ ఇద్దరు యువకులు అనారోగ్యంతో బాదపడుతున్న పోసాని ఇంటికి వెళ్లి వాళ్ల ప్రమాదనికి గల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శనివారం ఈరగొల్ల అశోక్ సర్పంచ్ ఆయన మాట్లాడుతూ ...మానసికంగా ఆధర్య పడవద్దని ,దైర్యంగా ఉండాలనీ ఏ అవసరం ఉన్నా మీకు అండగా తోడుగా ఉంటామని ఆయన అన్నారు... ఈ కార్యక్రమంలో జామిడి సర్పంచ్ ఈరగొల్ల అశోక్, మాజి ఎంపిటి మలపతి, అశోక్ ,నాయకులు, వినోద్ రెడ్డి, హరిప్రసాద్, పాలోడి బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మేజర్ గ్రామపంచాయతి ఇచ్చోడ సర్పంచ్ జలై జాకు కు సన్మానం

**- ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏలేటి అశ్విన్ రెడ్డి**



ఇచ్చోడ జనవరి 03,(నిజం చెపుతాం): అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలోని ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో ఇచ్చోడ సర్పంచ్ గా గెలుపొందిన జలై జాకుని నేరడిగొండ క్యాంపు కార్యాలయం లో ఏలేటి అశ్విన్ రెడ్డి సన్మానించారు . శనివారం అశ్విన్ రెడ్డి గమాట్లాడుతూ డబ్బుతో కాకుండా ప్రేమతో ప్రజల మనసులు గెలవచ్చని నిరూపించిన జలై జాకు అన్న కి శు భాకాంక్షలు తెలియచేస్తూ, మీ నాయకత్వం లో ఇచ్చోడ ని మరింత అభివ ృద్ధి పథం వైపు ముందుకు తీసుకెళ్లాలని మీ వెనకాల ఎల్ల వేళల నా సహాయసాకారాలు ఉంటాయని తెలియచేసారు.ఈ కార్యక్రమం లో బోథ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆడే వసంత్ ,ఇచ్చోడ మండల్ కన్వీనర్ నారాయణ్ రెడ్డి ,మాజీ ఎంపీటీసీ ప్రవీణ్ రెడ్డి ,బోరిగామ సర్పంచ్ అసిఫ్ ఖాన్ ,నియోజకవర్గ మైనార్టీ చైర్మన్ ముస్తఫా ,బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుడాల అనీష్ ,సొనల మాజీ సర్పంచ్ సోయం బాపురావు ,సీనియర్ నాయకులు షఫీ అహ్మద్ ,రాజు రెడ్డి ,శ్రీకాంత్ రెడ్డి ,శివ కుమార్ ,నరేష్ రెడ్డి ,రామ్ లక్ష్మణ్ గౌడ్ ,ఖదీర్ ,వాజిద్ ,ఫారూఖ్ తదితరులు ఉన్నారు .

# అస్తవ్యస్తంగా ఓటర్ లిస్ట్



**- పల్లె వెంకటరెడ్డి**



హుజూర్ నగర్ జనవరి 3 నిజం చెపుతాం న్యూస్ త్వరలో జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి విడుదల చేసిన ఓటర్ లిస్టులో ఓటర్ల పేర్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని సిపిఐ(ఎం)పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు.ఈవిషయమై శనివారం కమిషనర్ శ్రీనివాసరెడ్డికి పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ 28 వార్డులకు గాను విడుదల చేసిన ఓటర్ లిస్టులో అనేక మంది పేర్లు తార్ మారయ్యా యన్నారు.ఎవరి పేర్లు ఏ వార్డులో ఉన్నాయో తెలుసుకోలేక వందలాది మంది ఓటర్లు మున్సిపాలిటీ చుట్టూ తిరుగుతున్నారన్నా రు.రెండు సంవత్సరాలకు పైగా ప్రతివారం రెవిన్యూ అధికారులు రాజకీయ పార్టీల సమావేశాలు ఏర్పాటుచేసి,ఎవరి ఓట్లు తీసివేయడం జరగదు,ఎవరింట్లో ఓటుంటే,ఆఇల్లు ఏ వార్డులో ఉంటే అవార్డులోనే ఉంటుందని పదేపదే చెప్పారు.తీరా ఓటర్ లిస్టు పరిశీలిస్తే వార్డులకు,ఇండ్లకు సంబంధం లేకుండా ఇష్టానుసారంగా ఓటర్ లిస్టు తయారు చేసినట్లుగా కనిపించిందన్నారు.కొందరు తమకు అనుకూలమైన వారి పేర్లను వారు పోటీ చేయాలనుకునే వార్డులలో పెట్టుకున్నారని ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయని, వీటన్నిటిపై విచారణ చేసి వెంటనే వార్డులవారీగా ఆయావార్డులో ఉన్న ఇంటి నెంబర్లను అవార్డులలో నే,ఆఇంట్లో ఓట్ల అవార్డులోనే ఉంచే విధంగా చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం,వట్టేపు సైదులు,పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మకొమ్మయోన,రేపాకుల మురళి,చిన్నం వీరమల్లు,ఎలక సోమయ్య గౌడ్,దుగ్గి వేణు వట్టికూటి నాగేశ్వరరావు తదితరులుపాల్గొన్నారు

# నిర్మల్ మున్సిపాలిటీలో ఓటర్ లిస్ట్ తప్పులను సరిదిద్దాలని బిజెపి డిమాండ్

**- మున్సిపల్ కమీషనర్‌ని కలిసిన బిజెపి సీనియర్ నాయకులు**



జనవరి 3 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)నిర్మల్ మున్సిపాలిటీలో ఓటర్ లిష్టు తప్పులను సరిదిద్దాలని బిజెపి సీనియర్ నాయకులు మున్సిపల్ కమీషనర్‌ను కలిశారు. గ్రామాల్లోని ఓటర్లను నిర్మల్ వార్డుల్లో చేర్చడం మరియు సంబంధం లేని వ్యక్తుల ఓట్లను హిందూ మెజారిటీ వార్డుల్లో అక్రమంగా చేర్చడం జరిగిందని వారు పేర్కొన్నారు.కమీషనర్ వెంటనే స్పందించి, 2019 ఓటర్ లిస్ట్‌ను పరిశీలించి తప్పులను సరిదిద్దుతామని హామీ ఇచ్చారు. త్వరలో కొత్త లిస్ట్‌లో అన్ని సవరణలు జరుగుతాయని తెలిపారు.ఈ సమావేశంలో నిర్మల్ జిల్లా భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షులు అంజు కుమార్ రెడ్డి, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి సామ రాజేశ్వర్ రెడ్డి, అసెంబ్లీ కన్నవర్ గాదె విలాస్ పాల్గొన్నారు.మున్సిపల్ కమీషనర్‌ని కలిసిన బిజెపి సీనియర్ నాయకులు– నిర్మల్ మున్సిపాలిటీలో ఓటర్ లిష్టు తప్పులను సరిదిద్దాలని డిమాండ్– 2019 ఓటర్ లిస్ట్‌ను పరిశీలించి తప్పులను సరిదిద్దుతామని కమీషనర్ హామీ ఇచ్చారు

# బీమ్ ఆర్మీ ఆధ్వర్యంలో అమ్మ సావిత్రిబాయి పూలే 195 వ జయంతి వేడుకలు



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జనవరి 03(నిజం చెపుతాం)శనివారం బీమ్ ఆర్మీ ఆధ్వర్యంలో అమ్మ సావిత్రిబాయి పూలే 195 వ జయంతి కార్యక్రమం నిర్మల్ మినీ ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించడం జరిగింది మరియు భారతదేశంలోని మొట్టమొదటి మహిళా ఉ పాధ్యాయురాలు మహాత్మ జ్యోతిరావు పూలే స్త్రీలకు చదువు వద్దన్నా ఆ సమయంలో తన భార్యకు చదువు నేర్పి మొట్టమొదటిసారిగా బీసీలకు ఎస్సీలకు ఎస్టీలకు చదువు నేర్పిన గొప్ప మేధావి సావిత్రమ్మ రుణం ఎప్పుడు తీసుకోలేము అందరూ కలిసికట్టుగా ఉండి ఆమె జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్పించాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ మెంబర్ నిగులరపు లింగన్న బి ఆర్మీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు దాసరి శివ మరియు ఓటర్కారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో లక్ష తులసి పూజా కార్యక్రమ ఘనంగా నిర్వహించారు




హుజూర్ నగర్ జనవరి 3 నిజం చెపుతాం న్యూస్ ధనుర్మాసం సందర్భగాలక్ష తులసి పూజా కార్యక్రమ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో అత్యంత వైభవంగా కన్నుల పండగ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు తదుపరి అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు పోలిశెట్టి వెంకటేశ్వర్లు.ప్రధాన కార్యదర్శి సింగిడి కొండ కరుణాకర్ కోశాధికారి కోటేశ్వరరావు శ్రీ గోదా సేవా తరంగిణి అధ్యక్షురాలు గుండా సుశీల ఝాన్సీ రాణి సుమతి సత్యవతి అరుణ విజయ శారద లక్ష్మి రామారావు పద్మ బండి నాగేశ్వరరావు శ్రీనివాసరెడ్డి ఆదినారాయణ ఆకుల రాంబాబు ఎల్లావుల రాము ఉ దారియాదగిరి తదితరులు భక్తులు పాల్గొన్నారు

# పురపాలిక ఎన్నికల ఓటర్ల జాబితా అస్తవ్యస్తం

**- కొండ హరీష్ గౌడ్**



హుజూర్ నగర్ జనవరి 3 నిజం చెపుతాం న్యూస్ భారతీయ జనతా పార్టీ హుజూర్ నగర్ పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ ఆధ్వర్యంలో నిన్న ప్రకటించిన మున్సిపల్ వార్డుల వారీగా ముసాయిదా ఓటర్ల జాబితా సవరణ గురించి హుజూర్ నగర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి గారిని కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ హుజూర్ నగర్ పట్టణంలో మున్సిపాలిటీ వారు ప్రకటించినటువంటి ముసాయిదా ఓటర్ల జాబితా మొత్తం కూడా అస్తవ్యస్తంగా ఉందని వార్డులతో సంబంధం లేనటువంటి ఓటర్లను చాలామందిని కలిపారని, పట్టణంలోని ఒక్కొక్క వార్డులో సుమారుగా 250 మంది ఓటర్లను వేరు వేరు ప్రాంతాల వారిని యాడ్ చేశారని వీటన్నింటిని కూడా క్షుణ ంగా పరిశీలించి తిరిగి వాటిని పాత మ్యాపింగ్ ప్రకారం చేసి మళ్లీ వార్డుల వారీగా జాబితాను ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గుండా గోపి, పట్టణ నాయకులు కొప్పెర సాయి, చుక్క హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే జయంతి సందర్భగా విద్యార్థులకు పెన్నుల పంపిణీ



నాగారం, జనవరి 03.నిజం చెపుతాం...సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని శనివారం నాగారం మండలం ఫణిగిరి గ్రామంలోని జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో గ్రామ సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేశారు.ఈ సందర్భగా సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి మాట్లాడుతూ, విద్యార్థులు కష్టపడి చదివి గొప్ప పేరు సంపాదించాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. సమాజంలో మహిళా విద్యకు బాటలు వేసిన సావిత్రిబాయి పూలే ను ఆదర్శంగా తీసుకొని క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. విద్యే మనిషి జీవితాన్ని మార్చే శక్తి అని, చదువు ద్వారానే సమాజంలో గౌరవం, అభివ ృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొని సావిత్రిబాయి పూలే గారి సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది

# పురపాలిక ఎన్నికల ఓటర్ల జాబితా అస్తవ్యస్తం

**కొండ హరీష్ గౌడ్**

హుజూర్ నగర్ జనవరి 3 నిజం చెపుతాం న్యూస్ భారతీయ జనతా పార్టీ హుజూర్ నగర్ పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ ఆధ్వర్యంలో నిన్న ప్రకటించిన మున్సిపల్ వార్డుల వారీగా ముసాయిదా ఓటర్ల జాబితా సవరణ గురించి హుజూర్ నగర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి గారిని కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ హుజూర్ నగర్ పట్టణంలో మున్సిపాలిటీ వారు ప్రకటించినటువంటి ముసాయిదా ఓటర్ల జాబితా మొత్తం కూడా అస్తవ్యస్తంగా ఉందని వార్డులతో సంబంధం లేనటువంటి ఓటర్లను చాలామందిని కలిపారని, పట్టణంలోని ఒక్కొక్క వార్డులో సుమారుగా 250 మంది ఓటర్లను వేరు వేరు ప్రాంతాల వారిని యాడ్ చేశారని వీటన్నింటిని కూడా క్షుణ్ణంగా పరిశీలించి తిరిగి



వాటిని పాత మ్యాపింగ్ ప్రకారం చేసి మళ్లీ వార్డుల వారీగా జాబితాను ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గుండా గోపి, పట్టణ నాయకులు కొప్పెర సాయి, చుక్క హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా విద్యార్థులకు పెన్నుల పంపిణీ

నాగారం, జనవరి 03.నిజం చెపుతాం...సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని శనివారం నాగారం మండలం ఫణిగిరి గ్రామంలోని జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో గ్రామ సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి మాట్లాడుతూ, విద్యార్థులు కష్టపడి చదివి గొప్ప పేరు సంపాదించాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. సమాజంలో మహిళా విద్యకు బాటలు వేసిన సావిత్రిబాయి పూలే ను ఆదర్శంగా తీసుకొని క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. విద్యే మనిషి జీవితాన్ని మార్చే శక్తి అని, చదువు ద్వారానే సమాజంలో గౌరవం, అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో



పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొని సావిత్రిబాయి పూలే గారి సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది

# రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా తనిఖీలు

మేళ్లచెరువు. జనవరి 3 ( నిజం చెప్పుతాం )మేళ్లచెరువు మండల కేంద్రంలో హుజూర్నగర్ రోడ్డు నందు మేళ్లచెరువు ఎస్ఐ పరమేష్ వారి సిబ్బందితో రోడ్డు భద్రత వారోత్సవాలను భాగంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో వాహనదారులకి ఆర్ సి బుక్స్ మరియు బండి ఫైన్ ఎవరైనా కట్టని వాళ్ళు ఉంటే కట్టించుకోవటం మరియు త్రిబుల్ రైడింగ్ రాష్ డ్రైవింగ్ చేయటం చేయవద్దని సూచనలు సలహాలు ఇచ్చి వాళ్ళు సుఖసంతోషాలతో ఉండాలని చెప్పి వాళ్లకు సలహా ఇవ్వటం జరిగినది ఈ కార్యక్రమంలో ఎస్సై పరమేష్ మరియు వారి సిబ్బంది పాల్గొనడం జరిగినది



# ఫణిగిరిలో భవన కార్మికుల నూతన కమిటీ ఎన్నిక

నాగారం జనవరి 03.నిజం చెపుతాం...నాగారం మండలం ఫణిగిరి గ్రామంలో భవన కార్మికుల నూతన కమిటీని ఏకగ్రీవంగా శనివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కమిటీ పదవిదారుల ఎంపిక జరిగింది. నూతన కమిటీ అధ్యక్షులుగా బొంకూరు మల్లయ్య, ఉపాధ్యక్షులుగా ఎస్కే రఫీ, కోశాధికారిగా ఎర్ర రవికాంత్, ప్రధాన కార్యదర్శిగా గాజుల సురేష్ ఎన్నికయ్యారు. అలాగే ముఖ్య సలహాదారులుగా మామిడి కిష్టయ్య, గోశాల



అనిల్, కల్లెట్లపల్లి సూరయ్య, ఎర్ర సైదులు, అనపర్తి విద్యా కుమార్లను నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ భవన కార్మికుల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తామని, సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భవన కార్మికులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు

# పారుపల్లి పిచ్చయ్య గారి 23వ వర్ధంతి ఘనంగా నిర్వహించినారు

హుజూర్నగర్ మండలం జనవరి 3 నిజం చెపుతాం న్యూస్ రూరల్ హుజూర్నగర్ మండలం శ్రీనివాసపురం గ్రామంలో సిపిఎం మండల శాఖ ఆధ్వర్యంలో కామ్రేడ్ పారుపల్లి పిచ్చయ్య 23వ వర్ధంతిని ఘనంగా నిర్వహించి పూలదండలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి పోసన బోయిన హుస్సేన్ మాట్లాడుతూ కామ్రేడ్ పారుపల్లి పిచ్చయ్య గ్రామంలో పార్టీని ప్రజల సమస్యలు మీద భూమి కూలీల పోరాటాలతో పాటు రైతులు మహిళా సమస్యల మీద అనేక పోరాటాలు నిర్వహించినారు తాను ఎన్ని కష్టాలు వచ్చినా చివరి. వరుకు సిపిఎం పార్టీ కోసం పనిచేసిన మహానాయకుడు వారి ఆశయ సాధన కోసం సిపిఎం పార్టీ కార్యకర్తలు నాయకులు మనమందరం కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మాడూరి నరసింహ చారి తంగళ్ళ వెంకట చంద్ర నూకల లక్ష్మీనరసమ్మ పారుపల్లి



పూర్ణావతి శాఖమూరి శశికళ తంగెళ్ల గోపరాజు జింకల గోపి జింకల లింగయ్య తేలుపుట్ల శ్రీను తేలుపుట్ల కుమార్ బిందు చిట్టెమ్మ చిక్కుల పుష్ప కట్ట కృష్ణారావు పారిపల్లె శ్రీనివాస్ జింకల శంబయ్య కట్ట చిన్న గోపాలరావు వెంగళ్రెడ్డి నారాయణరెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు

# జగన్ కష్టాన్ని తన ఖాతాలోకి వేసుకునే ప్రయత్నాన్ని చంద్రబాబు చేస్తున్నారు

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి సంబంధించిన ఘనత పూర్తిగా మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ దేనని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. ఉత్తరాంధ్ర ప్రజల ఎన్నో ఏళ్ల కలను నిజం చేసిన నాయకుడు జగన్ అని కొనియాడారు. భోగాపురం ఎయిర్పోర్ట్ కోసం అవసరమైన భూ సమీకరణ, భూ వివాదాల పరిష్కారం అన్నీ జగన్ హయాంలోనే జరిగాయని అమర్నాథ్ గుర్తుచేశారు. భూములు ఇచ్చిన రైతులు, బాధితులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో దాదాపు రూ. 1,100 కోట్ల భారీ పరిహారాన్ని జగన్ ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఇది గత ప్రభుత్వాలు చేయలేని పని అని వ్యాఖ్యానించారు. 2023 మే 3వ తేదీన భోగాపురం ఎయిర్పోర్ట్కు జగన్ శంకుస్థాపన చేశారని, 2025 డిసెంబర్ నాటికి తొలి విమానం ల్యాండ్ అయ్యేలా జీఎంఆర్ సంస్థకు స్పష్టమైన టార్గెట్ ఇచ్చారని తెలిపారు. అదే ప్రణాళికలో భాగంగానే ఇప్పుడు తొలి ఫ్లైట్ ల్యాండింగ్కు ఏర్పాట్లు

# గరిడేపల్లి మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా మాశెట్టి రాజ్ కుమార్

**- గరిడేపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా నకిరే కంటి సతీష్**

**- నియామక పత్రం అందజేసిన**

హుజూర్ నగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుక్కడపు మహేష్ గౌడ్ గరిడేపల్లి జనవరి 3 (నిజం చెపుతాం)సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా వెలిదండ గ్రామానికి చెందిన మాశెట్టి రాజ్ కుమార్ నియమితులయ్యారు. శనివారం రోజు రాష్ట్ర నీటిపారుదల, సివిల్ సప్లయ్ శాఖ మంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మంత్రి కార్యాలయంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుక్కడపు మహేష్ గౌడ్ గరిడేపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నకిరికంటి సతీష్, జనరల్ సెక్రటరీగా మా శెట్టి రాజ్ కుమార్ కు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ మండలంలో యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. మంత్రి ఉత్తమ్



సహకారంతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంతో జరుగుతున్నయన్నారు. త్వరలోనే ఇళ్ళు లేని నిరు పేదలకు హుజూర్ నగర్ పట్టణంలో సొంతింటి కల నెరవేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు చెన్నగాని వెంకన్న, నర్సింహారావు, రఘు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పి ఆర్ టి యు టి ఎస్ నేరేడుచర్ల మండల శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

నేరేడుచర్ల, జనవరి 3/నిజం చెపుతాం న్యూస్: పి ఆర్ టి యు నేరేడుచర్ల మండల శాఖ అధ్యక్షులు ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన ఆవిష్కరణ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి పి సత్తనారాయణరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగినద ఈ కార్యక్రమంలో ఎంఈఓ పి సత్యనారాయణ రెడ్డి పిఆర్టియు రాష్ట్ర ఆడిట్ కమిటీ వైస్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడు తు పిఆర్టియు సంఘం ఉపాధ్యాయ సమస్యల సాధనలో నిరంతరం కృషి చేస్తుందని అదేవిధంగా పెండింగ్ బిల్లులు డిఏలు సాధించడానికి రాష్ట్ర శాఖ మరియు ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నారని అవి త్వరలోనే అమలు చేయడానికి కృషి చేస్తున్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ బట్టు మధుగారు జడ్పిహెచ్ఎస్ మేడవరం జిహెచ్ఎం పరశురాం జడ్.పి.హెచ్.ఎస్ దాచారం జిహెచ్ఎం బాలు గారు జిల్లా గౌరవ అధ్యక్షులు కే వెంకట్ రెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మామిళ్ల శ్రీనివాస్ రెడ్డి కట్టా శ్రీనివాస్ రెడ్డి కందిమల్ల సైదులుమరియు రాష్ట్ర కార్యదర్శి డి శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం సత్యనారాయణ జిల్లా కార్యదర్శ జె శ్రీనివాస్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు సిహెచ్ వెంకన్న మండల ప్రధాన కార్యదర్శి మాతంగి సైదులు సీనియర్ నాయకులు ఎం శ్రీనివాస్ రెడ్డిమండల



అసోసియేట్ అధ్యక్షులు మూలగుండ్ల వెంకటరెడ్డి మండల ఉపాధ్యక్షులు డి నాగయ్య మండల ఉపాధ్యక్షురాలు బి విజయ మండల మహిళా కార్యదర్శి నాగవాణి సీనియర్ నాయకురాలు భానుమతి మండల నాయకు లు పి రవి జయప్రకాశ్ రెడ్డి ఎస్ విజయకుమార్ బి శ్రీనివాస్ టి రామ్మూర్తి సైదిరెడ్డి బికోజి జానకి రాములు బి కృష్ణారెడ్డి ఆర్ గోప కె సైదయ్య సరస్వతి నగేష్ మొదలగు వారు పాల్గొన్నారు

# బిజెపి పార్టీ ముఖ్య కార్యకర్తలు సమావేశం

నేరేడుచర్ల, జనవరి 3/నిజం చెపుతాం న్యూస్.భారతీయ జనతా పార్టీ నేరేడుచర్ల పట్టణ కార్యాలయంలో రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డిహాజెలఆధ్వర్యంలో మున్సిపల్ సన్నాహక సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి హాజరై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారుఈ సందర్భంగా చల్ల శ్రీలతరెడ్డి మాట్లాడుతూ, రాబోయే మున్సిపల్ ఎన్నికలను పార్టీకి అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో ప్రజల మధ్యకి వెళ్లి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను విస్తృతంగా వివరించాలని సూచించారుమున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను ప్రజల దృష్టికి తీసుకెళ్లి, వాటికి బిజెపి మాత్రమే పరిష్కారం చూపగలదని నమ్మకం కలిగించాలన్నారు ప్రతి వార్డులో పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా సమన్వయంతో పనిచేస్తే రాబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీ జెండా తప్పకుండా ఎగురవేస్తామని ఆమె ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తల అంకితభావం, నాయకుల సమర్థ నాయకత్వంతో నేరేడుచర్లలో బిజెపి ఘన విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి తాళ్ల నరేందర్ రెడ్డి, జిల్లా ఐటీ సెల్కన్వీనర్ చిలకరాజు కరుణాకర్, జిల్లా నాయకులు సంకలమద్ది



సత్యనారాయణరెడ్డి, గుర్రెడ్డి విజయ భాస్కర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శులు ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, కాలం నాగయ్య, ఉపాధ్యక్షులు జూలూరి అశోక్, సీనియర్ నాయకులు మెట్టు శ్రీనివాస్ రెడ్డి, మెట్టు మధుసూదన్ రెడ్డి, పురిమళ్ళ రామ్మూర్తి, బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పారెపల్లి అశోక్, చెరుకు రాము, బూత్ అధ్యక్షులు మల్గిరెడ్డి రఘునాథరెడ్డి, నాయకులు దేవిరెడ్డి నాగిరెడ్డి, కాల్వ సైదులు, గూడూరు చంద్రయ్య, మహిళా కార్యకర్తలు బుస్స విమల, ఏచూరి కృష్ణవేణి , నాగమణి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు.

నేరేడుచర్ల, జనవరి 3/నిజం చెపుతాం న్యూస్:తేదీ: 03/01/2026 న స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందుసావిత్రిబాయి పూలె జయంతిని తెలంగాణ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ను ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు =. శౌరి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.. సావిత్రి బాయి చిత్రపటానికి పూల మాలతో సత్కరించారు.. "అనగారిన వర్గాలవారికోసం మరియు బాలిక కోసం ప్రత్యేక పాఠశాల ఏర్పాటు చేసిన భారత దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలె గారు.. తన జీవితకాలం అనగారిన వర్గాల అభ్యున్నతికై కృషి చేసారని.. అందుకు ఎన్నో అవమానలను ఎదుర్కొన్నారని" వారి సేవలను కొనియాడారు. ఈ సందర్బంగా పాఠశాల మహిళా ఉపాధ్యాయులైన




మాధవి ని. భానుమతి సన్మానిచ్చారు.. ఇట్టి కార్యక్రమములో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

# సావిత్రి భాయి భాయి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆట వస్తువుల పంపిణీ

జనగామ జిల్లా జనవరి3( నిజం చెబుతాం):సావిత్రి భాయి భాయి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సావిత్రి భాయి పూలే గారి 195 వ జయంతి సందర్భంగా జనగామ జెడ్పిఎస్ఎస్(గర్ల్స్) పాఠశాలలో ఈ రోజు దాత చీర జగన్ డిప్యూటీ తహసీల్దార్ స్టేషన్ ఘనపూర్ సహకారం తో ఆట వస్తువులు పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడిన ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు యాసారపు కరుణాకర్ విద్యార్థులు చదువు తో పాటు ఆటలల్లో కూడా రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు మరియు మండల విద్యాధికారి శంకర్ రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు వెనంనేని సునీల్ రావు,అబ్దుల్ గఫార్ మరియు శ్రీనివాస్ ఫిజికల్ డైరెక్టర్, ఉపాధ్యాణిని



ఉపాధ్యాయులు అలియా, హిమబిందు, భగవాన్ రెడ్డి, షఫీ అహ్మద్, శ్రీనివాస్, విద్య, తాజుద్దీన్, శాంత, జ్యోతి, రవి,విద్యార్థులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# మల్గి గ్రామంలో కంపెనీ ఏర్పాటు వద్దు

**- పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణలో గ్రామస్తుల స్పష్టమైన నిరసన**

**- ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్‌కు వినతి పత్రం**




సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జనవరి 03(నిజం చెపుతాం)సంగారెడ్డి జిల్లా, న్యాలకల్ మండలం మల్గి గ్రామంలో శనివారం నిర్వహించిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం ఉద్రిక్తంగా సాగింది. ఈ కార్యక్రమంలో ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ నవోదయ సిద్ధు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మల్గి గ్రామంలో కంపెనీ ఏర్పాటు చేయకూడదని కోరుతూ ఐఎన్‌హెచ్‌ఆర్‌పీసీ నాయకులకు వినతి పత్రం అందజేశారు. గ్రామంలో పరిశ్రమ ఏర్పాటు వల్ల పర్యావరణ కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యం, భూగర్భ జలాలు, వ్యవసాయం తీవ్రంగా నష్టపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర చైర్మన్ నవోదయ సిద్ధు మాట్లాడుతూ, ప్రజల సమ్మతి లేకుండా కంపెనీలు ఏర్పాటు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. పర్యావరణ పరిరక్షణ, ప్రజల జీవన హక్కుల రక్షణే ఐఎన్‌హెచ్‌ఆర్‌పీసీ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. మల్గి గ్రామ ప్రజల న్యాయమైన డిమాండ్‌కు సంస్థ పూర్తిస్థాయిలో మద్దతుగా నిలుస్తుందని తెలిపారు. రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ డిగ్గే బాబు మాట్లాడుతూ, గ్రామస్తుల అభిప్రాయాలను ప్రభుత్వం గౌరవించాలని, ప్రజల ఆరోగ్యం కంటే పరిశ్రమలు ముఖ్యమని భావించడం సరికాదన్నారు. అవసరమైతే ఉన్నతాధికారులు, ప్రభుత్వ విభాగాల దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఓంప్రకాష్ మాట్లాడుతూ, పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని, గ్రామస్తుల విజ్ఞప్తిని సంబంధిత అధికారులకు అందజేసి కంపెనీ ప్రతిపాదనను రద్దు చేసే దిశగా కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ డిగ్గే బాబు, రాష్ట్ర కార్యదర్శి కజమార్, ఆనంద్ , మేడ్చల్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ బాబు రావు, డాక్టర్ ఓంప్రకాష్, గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కంపెనీ ప్రతిపాదనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గ్రామంలో పరిశ్రమ ఏర్పాటును ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని గ్రామస్తులు స్పష్టంగా తెలియజేశారు.

# మహనీయ సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయం

**-అనిల్ కుమార్ యాదవ్.**




శేరిలింగంపల్లి, జనవరి 03 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి నియోజకవర్గం మసీద్ బండ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమంలో పాల్గొని మహనీయురాలికి ఘన నివాళులు అర్పించిన అనిల్ కుమార్ యాదవ్ ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులకు శాలువాతో సత్కరించారు. నేడు మసీద్ బండ లో పాఠశాల ఉండడానికి కీ॥శే సత్యనారాయణ యాదవ్ ఎనలేని కృషి చేశారని కొనియాడారు. విద్యా రంగంలోసావిత్రిబాయి పూలే మహిళల విద్య కోసం, సమాన హక్కుల కోసం చేసిన పోరాటం నేటి తరాలకు ఆదర్శం.ఆమె చూపిన మార్గంలోనే సమాజంలో విద్య, సామాజిక సమానత్వం, అవకాశాల కల్పనకు రాష్ట్ర ప్రజా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుంది అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, టీపీసీసీ కార్యదర్శి సామల్ కార్తీక్, యువజన నాయకులు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచులకు ఆత్మగౌరవం కాంగ్రెస్ తోనే సాధ్యం

**- మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్....**



మాడ్గుల జనవరి 03(నిజం చెపుతాం):ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామాల అభివృద్ధికి చిన్న పంచాయతీలకు 5లక్షలు, పెద్ద పంచాయతీలకు 10లక్షలు ప్రత్యేక నిధులతో కానుక ఇచ్చారని మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కాట్ల యాదయ్య గౌడ్ అన్నారు.గత బిఆరెస్ ప్రభుత్వ పదేళ్ల హయాంలో నిధులు లేక గ్రామాలు విలవిలలాడి అభివృద్ధికి నోచుకోలేదని,చేసిన కొద్ది పనులకు బిల్లులు పెండింగులో పెట్టారని అన్నారు.గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి స్పష్టం చేశారని అన్నారు.గ్రామాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు,ఉప సర్పంచ్ లకు,వార్డు సభ్యులకు అభినందనలు తెలుపుతూ ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన పాలక వర్గాలకు పలు సూచనలు చేశారు.నూతనంగా ఎన్నికైన సర్పంచులు అధికారుల సమన్వయంతో ప్రజల సహకారంతో రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేయాలని కోరారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రతీ పంచాయతీకి 5 లక్షలు నుంచి 10 లక్షలు నిధులను ఎస్ డిఎఫ్ నుంచి కేటాయించడం హర్షనీయమని ఈ అదనపు నిధులతో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు.గత బీఆర్ఎస్,హయాంలో సర్పంచులు నిధులు లేక,విధులు నిర్వహించలేక,చేసిన పనులకు బిల్లులు రాక,ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తు చేశారు.గ్రామీణ ప్రజలు కాంగ్రెస్ ను,సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలనను ఆశీర్వదించి మెజారిటీ సర్పంచ్ లను గెలిపించారన్నారు.ప్రజలందరికీ ఎల్లవేళలా,గ్రామ ప్రథమపౌరులుగా అందుబాటులో ఉండాలని సూచించారు.

# బొమ్మ రాసిపల్లి శ్రీశ్రీశ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామిదర్శించుకున్న బిజెపి రాష్ట్రనాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి







ఊర్కొండ జనవరి 3 నిజం చెపుతాం నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఈరోజు బొమ్మ రాశి పల్లి గ్రామంలో ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీర్వాదాలు తీసుకున్న బొమ్మరాజు పల్లి గ్రామ సర్పంచ్ పద్మశాలి చెరుకు తిరుపతమ్మ శివయ్య గారు & గ్రామ ప్రజలు భక్తులతో కలిసి నామస్మరణ చేస్తూ దర్శనం చేసుకున్నారు. అనంతరం బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్లపల్లి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం ఈ ప్రాంత ప్రజల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోందని అన్నారు. ఈ ఆలయం 1500 సంవత్సరాల క్రితం చాలా చరిత్ర గలదని, శ్రీకృష్ణదేవరాయల పరిపాలన కాలంలో ఈ గుడి నిర్మాణం జరిగిందని ఇక్కడ భక్తులు చరిత్ర తెలియజేస్తుందిఅనితెలియజేశారు.కాబట్టి ప్రజలు భక్తి శ్రద్ధలతో ఈ గుడి నిర్మాణం పూర్తి చేయాలని ఈ ప్రాంతంలో ఇంత పురాతనమైన గుడి ఎక్కడ లేదని చరిత్ర గల గుళ్లను కాపాడుకోవాలని ఈ దేవాలయాన్ని మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు, ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. భక్తుల సౌకర్యార్థం అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.తదనంతరం ఆలయంలో నిర్వహించిన ఆలయ ప్రహరీ గోడ నిర్మాణం కోసం ప్రత్యేక పూజ కార్యక్రమం గ్రామ సర్పంచ్ చెరుకు తిరుపతమ్మ శివయ్య ఉప సర్పంచ్ బోయ తిరుపతయ్య గారువార్డు సభ్యులు గ్రామ ప్రజలుభక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.

# మిరియాల రాఘవరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు.





శేరిలింగంపల్లి, జనవరి 03 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ పీజేఆర్ స్టేడియంలో సంక్రాంతి పండుగ సంబరాలలో భాగంగా మిరియాల రాఘవరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మిరియాల ప్రీతం, మిరియాల యమునా అధ్యక్షతన మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించరు ఈ ముగ్గుల పోటీలలో వంద మందికి పైగా మహిళలు యువతులతో పాటు పురుషులు కూడా పాల్గొనడంతో మరింత రెట్టింపు ఉత్సాహంతో పోటీలు జరిగాయి, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మిరియాల రాఘవరావు మాట్లాడుతూ, సంక్రాంతి పండగ అనేది రైతన్నలకు పెద్ద పండుగ గ్రామాలలో రంగురంగు ముక్కులతో ఎంతో ఘనంగా ఇంటిల్లిపాది బంధుమిత్రులతో పడేపశువులతో కలిసి జరుపుకునే భారతీయ సంస్కృతిక పండుగలలో ఇది ఒక విశేషమైన పండుగ సంక్రాంతి పండుగ అంటూ ఈ సందర్భంగా మీ అందరితో కలిసి పది రోజులు ముందే సంక్రాంతి పండుగను జరుపుకున్నట్టు ఉంది ఈ కార్యక్రమం ద్వారా అని అన్నారు.

# సైబరాబాద్‌లో ఆపరేషన్ స్మైల్ - 12 షురూ..






శేరిలింగంపల్లి, జనవరి 03 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – సైబరాబాద్ పోలీసులు కమీషనరేట్లో ఈరోజు., (03.01.2026) ఆపరేషన్ స్మైల్ ఉ ×× సమీక్షా సమావేశం నిర్వహించామని విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన కరణం తెలిపారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలో ఈ నెల జనవరి 1వ తేదీ నుంచి 30 వరకు ఆపరేషన్ స్మైల్ ఉ ×× లో భాగంగా తప్పిపోయిన చిన్నారులను గుర్తించడం, భిక్షాటన, చెత్త సేకరణ, బాల కార్మికులు, బాలల అక్రమ రవాణా, వెట్టి చాకిరీలో చిక్కుకున్న పిల్లలను గుర్తించి, రక్షించి వివిధ శాఖల సమన్వయంతో వారికి పునరావాసం కల్పించడం ఈ సమావేశం ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ ఆపరేషన్ కోసం 12 ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రతీ బృందంలోఒక సబ్–ఇన్‌స్పెక్టర్, నలుగురు పోలీస్ కానిస్టేబుళ్లు (వీరిలో ఒక మహిళా పోలీస్ కానిస్టేబుల్) ఉంటారన్నారు. తప్పిపోయిన పిల్లలు, వీధి బాలలను గుర్తించి వారి తల్లిదండ్రులతో కలిపేందుకు “దర్పణ్ యాప్ ” ఫేషియల్ రికగ్నిషన్ సాఫ్ట్వేర్ అప్లికేషన్‌ను ఉపయోగిస్తామన్నారు. ఈ సమీక్ష సమావేశంలో విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన కరణం, ఏసీపీ ఎస్. కృష్ణ ప్రసాద్, రంగారెడ్డి జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ కె. నరేందర్ రెడ్డి., మేడ్చల్ జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ రాజా రెడ్డి., రంగారెడ్డి జిల్లా, బాల రక్ష భవన్, సహ సమన్వయకర్త, తిరుమలాదేవి., అసోసియేషన్ ఫర్ వాలంటరీ యాక్షన్, రాష్ట్ర సమన్వయకర్త, వెంకటేశ్వర్లు, రంగారెడ్డి జిల్లా సహాయ కార్మిక కమీషనర్ సత్యనారాయణ., మేడ్చల్ జిల్లా సహాయ కార్మిక కమీషనర్ లక్ష్మీపతి., రంగారెడ్డి జిల్లా, ఆరోగ్య అధికారి, అంబిక, రంగారెడ్డి జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, సంగారెడ్డి జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు కె. విష్ణుమూర్తి., యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్ స్పెక్టర్ పి. యాదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు. సైబరాబాద్ పోలీస్ కమీషనర్ కార్యాలయంచే జారీ చేయనైనది.

# శేర్లింగంపల్లి ఇన్చార్జ్ కు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన



ఏఐపీసీ మెంబర్ తెలంగాణ మొహమ్మద్ బషీరుద్దీన్ శేర్లింగంపల్లి నల్లగండ్ల శనివారం జనవరి 3 ( నిజం చెపుతాం న్యూస్ ) శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ నివాసంలో ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ మెంబర్ మొహమ్మద్ బషీరుద్దీన్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు

# బిఆర్ఎస్ పార్టీలో చేరికలు.కోమిరిశెట్టి సాయిబాబా



శేరిలింగంపల్లి, జనవరి 03 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – గచ్చిబౌలి డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం నందు గచ్చిబౌలి డివిజన్ గోపన్ పల్లి తాండా కు చెందిన పలువురు ఇతర పార్టీ యువకులు బి ఆర్ ఎస్ పార్టీ లో చేరగా వారికి శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు పార్టీలో తగిన గుర్తింపునిచ్చి ప్రోత్సహిస్తామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. ఈ.కార్యక్రమంలో రాగం జంగయ్య యాదవ్, రాజు ముదిరాజ్ పాల్గొన్నారు మరియు నరేష్, రాము, పరశురామ్, ప్రవీణ్, నర్సింగ్, లడ్డు, శివ, హేమంత్ నాయక్ తదితరులు పార్టీ లో చేరారు.

# అక్రమ హౌస్ అరెస్ట్ - ప్రజాస్వామ్యంపై దాడి

– మారబోయిన రవి యాదవ్.శేరిలింగంపల్లి, జనవరి 03 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – ఈ రోజు ఉదయం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మరబోయిన రవి యాదవ్ ని పోలీసులు అక్రమంగా హౌస్ అరెస్ట్ చేయడం, అనంతరం గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు తరలించడం తీవ్రంగా ఖండిస్తున్నాం. ఆటో యూనియన్ అధ్యక్షుడిగా ఉండడం నేరమా? ఆటో డ్రైవర్లకు అండగా నిలవడం తప్పా? ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను గుర్తు చేయడం నేరమా? ప్రభుత్వాన్ని ప్రశ్నించడం రాజ్యాంగ విరుద్ధమా?ఎన్నికల ముందు ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని గుర్తుచేస్తూ అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన ఆటో యూనియన్ నాయకులను అరెస్ట్ చేయడం పూర్తిగా ప్రజాస్వామ్య విరుద్ధం. ఇది ప్రజల గొంతును నొక్కే ప్రయత్నం తప్ప మరొకటి కాదు. ఆటో అన్నదమ్ములు అడుగుతున్నది ఏదైనా అక్రమమా?ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు గురించి ప్రశ్నించడం నేరమా?ప్రజా సమస్యలపై ప్రశ్నించే వారిని ముందస్తుగా అరెస్ట్ చేయడం భయ పాలనకు నిదర్శనం. ఈ రోజు అసెంబ్లీలో ఆటో కార్మికులకు సంబంధించిన హామీలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. కానీ సమస్యలను పరిష్కరించకుండా, నాయకులను బెదిరించడం, అరెస్టులు చేయడం ద్వారా ప్రభుత్వం తన వైఫల్యాలను దాచే ప్రయత్నం చేస్తోంది. బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడుతుంది.రవి యాదవ్ గఅరెస్ట్ ప్రజల గొంతును అణచే ప్రయత్నం.ఈ ప్రభుత్వ దమనకాండను ప్రజలు గమనిస్తున్నారు. ప్రజా సమస్యల కోసం పోరాడినందుకు అరెస్టులు చేస్తే,పోరాటం మరింత బలంగా మారుతుంది ఉ వెనక్కి తగ్గేది లేదు. బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ఆటో కార్మికుల పక్షానే నిలబడింది నిలబడుతూనే ఉంటుంది. ప్రజాస్వామ్యం గెలవాలిప్రజల గొంతు వినిపించాలి.



# భారాస కార్యకర్తలు అధైర్య పడొద్దు.

**ఉచిత్రా రవీందర్ యాదవ్**



శేరిలింగంపల్లి, జనవరి 03 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – కండువాలు మార్చే బ్యాచ్ ల మాటలు నమ్మొద్దు, కష్టపడిన వారికి టికెట్ లు దక్కుతాయి, పార్టీ బలోపేతం కోసమే చేరికలు,శేరిలింగంపల్లి నియోజకవర్గంపై అధిష్టానం ప్రత్యేక దృష్టి, పార్టీ జెండా మోసిన వారికే టికెట్లు, కొత్తగా చేరిన వారి విధానాలను పార్టీ గమనిస్తుంది.పార్టీ బలోపేతం దిశగా అధిష్టానం నిర్ణయం తీసుకుంటుంది, కార్యకర్తలు సంయమనం పాటించాలని సూచన, శేరిలింగంపల్లి యువ నాయకులు, భారాస సీనియర్ నేత చిత్రా రవీందర్ యాదవ్ వెల్లడి. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని భారాస శ్రేణులు అధైర్య పడొద్దని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత చిత్రా రవీందర్ యాదవ్ తెలిపారు. పార్టీ బలోపేతం కోసమే చేరికలు ఉంటాయని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీ నుంచి భారాసలోకి వచ్చే నేతలను స్వాగతిద్దామన్నారు. అధిష్టానం నిర్ణయాన్ని అందరూ పాటించాలన్నారు. పార్టీలు మారే వారిని అధిష్టానం గమనిస్తుందన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంపై గులాబీ అధిష్టానం ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రతిది గమనిస్తున్నారని, పార్టీకి నష్టం చేసే వారిని చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు. రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో భారాస పార్టీ జెండా మోసిన వారికే టికెట్లు దక్కుతాయని చెప్పారు. కండువాలు మార్చే బ్యాచ్ ల మాటలు నమ్మొద్దని, వారి ట్రాప్ లో పడి అధైర్య పడొద్దని చిత్రా రవీందర్ యాదవ్ సూచించారు. కష్టపడిన వారికి టికెట్ లు దక్కుతాయని, అధిష్టానం ప్రతి వ్యక్తిని గమనిస్తూ వస్తుందని తెలిపారు. పార్టీ బలోపేతం దిశగా అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందన్నారు. భారాసకు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో తిరుగు లేదన్నారు. అందుకే ఇతర పార్టీల నుంచి నేతలు తమ పార్టీలోకి వస్తున్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ నుంచి సైతం రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున చేరికలు ఉంటాయని చిత్రా రవీందర్ యాదవ్ తెలిపారు. ముఖ్యంగా ఇతరుల ట్రాప్ లో పడి పార్టీకి నష్టం జరిగే చర్యలు చేయకుండా గులాబీ శ్రేణులు సంయమనం పాటించాలని శేరిలింగంపల్లి యువ నాయకులు, భారాస సీనియర్ నేత చిత్రా రవీందర్ యాదవ్ వెల్లడించారు. అధినేత కేసీఆర్ మార్గదర్శకంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో గ్రేటర్ లో గులాబీ జెండాను ఎగరవేస్తామని చిత్రా రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

# అక్షర యుద్ధ నౌక.. సామాజిక విప్లవ పతాక.. సావిత్రీబాయి పూలే 195 జయంతి కి నీరాజనం!



భద్రాచలం జనవరి 3(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: స్థానిక సిద్ధార్థ కాలేజీ నందు చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 195 వ జయంతి సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత అధ్యక్షత వహించటం నిర్వహించడం జరిగింది. ముందుగా 13వ వార్డ్ నెంబర్ తాటి ఉదయ్, అలవాల శ్రీజ జాస్మిన్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ నిర్వహించడం అనంతరం సామాజిక ఉద్యమ నాయకులు హేతువాద నేత డాక్టర్ భానుప్రసాద్ మాట్లాడుతూ.సమాజపు చీకటి పొరలను చీల్చుకుంటూ,కుల అహంకారంపై, పితృస్వామ్య కోరలపైఅక్షరాన్ని ఆయుధంగా చేసి ఎక్కుపెట్టిన ధీశాలి సావిత్రిబాయి పూలే అని అన్నారు.రాళ్లు విసిరిన చోటే రత్నాల్లాంటి చదువులను కురిపించి,అణచివేతకు గురైన గుండెల్లో విజ్ఞానపు జ్యోతిని వెలిగించిన తల్లి సావిత్రిబాయి పూలే అని అన్నారు.స్త్రీల విముక్తికి, సమసమాజ స్థాపనకు ఆమె ఒక నిరంతర చైతన్య స్ఫూర్తి గా నిలిచారని గుర్తు చేశారు. ఆదర్శమూర్తి, చదువుల తల్లి సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా ఆ విప్లవ మాతృమూర్తికి ప్రతి ఒక్కరూ ఘన నివాళులు అర్పించాలి ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు అలవాల రాజా పెరియర్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్, మహాజన సమితి వ్యవస్థాపకులు గద్దం సుధాకర్, దళిత స్టూడెంట్ యూనియన్ జిల్లా నాయకులు నలగట్ల శివకుమార్, మాల మహానాడు నాయకులు డేగల శివకుమార్, మహాజన మహిళా సమైక్య జిల్లా అధికార ప్రతినిధి తెల్లం సమ్మక్క, జిల్లా నాయకులు కొప్పుల నాగమణి, అలవాల రేవతి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఊటుకూరి ధనమ్మ మృతదేహానికి నివాళులర్పించిన గ్రామ సర్పంచ్ తుళ్లూరి లక్ష్మీనరసయ్య పాలకమండలి



బోనకల్ జనవరి 03 నిజం చెపుతాం మండల పరిధిలోని తూటికుంట్ల గ్రామానికి చెందిన ఊటుకూరి ధనమ్మ ( 65 )గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం తెల్లవారుజామున మృతి చెందారు ధనమ్మ చిన్న కోడలు లక్ష్మి పదో వార్డు మెంబర్గా జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందారు ధనమ్మ మృతికి గ్రామ సర్పంచ్ తూల్లూరి లక్ష్మీనరసయ్య, వార్డు మెంబర్లు నివాళులు అర్పించి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని నింపుతూ ప్రగడా సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలక మండల సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు, బంధుమిత్రులు తదితరులు ఉన్నారు.

# కమ్యూనిజం అజరామరం








**- పదవులకంటే ప్రజలే ముఖ్యం**
**- ఆర్ఎస్ఎస్, జనసంఘ్ ఏ నాడైన్ ప్రజల కోసం పనిచేసాయా**
**- అసెంబ్లీకి రానివారు రాజీనామా చేయాలి**
**- ఆ 5 గ్రామ పంచాయితీలను తెలంగాణలో కలపండి**
**- శత వసంత ముగింపు సభను జయ ప్రదం చేద్దాం**
**- సిపిఐ నేత నారాయణ**

చర్ల జనవరి 3( నిజం చెపుతాం)ఈ వందేళ్ల సుదీర్ఘ పయాణంలో పార్టీ ఎన్నోఒడిదుడుకులను చవిచూసిందని, రానున్న నవయుగం కూడా అజరామరమే అని, పదవులకంటే ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధానం అని సిపిఐ సీనియర్ నాయకులు, జాతీయ పార్టీ కంట్రోల్ కమీషన్ ఛైర్మెన్ డా.కే నారాయణ అన్నారు. సిపిఐ శత వసంత ఉత్సవాల్లో భాగంగా ప్రచార జాతాను చర్ల మండల కేంద్రం లో సిపిఐ జెండా ఊపి ఆయన ప్రారంభించారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వర రావు అధ్యక్షన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా స్థానిక పార్టీ కార్యాలయం నుండి వేలాది మందితో డప్పు వాయిద్యాలు కొమ్ము నృత్యాల నడుమ సభా ప్రాంగణం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో నారాయణ మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం, పేదలు బడుగు బలహీన వర్గాల పక్షాన సిపిఐ నాటి నుండి నేటి వరకు అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. భారత స్వతంత్రాని కంటే ముందే ఆవిర్భవించిన కమ్యూనిస్టు పార్టీ స్వతంత్ర భారత వని కోసం ఎందరో కమ్యూనిస్టు యువ కిషోరాలు ప్రాణ తర్పణం చేశారాన్నారు. నేడు దేశంలో అమలవుతున్న అనేక చట్టాలు కమ్యూనిస్టు పార్టీ పోరాట ఫలితమే అని, పోరాడి సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా పేర్లు మారుస్తుందని మండిపడ్డారు. ఆర్ ఎస్ ఎస్, జన సంఘ్ లాంటి మతోన్మాద శక్తులు దేశ ప్రజల శ్రేయస్సు కోసం ఏమైనా చేశాయా అని ప్రశ్నించారు. దేశ ఐక్యత కోసం పాటు పడేది కమ్యూనిస్టులే అన్నారు. కమ్యూనిస్టులను నేడు అనేకమంది విమర్శిస్తున్నారని, కమ్యూనిస్టు పార్టీని విమర్శిస్తే సూర్యునిపై ఉమ్ము వేసిన చందంగానే ఉంటుందని చెప్పారు. గోదావరి జలాలు వృధాగా సముద్రంలో కలిసిపోతున్నాయని ఆ సమస్యను ఇరు ముఖ్యమంత్రులు పరిష్కరించాలన్నారు. పోలవరం ప్రాజెక్టు పేరుతో భద్రాచలానికి చెందిన ఐదు గ్రామపంచాయతీలను ఆంధ్రాలో విలీనం చేశారని, ఆ ఐదు పంచాయతీలను తిరిగి తెలంగాణకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజన కారణంగా సరిహద్దులు గజిబిజిగా ఉన్నాయని వాటిపై పాలకులు మౌనంగా ఉండటం విడ్డూరంగా ఉందన్నారు. అధికారం కోల్పోయిన బిఆర్ఎస్ నాయకులు అలిగి అసెంబ్లీకి రావడం లేదని, ప్రజా ధనంతో జీతభత్యాలు తీసుకుంటూ విలాసవంతమైన జీవితాన్ని అనుభవిస్తున్న వారు చట్టసభలోకి రాకపోవటం అన్యాయమని, అలాంటివారు వారి పదవులకు రాజీనామా చేయటం మంచిదని చెప్పారు. త్వరలో జడ్పిటిసి, ఎంపిటిసి, మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు జరిగే అవకాశం ఉందని, గెలుపే లక్ష్యంగా బలంగా పనిచేయాలన్నారు. ఈనెల 18న ఖమ్మం నగరంలో సిపిఐ శతవసంత ఉత్సవాల ముగింపు సభ జరగనుందని, ఈ సభకు దేశ నలుమూలల నుండి ప్రతినిధులు తరలి వస్తున్నారని, ముగింపు సభ విజయవంతం చేసేందుకు పెద్ద ఎత్తున కదలాలని పిలుపు నిచ్చారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, నాయకులు సరెడ్డి పుల్లారెడ్డి మున్నా లక్ష్మీ కుమారి, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, చలిగంటి శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాసరావు, రేసు ఎల్లయ్య, కందుల భాస్కర్, ఫయుమ్, అడ్డగర్ల తాతాజీ, నూప తిరుపతి, పోతయ్య, పాల్వంచ రామారావు, కోటి ముత్యాలరావు చల్లా లక్ష్మీనారాయణ నాని పల్లి భద్రం, పొడియం ఆదిలక్ష్మి, మల్లం నాగేశ్వరరావు, పాలెం సత్యనారాయణ, ఎస్.కె జాకీర్, కాకర్ల అన్నపూర్ణ, ఉప్పులూరి వెంకట నరసమ్మ, కోడిరెక్క రాజా రావు, సర్పంచ్లు నూపా సునీత, శ్యామల తిరుపతి రావు, ఉప సర్పంచ్ లు తది తరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికై 10వ వార్డు లో పర్యటించిన సర్పంచ్ పూనెం కృష్ణ....



భద్రాచలం జనవరి 3(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: భద్రాచల మేజర్ గ్రామపంచాయతీలోని బ్రిడ్జి సెంటర్ ని ఆనుకొని ఉన్న 10 వ వార్డులోని అయ్యప్ప కాలనీ,రెవిన్యూ కాలనీ ఈరోజు సర్పంచ్ పూనెం కృష్ణ స్థానిక 10వ వార్డు మెంబర్ నిట్టా రాజు తో కలిసి సమస్యలను తెలుసుకునేందుకు పర్యటించడం జరిగింది.ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో వారు మమేకమై వారి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది, ప్రజల దగ్గర నుంచి తెలుసుకున్న సమస్యలను పరిష్కారం దిశగా తీసుకువెళ్లేందుకు అడుగులు వేస్తామని, కావలసినటువంటి రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణానికి 10 వ వార్డుకు నిధులు ఇస్తానని సర్పంచ్ తెలియజేయడం జరిగింది.కాలనీలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్న సర్పంచ్ పూనెం కృష్ణ ని10వ వార్డు ప్రజలు శాలువాతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో. ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరేళ్ళ వెంకటేష్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు ఒంపోలు దేవకి, 2వ వార్డ్ మెంబర్ బంబోతుల రాజువ్,14వ వార్డు మెంబర్ తిరుమల అశోక్,కాంగ్రెస్ నాయకులు భీమవరపు వెంకటరెడ్డి,చింతాడి రామకృష్ణ, ఆకుల వెంకటరమణ,ఈశ్వర్ రోజు కరుణాకర్, చిటికెన ఉష,డేగల పార్వతి, సిద్ధి దేవవరం,భూక్య నరసింహ, డేగల శివ,హరినాథ్, తాతారావు తదితరులు పాల్గొన్నారు.

# బోనకల్ గ్రామంలో అంగన్వాడి పిల్లలకు యూనిఫామ్ డ్రస్ లు అందజేసిన సర్పంచ్ - ఉప సర్పంచ్

**- చిన్న పిల్లలకు కన్నతల్లి తర్వాత తల్లి అంగన్వాడి టీచరే**
**- పిల్లలకు క్రమశిక్షణ నేర్పించడంలో అంగన్వాడి టీచర్ దే కీలకపాత్ర**
**- బానోతు కొండ...**




బోనకల్, జనవరి 3 నిజం చెపుతాం బోనకల్ గ్రామం అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటు చేసిన యూనిఫామ్ డ్రస్సులను శనివారం అంగన్వాడి పిల్లలకు సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ బానోతు కొండ, పంచాయతీ కార్యదర్శి కోల రాజేశ్వరి అందజేశారు. ఈ సందర్భంగా బానోత్ కొండ మాట్లాడుతూ... పిల్లలు చిన్నతనం నుండి స్కూలుకు అలవాటు కావాలనే సదుద్దేశంతో అంగన్వాడీ కేంద్రాలు ఏర్పడ్డాయని పిల్లలకు కన్నతల్లి తర్వాత అంగన్వాడి టీచరే తల్లి లాగా చూసుకొని పిల్లలకు క్రమశిక్షణ నేర్పిస్తుందని పేర్కొన్నారు. పిల్లలు చిన్నతనం నుండి బడిబాటబట్టే విధంగా అంగన్వాడి కేంద్రాలు సహాయపడతాయని ఆయన అన్నారు. క్రమశిక్షణ మరియు చక్కటి విద్య నేర్పించే విషయంలో అంగన్వాడి టీచర్లు కీలక పాత్ర ఉంటుందని దానికి అనుగుణంగా వారు వ్యవహరించాలని కొండ సూచించారు. ఈ కార్యక్రమంలో బోనకల్ గ్రామం అన్ని అంగన్వాడీ కేంద్రాల టీచర్లు మరియు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెడ్డ పేరు తెస్తున్న నాయకుడు

**- నేను మంత్రి గారి మనిషిని**
**,- ఎంపీటీసీ ఎలక్షన్లో ఈసారి మాకు ఎక్కువ మెజారిటీ రాకపోతే**
**- ఇందిరమ్మ ఇల్లుల బిల్లు, సిసి రోడ్ల పనులు ఇక లేవు**



తిరుమలాయపాలెం జనవరి 3 నిజం చెబుతాం న్యూస్,,, పాలేరు నియోజకవర్గం మంత్రికి చెడ్డపేరు చేస్తున్న, ఓ లోకల్ నాయకుడు, పని మాదే పెద్దనం మాదే, ఇందిరమ్మ ఇల్లుల బిల్లులు రానివ్వను, కొత్తగా వచ్చే సిసి రోడ్ల కాంట్రాక్టర్లు మీకు ఇవ్వను, మంత్రి గారే నేను చెప్పిన పని చేస్తాడు,అడ్డగోలుగా సర్పంచ్ ఎలక్షన్లో వాళ్లకి వీళ్లకు ఓట్లు వేసి గెలిపించినట్టుగా ఇప్పుడు కూడా చేస్తే, నేను ఊరుకోను, ఇందిరమ్మ రాజ్యంలో, దోపిడీగాలు ఎక్కువయ్యారు, పాలేరు నియోజకవర్గం లో తిరుమలాయపాలెం మండలంలో ఓ అధికారి ఓ నాయకుడు ఇద్దరు కలిసి, నిరుపేదలను పిలుచుకు తింటున్నారని, ఆవేదనాల్లో ఉప్పొంగుతున్నాయి, ఇప్పటికైనా ఊరుకొని ఉంటే వాళ్ళ అలాగే చేస్తారు, మనం మంత్రిగారికి తెలియజేసేటట్టు, మరో వ్యక్తి ఆత్మహత్యకు సిద్ధంగా ఉన్నాడు, ఆ అధికారి వల్ల ఆ నాయకుడు వల్ల, నాన్న ఇబ్బందులు పడుతున్న, ఓ దళిత బిడ్డ, అతను ఏం చేస్తున్నాడో తెలియదు, అతనిపై అక్రమ బైండోవర్ కేసు, మానసికంగా ఇబ్బంది పెడుతున్నారని, కొన్ని రోజుల క్రితమే అతను, ఊర్లో పెద్దమనుషులకు మూడు గ్రామ పంచాయతీ ల సర్పంచులకు , ఆ ఇద్దరిపై ఫిర్యాదు చేశాడు, ఈ ముగ్గురు సర్పంచులు కలిసి సరైన సమయం చూసుకొని, మంత్రి గారికి తెలియజేసేటట్టు, మేము చేస్తాం అన్నారు, అయినా సరే ఆ వ్యక్తిపై చిన్న చిన్న ఇబ్బందులు పెడుతూనే ఉంటున్నారు, ఇక పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది,

# జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు

భద్రాచలం జనవరి 3(నిజం చెపుతాంన్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జి వి,రామిరెడ్డి. భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ సెంటర్కు చెందిన జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు డివి శంకర్రావు హర్యానాలోని ఫరీదాబాద్ లో జరిగే జాతీయస్థాయి బెంచ్ ప్రెస్ పోటీలకు ఎంపికైనట్లు భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి తెలిపారు. ఖమ్మంలో జరిగిన రాష్ట్ర స్థాయి బెంచ్ ప్రెస్ ఛాంపియన్షిప్ పోటీలలో బంగారు పతకాన్ని సాధించిన శంకర్ రావు ఈ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ ఎంపికైన క్రీడాకారుడు గతంలో కేరళలో జరిగిన జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ లో నాలుగు బంగారు పతకాలు సాధించడం జరిగింది . ఈ పోటీలకు ఎంపికైన క్రీడాకారుని తెలంగాణ రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ ఉపాధ్యక్షులు వి మల్లేష్, జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు, భోగాల శ్రీనివాస్ రెడ్డి, పట్టణంలోని పలు క్రీడా సంఘాలు, పట్టణ ప్రముఖులు, రాజకీయనాయకులు, గ్రీన్ భద్రాద్రి సభ్యులు , శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు, సిటీ స్టైల్ జిమ్ సభ్యులు తదితరులు అభినందించడం జరిగింది.



# మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అడుగు బాటలో సుద్దవాగుతండా సర్పంచ్ ఆర్మీ రవి

### బానోత్ లచి రామ్ కుటుంబానికి అండగా ఉంటా 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత

తిరుమలాయపాలెం జనవరి 3 నిజం చెబుతాం న్యూస్,, ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం సుద్దవాగుతండా గ్రామ పంచాయతీలో బానోతు లచ్చిరాం అనే వృద్ధుడు అనారోగ్యంతో మృతి చెందడంతో వారి మృతదేహాన్ని సందర్శించిన సర్పంచ్ ఆర్మీ రవి లచ్చిరాం కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో 8 నెంబర్ వార్డ్ మెంబర్ కంటెస్టెడ్ గంగోలి రవి వారి చేతుల మీదుగా పదివేల రూపాయల ఆర్థిక సహాయంమృతుడు కుటుంబ సభ్యులకు అందచేత మరియు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, అన్ని విధాల ఆదుకుంటామని



హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పుల్లూరు శ్రీను, వార్డ్ మెంబర్ శైలహప్ప నాయక్, తిరుమలాయపాలెం మండలం బిఆర్ఎస్ యువజన అధ్యక్షులు బానోత్ మోహన్ బిఆర్ఎస్ నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు,

# సోలిపురం దర్గా వేలంపాట పూర్తి..



### - రూ.4,60,000లకు కైవసం చేసుకున్న
### - హలవత్ బిక్య..

తిరుమలాయపాలెం జనవరి 3 నిజం చెప్పుతం న్యూస్,,సోలిపురం (బోయపాడు) గ్రామంలో ఉన్న ప్రసిద్ధ బోయపాడు దర్గా 2026 సంవత్సరానికి సంబంధించిన వేలంపాటను దర్గా నిర్వాహకులు, ముతవల్లి షేక్ జానీ పాషా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ దర్గా చుట్టుపక్కల గ్రామాలతో పాటు వివిధ జిల్లాల భక్తులకు ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉంది.ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ వేలంపాట ద్వారా వచ్చిన మొత్తాన్ని దర్గా అభివృద్ధికి, అలాగే భక్తుల సౌకర్యార్థం అవసరమైన వసతులు కల్పించేందుకు వినియోగిస్తామని నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా గ్రామంలోని పలు మౌలిక వసతుల అభివృద్ధికి కూడా ఈ నిధులను కేటాయిస్తామని పేర్కొన్నారు.ఈ ఏడాది వేలంపాటలో సోలిపురం గ్రామానికి చెందిన హలవత్ బిక్యా రూ.4,60,000 లకు పాటను కైవసం చేసుకున్నారు. వేలంపాట రూ.5,000తో ప్రారంభమై చివరకు ఈ మొత్తానికి చేరుకుంది. ఈ వేలంలో సుమారు 5 మంది గ్రామస్థులు పాల్గొనగా, ప్రతి ఒక్కరు రూ.1,000 డిపాజిట్ చెల్లించారు.ఈ సందర్భంగా హలవత్ బిక్య మాట్లాడుతూ.. బోయపాడు దర్గాకు వచ్చే భక్తులకు అన్ని విధాల సౌకర్యాలు కల్పించడంతో పాటు దర్గా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నునవత్ అశోక్,మాజీ సర్పంచ్ అలావత్ జ్యోతి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఎర్ర నాగుల బాలు, దర్గా ముతవల్లి ఎస్.కే. జానీ పాషా, సంగం మల్సూర్, పంది అంజయ్య, గిద్దె మధు, ఎర్ర నాగుల కేశవ, ఎర్ర నాగుల పంతులు, పంది రాములు, బానోత్ లింగ,భాను, శివ తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు మనుగడ కోసం పోరాటం

### - పీకే ఓసి డీప్ సైడ్ గని సింగరేణికే కేటాయించాలి
### .- ఉపముఖ్యమంత్రికి ఎమ్మెల్యే పాయం వినతి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ ; మణుగూరు, జనవరి 3 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఏరియా పీకే ఓసి డీప్ సైడ్ ఓపెన్ కాస్ట్ మైనింగ్‌ను సింగరేణి కాలరీస్ సంస్థకే కేటాయించి మణుగూరు ప్రాంత మనుగడను కాపాడాలని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కోరారు. ఈ మేరకు శనివారం సాయంత్రం హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను ఆయన ఛాంబర్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పీకే ఓసి డీప్ సైడ్ గనిని సింగరేణికి కేటాయించకపోతే మణుగూరు ప్రాంతానికి తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. మిగిలిన గనులు క్రమంగా మూతపడే పరిస్థితి ఏర్పడుతుందని, దాంతో ప్రాంత అభివృద్ధి పూర్తిగా నిలిచిపోతుందన్నారు. సింగరేణి శాశ్వత ఉద్యోగులకు తప్పనిసరి బదిలీలు జరగడంతో పాటు, ఉద్యోగుల సంఖ్య భారీగా తగ్గిపోతుందని తెలిపారు.దాదాపు వెయ్యిమంది కాంట్రాక్ట్ కార్మికులు, పదిహేను మంది ఓబీ కార్మికులు ఉపాధిని కోల్పోయే పరిస్థితి వస్తుందని, గనుల విభాగంలో కొత్త ఉపాధి అవకాశాలు పూర్తిగా లేకుండా పోతాయని హెచ్చరించారు. బొగ్గు రవాణా వ్యవస్థ దెబ్బతినడంతో లారీ యజమానులు, డ్రైవర్లు, క్లీనర్లు తీవ్రంగా నష్టపోతారని, మెకానిక్ షెడ్లు మూతపడతాయని తెలిపారు. పరోక్ష ఉపాధి కూడా పూర్తిగా దెబ్బతిని అనేక కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి తలెత్తుతుందని, భూములు మరియు ఇళ్ల ధరలు విపరీతంగా పడిపోతాయని వివరించారు.



కావున ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, పీకే ఓసి డీప్ సైడ్ ఓపెన్ కాస్ట్ మైనింగ్‌ను తెలంగాణ జెన్‌కోకు కాకుండా కేవలం సింగరేణి కాలరీస్‌కే కేటాయించేలా తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. అదే కార్యక్రమంలో భాగంగా సింగరేణి భవన్‌లో సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డి. కృష్ణ భాస్కర్ (ఐఏఎస్)ను కూడా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ అంశంపై ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారని, ప్రభుత్వం కూడా సానుకూల నిర్ణయం తీసుకుంటుందన్న ఆశాభావాన్ని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వ్యక్తం చేశారు.ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే స్పందించినందుకు ఐఎఫ్‌టీయూ నాయకులు యస్.డి. నాసర్ పాషా సింగరేణి కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికుల తరఫున ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతీ ఒక్కరూ పరిశుభ్రత పాటించాలి


### - సర్పంచ్ యారుకల యతీశ్వర్ గౌడ్

ఆత్మకూర్(ఎం) జనవరి 3(నిజం చెపుతాం)రాఘవాపురం గ్రామంలో పారిశుద్ధ్య వారోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ యారుకల యతీశ్వర్ గౌడ్ పాల్గొని వారు మాట్లాడుతూ. గ్రామంలో పరిశుభ్రతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమ లో వార్డ్ మెంబర్స్ మరాఠీ సౌజన్య మేడి మానస ముషం శ్రీనివాస్ కూరెళ్ళ మహేష్ తుమ్మలగూడెం మచ్చగిరి మర్రిపల్లి సతీష్ ఆశ కార్యకర్తలు యతీశ్వర మిత్రమండలి సోషల్ మీడియా కన్వీనర్ ప్రభాస్ గ్రామ ప్రజలు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు యెర్ర సోమిరెడ్డిని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి

ఆత్మకూర్(ఎం) జనవరి 3 (నిజం చెపుతాం) ఆత్మకూరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా ఎన్నికైన లింగరాజుపల్లి సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డిని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి వారిని శాలువతో సన్మానించారు అనంతరం మాజీ ఎమ్మెల్యేకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన లింగరాజుపల్లి బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు.



# ఘనంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుత్తా ప్రేమ్ చందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

సంస్థాన్ నారాయణపురం,జనవరి03, (నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా,సంస్థాన్ నారాయణపురం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుత్తా ప్రేమ్ చందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు వివిధ గ్రామాల సర్పంచులు అందరూ కలిసి నారాయణపురం స్థానిక చౌరస్తాలో శాలువా కప్పి సన్మానం చేసి కేక్ కట్ చేయించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ ప్రజాసేవకే అంకితమైనటువంటి గొప్ప వ్యక్తి ప్రేమ్చందర్ రెడ్డి అని ఆయన సేవల గురించి చెప్పుకొచ్చారు.భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను చేరుకోవాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా



నాయకులు,మండల నాయకులు,వివిధ గ్రామాల సర్పంచులు,వార్డు నెంబర్లు,కార్యకర్తలు,ప్రజలు,అభిమానులు,తదితరులు,పాల్గొన్నారు.

# ఎక్కడ సమస్య ఉంటే అక్కడే పరిష్కారం

### - ఇదే ప్రజలకు కావాల్సిన నిజమైన నాయకత్వం
### - సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

సంస్థాన్ నారాయణపురం,జనవరి03, (నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఆధ్వర్యంలో గ్రామాభివృద్ధి దిశగా మరో ముందడుగు పడింది.గ్రామంలోని ఐదవ,ఆరవ వార్డులలో పారిశుద్ధ్య కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడినవి.మురికి కాలువల శుభ్రత,చెత్త తొలగింపు,పరిశుభ్ర వాతావరణం కల్పించడంలో సర్పంచ్ చొరవ ప్రశంసనీయం.శుభ్రమైన గ్రామం,ఆరోగ్యకరమైన ప్రజలు అనే లక్ష్యంతో పాలకవర్గం నిరంతరం కృషి చేస్తోంది.గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న



ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి,పాలకవర్గ సభ్యులు.పంచాయతీ కార్యదర్శి,మాజీ ప్రజాప్రతినిధులు,గ్రామ యువకులు,గ్రామ ప్రజలు,పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో పరిశుభ్రత

- జనగాం సర్పంచ్ లోడె రఘు

సంస్థాన్ నారాయణపురం,జనగాం,జనవరి03,(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా,సంస్థాన్ నారాయణపురం మండలం,ప్రజా పాలనలో పరిశుభ్రత జనగాం సర్పంచ్ లోడే రఘు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా పాలనలో పారిశుద్ధ్య కార్మికులతో గ్రామలోని పలుచోట్ల సనిటైజేషన్ దోమల నివారణ,మురికి కాలువలో పరిశుభ్రత చేయించడం జరిగింది.సర్పంచ్ లోడే రఘు,మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా గ్రామాన్ని పరిశుభ్రత చేయలేదన్నారు.గ్రామాన్ని పరిశుభ్రత ఉంచడమే తన లక్ష్యమని ఇట్టి కార్యక్రమాన్ని అన్ని వార్డుల్లో నిర్వహిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ కరెంటోతు కిషన్,గ్రామ శాఖ గడ్డం రవి,ఉప సర్పంచ్ ఎర్ర సుశీల లక్ష్మయ్య,వార్డ్ మెంబర్ మంచాల రవి,మాజీ అధ్యక్షులు గడ్డం యాదగిరి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొలగోని వెంకటేశం,ఇందిరమ్మ కమిటీ సభ్యులు బొల్లెపల్లి బిక్షపతి,సైదులు,



గ్రామపంచాయతీ సిబ్బంది చుక్క గాలయ,గడ్డం ఉషయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రి భాయి ఫూలే 195వ జయంతి

### - మహిళలచదువు,అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన సావిత్రిభాయి ఫూలే
### - ఫూలే ఆశయ సాధనకు నేటి విద్యార్థులు, యువత కృషి చేయాలి: మహిళా సమాఖ్య అధ్యక్షురాలు బొల్లె మంజుల శైలేష్

డిండి జనవరి 03 నిజంచెపుతాం:సావిత్రిభాయి పూలే 195వ జయంతిని డిండి మండలంలోని గోనకోల్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల లో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులకు శాలువతో సత్కరించడం జరిగిందిబొల్లె మంజుల శైలేష్ మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలుగా పేరు గడించారన్నారు. 19వ శతాబ్దపు ఆనాటి అజ్ఞానపు చీకట్లను చీల్చుతూ బానిస సంకెళ్లను తెంచి సమాజంలో మహిళలకు, వితంతువులకు, బాలికలకు, అణగారిన వర్గాలకు విద్య, గౌరవాన్ని సాధించిన విదుషీమణి సావిత్రిబాయి అని వారు అన్నారు. సావిత్రిబాయి జన్మదినాన్ని జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మహిళోద్ధరణకు సావిత్రిబాయి చేసిన సేవలు అనన్యం అసామాన్యం అని అన్నారు. సావిత్రిబాయిని భారతీయ మొదటి తరం స్త్రీవాదిగా వర్ణిస్తారన్నారు. సావిత్రీబాయి మహారాష్ట్ర సతారా జిల్లాలో నయాగావ్ అనే గ్రామంలో, 1831 జనవరి 3న ఒక రైతు కుటుంబంలో జన్మించిందన్నారు. సావిత్రి బాయికి 9వ యేట 12 యేండ్ల జ్యోతిరావు పూలేతో 1840లో వివాహం జరిగిందని. నిరక్షరాస్యురాలిగా ఉన్న ఆమెకు భర్త జ్యోతిరావు పూలే మొదటి గురువు అన్నారు. జ్యోతీరావు పూలె ప్రోత్సాహంతోనే



ఇంట్లోనే అక్షరాభ్యాసం చేసి విద్యావంతురాలైంది. కొల్హాపూర్ లోని ఫర్రార్ ఇనిస్టిట్యూట్లో ఉపాధ్యాయ శిక్షణపొంది, 1848 లో భర్త జ్యోతిరావుతో కలిసి అణగారిన కులాల బాలికల కోసం పూణేలో మొదటి పాఠశాలను ప్రారంభించిందని, ఇలా పాఠశాల ఏర్పాటు చేసి నడపటం ఉన్నత వర్గాలకు నచ్చలేదన్నారు. దీంతో ఆమెపై వేధింపులకు పూనుకున్నారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా, సతీసహగమనానికి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు చేశారన్నారు. మగవారికి మాత్రమే చదువుకునే పరిస్థితులలో నుండి ఆడవారు కూడా చదువుకునే స్థితికి తీసుకొచ్చిన మహా గొప్ప వ్యక్తి అని అన్నారు. సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లిఉపాధ్యాయులు హీనా, యాదయ్య,లిఏఐఎస్ఎఫ్ దేవరకొండ డివిజన్ అధ్యక్షులు సురిగి వినయ్ కుమార్, అల్ ఇండియా యూత్ ఫెడరేషన్ నాయకులు కామేపల్లి కళ్యాణ్, దీపిక, ప్రవీణ్, విద్యార్థులు తదితరులుపాల్గొన్నారు.

# పల్లెర్లలో పారిశుద్ధ్య వారోత్సవాలు ప్రారంభం

### ప్రతీ ఒక్కరూ పరిశుభ్రత పాటించాలి
### సర్పంచ్ తండ మంజుల నర్సింహా గౌడ్

ఆత్మకూర్(ఎం) జనవరి 3(నిజం చెపుతాం) మండలంలోని పల్లెర్ల గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో భాగంగా నర్సరీ పనులను సర్పంచ్ తండ మంజుల నర్సింహా గౌడ్ ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి ఉపయోగపడే పూల మొక్కలు పండ్ల మొక్కలు పెంచాలని గ్రామాన్ని పచ్చదనంగా ఉంచాలని అన్నారు.అనంతరం పారిశుద్ధ్య వారోత్సవాల్లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రపరచడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కానుకుంట్ల సారయ్య వార్డు సభ్యులు పొడుగు భార్గవి కసర బోయిన మమత అంబోజు కృష్ణ, అంబోజు రాములు లోడి మణికాంత్ ఎడ్ల జ్యోతి సామ నరేందర్ రెడ్డి సంగపాక రజిత తాజా మాజీ సింగిల్ విండో డైరెక్టర్ తండ నర్సింహా గౌడ్ స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూరగంటి శ్రీనివాసులు పంచాయతి కార్యదర్శి కొల మచ్చందర్ కారోబార్



నోముల స్వామి ఫీల్డ్ అసిస్టెంట్ గుర్రం సురేష్ మెట్ కానుకుంట్ల దేవయ్య వాచర్ దండు గోపాల్ గ్రామ పంచాయతి సిబ్బంది యాదయ్య రామనర్సయ్య పద్మమ్మ అనసూర్య ఉమా తదితరులు పాల్గొన్నారు.

# పోతిరెడ్డిపల్లిలో పారిశుద్ధ్య వారోత్సవాలు

### గ్రామాన్ని ప్రగతి బాటలో నడిపిస్తా సర్పంచ్ నాగుల సత్యనారాయణ యాదవ్

ఆత్మకూర్(ఎం) జనవరి 3(నిజం చెపుతాం) పోతిరెడ్డిపల్లి గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలు కొనసాగుతున్నాయి గ్రామ పంచాయతీల్లో ప్రజాప్రతినిధులు అధికారులు కలిసి శ్రమదానం నిర్వహించారు.గ్రామాల్లోని ప్రధాన రహదారులు అంతర్గత వీధుల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు.ఈ సందర్భంగా సర్పంచ్ నాగుల సత్యనారాయణ యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో పరిశుభ్రతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.స్వచ్ఛతపై నిరంతర అవగాహనతోనే ఆరోగ్యకరమైన గ్రామాల నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ మెట్టు లలిత భాస్కర్ రెడ్డి వార్డు సభ్యులు ఇంద్రాల అంజయ్య ఇంద్రాల రేణుక యావగాని నర్సింహా మక్తాల మంగమ్మ ఐలయ్య కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎడమ మోహన్ రెడ్డి మాజీ సర్పంచి లక్ష్మీ ఎల్లారెడ్డిజక్కు మల్లారెడ్డి కడకంచి రామ నర్సయ్య అమరేంద్ర





చారి కడకంచి కుమార్ నాగుల జనార్ధన్ కోలా మచ్చగిరి నాగుల దేవేందర్ కవిడే ఐలయ్య విలేజ్ సెక్రటరీ సెక్రటరీ హరీష్ మెట్టు సురేష్ ఫీల్డ్ అసిస్టెంట్ నర్సిరెడ్డి చిట్టి రెడ్డి మల్లారెడ్డి నాగుల ప్రభాకరు మక్తలనరసింహ ఇందిరాల బిక్షం ఆశా వర్కర్ సుశీల గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనవరి 4న ఉచిత కంటి వైద్య శిబిరం

మునుగోడు జనవరి 03 (నిజం న్యూస్): మునుగోడు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోజనవరి 04,2026 ఆదివారం ఉదయం 10 గంటలకు రోజు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మునుగోడు మండలం లోని అన్ని గ్రామాల లో నివసించే ప్రజలకు మరో మారు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు తెలిపారు.ఉచిత వైద్య శిబిరం వేదిక:- మునుగోడు క్యాంపు కార్యాలయంసమయం:- ఉదయం 9 గంటలకు నుండి, 50 సంవత్సరాల వయసు పైబడిన వారు విధిగా ఆధార్ కార్డుతో పాటు, మీ ఫోన్ నెంబర్,గతంలో మీరు వాడుతున్న మందుల చిట్టి ని కూడా వెంట తీసుకురాగలరు. కంటి శుక్లాల ఆపరేషన్ అవసరం ఉన్న వారిని వెంటనే హైదరాబాద్ తీసుకెళ్లి ఆపరేషన్



చేయించి తీసుకొస్తారు.. మునుగోడు మండల ప్రజలు ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోగలరు ఆయన కోరారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు రాజన్న అభిమానులు హాజరు కాగలరు...

# కిష్టాపురం గ్రామంలో చల్లమల్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

మునుగోడు జనవరి 03 (నిజం న్యూస్): మునుగోడు మండలం కిష్టాపురం గ్రామం లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు...కిష్టాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాలుట్ల కుమార్, ఈరటి చెన్నయ్య, నూతనకంటి లింగస్వామి, మునుకుంట్ల బలరాం, తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై నమ్మకంతో ప్రేరేపితులై చలమల్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సురిగి నర్సింహా గౌడ్, పాలకూరి నాగరాజుగౌడ్, వేముల నర్సింహాగౌడ్, మునుకుంట్ల కుమార్ గౌడ్, చేపూరి కిరణ్ తదితరులు



పాల్గొన్నారు...

# బాధిత కుటుంబానికి ఎల్ వోసి అందజేత

మునుగోడు జనవరి 03 (నిజం న్యూస్): మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సౌజన్యంతో మంజూరైన ఒక లక్ష యాభై వేలు రూపాయల ఎల్ఓసి పత్రాన్ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబానికి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ జాజుల స్వామి గౌడ్ మాట్లాడుతూ జమస్థాన్ పల్లి గ్రామానికి చెందిన జినుకల రామకృష్ణ అనే వ్యక్తి అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని అతనికి మెరుగైన చికిత్స అవసరం ఉన్నదని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఎల్ వోసి ని మంజూరు చేయించారన్నారు. త్వరితగతిన ఎల్ఓసిని మంజూరు చేయించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో



గ్రామ సర్పంచ్ అందుగుల నర్సమ్మ యాదయ్య, మాజీ సర్పంచ్ పంతంగి పద్మ స్వామి గౌడ్, మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎండి అన్వర్, జినుకల సైదులు, తదితరులు పాల్గొన్నారు...

# మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్

**- ఘనంగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవం**
**- సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి**
**- సర్పంచ్ పాలకూరి రమాదేవి రమాదేవి నరసింహ గౌడ్**
**- సర్పంచ్ రమాదేవి నరసింహ గౌడ్ దంపతులను సన్మానించిన ఉపాధ్యాయులు**

మునుగోడు జనవరి 03 (నిజం న్యూస్): అణగారిన జీవితాలకు అక్షరాలను పరిచయం చేసిన అక్షర జ్యోతి సావిత్రిబాయి పూలే అని సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ అన్నారు..మునుగోడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో మహిళ ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ మాట్లాడుతూ......తన భర్తనే గురువుగా మార్చుకొని దేశంలో మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలిగా ఎదిగారు..ప్రతి ఒక్క విద్యార్థి సావిత్రి బాయిపులే ను ఆదర్శంగా తీసుకొని ,మంచిగా చదివి ఉన్నత స్థాయిలో ఎదగాలని కోరారు..ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు...లిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె బాలప్రసాద్ ఆధ్వర్యములో సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ దంపతులను పాఠశాల బృందంతో కలిసి ఘనంగా సన్మానించారు..లిఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో



మహిళలకు రావాల్సిన హక్కులకోసం పోరాడిన వ్యక్తి సావిత్రిబాయి పూలే అన్నారు.. గొప్ప స్ఫూర్తి ప్రదాత అని గుర్తు తెచ్చారుసామాజిక సేవకులు లయన్స్ క్లబ్ మునుగోడు సెక్రటరీ పాలకొల్లు నరసింహ గౌడ్ మాట్లాడుతూ అణగారిన జీవితాలకు అక్షరాలను పరిచయం చేసిన అక్షర జ్యోతి సావిత్రిబాయి పూలే అన్నారు. బడుగుల బ్రతుకులో చైతన్యం నింపిన తేజోమూర్తి అని, గొప్ప సంఘసంస్కర్త అని అన్నారు.. పాఠశాల అభివృద్ధికి తన వంతు తోడ్పడతానన్నారు.మహిళా ఉపాధ్యాయులు జి గీత వాణి ,యల్ హేమలత ,హీనా కీసర్, జి శైలజ, వీరమల్ల అపర్ణ,భవాని, లక్ష్మీ ప్రసన్న, నవ్య శ్రీ ,పుణ్యావతి, త్రివేణి ,నవ్య లను సర్పంచ్ ఘనంగా సన్మానించారు. అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పందుల ఎల్లమ్మ,వార్డు సభ్యులు భీమనపల్లి పవిత్ర కిరణ్, పందుల రంజిత్, శ్రీరామోజు వెంకటేశ్వర్లు,ఉప్పునూతల శ్రీశైలం, పందుల లింగస్వామి, సద్దల శ్రీశైలం, ఉపాధ్యాయులు కే సత్తిరెడ్డి డి వెంకటేశ్వర్లు,శేఖర్ చంద్రం ,రాజేశ్వర్, ఎండి హసన్ కలీం, రత్నయ్య బాబురావు, ప్రదీప్,విద్యాసాగర్ ,రాజు ,పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు...

# ఘనంగా చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 195 వ జయంతి వేడుకలు

మునుగోడు జనవరి 03 (నిజం న్యూస్): మునుగోడు మండల కేంద్రంలోని ఎంపీపీ ఎస్ ప్రైమరీ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు దుబ్బ పురుషోత్తం, రెడ్డిమల్ల వెంకటేష్,శనివారం రోజున చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 195 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు,అనంతరం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నోట్ బుక్స్ తో పాటు పెన్నులు,అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముచ్చపోతుల శ్రీనివాస్ హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ. మహిళల చదువు కోసం పోరాడిన భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అయిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అణగారిన వర్గాల పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నతమైన




మహిళ శక్తి అని కొనియాడరూ,ఈ కార్యక్రమంలో. దుబ్బ పురుషోత్తం, రెడ్డిమల్ల వెంకటేష్, దుబ్బ విజయ భాస్కర్, దుబ్బ అనిల్, ఏర్పుల క్రాంతి కుమార్,శేఖర్ అధ్యాపకురాలు,అపర్ణ, లక్ష్మీ ప్రసన్న, భవాని, త్రివేణి విద్యార్థులు,తదితరులు, పాల్గొన్నారు...

# రైతులకు సాయపడుతున్న వ్యవసాయ డ్రోన్లు

ఆత్మకూర్(ఎం) జనవరి 3(నిజం చెపుతాం) పల్లెర్ల గ్రామంలో డ్రోన్ల సహాయంతో పిచికారీ చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మరియు యువ రైతు ఎనిమిదోవ వార్డు సభ్యులు సామ నరేందర్ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయంలో డ్రోన్ల యొక్క ప్రధాన ఉపయోగాలు పురుగుమందులు కలుపు నివారణ రసాయనాలను పిచికారీ చేయడానికి పంటలో వ్యాధులు మరియు తెగుళ్ళ వ్యాప్తిని పరిశోధన మరియు నివారణలో పొలాల భౌగోళిక స్థానాన్ని తెలుసుకోవడం ద్రవ మరియు ఘన ఎరువులు చల్లడం లో సేంద్రియ రసాయనాలను పిచికారీ చేయడంలో పంట అవశేషాలు మరియు పంట అవశేషాల నివారణం నీటిపారుదలలో పొలాల్లో అడవుల్లో విత్తనాలు చల్లడంలో చాలా ఉపయోగ పడుతుంది పురుగుల



మందులు మరియు ఎరువులను పిచికారీ చేయడానికి డ్రోన్ ఉపయోగం పడుతుంది రైతులు డ్రోన్ సాయంతో వ్యవసాయం చేయాలనీ అన్నారు.

# ఆలేరు బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా సావిత్రీబాయ్ పూలే జయంతి

ఆలేరు జనవరి 3 (నిజం చెపుతాం)ఆలేరు ఉన్నత పాఠశాలలో ఘనంగా సావిత్రీబాయ్ పూలే జయంతి వేడుకలు భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయ్ పూలే జయంతి వేడుకలు ఆలేరు బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు.పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ పోరెడ్డి రంగయ్య మాట్లాడుతూ మహిళలకు విద్యపై అవగాహన కలిగించి సమాజ మార్పుకు కృషి చేసిన సావిత్రీబాయ్ పూలే ఇప్పటికీ అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్న మహనీయురాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాళ్లు సుజారాణి,స్వర్ణలత,జ్ఞానప్రసూన,రాధిక,రోహిణి,శోభ,జ్యోత్స్నలకు సన్మానం అందజేశారు.ఉపాధ్యాయులు పరమేశ్వర




రావు,సైదులు,శంకరయ్య,దూడల వెంకటేష్,శ్రీధర్,మల్లేశంతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# బొమ్మకంటి లక్ష్మీనారాయణ కుటుంబాన్ని పరామర్శించిన సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్

ఆలేరు జనవరి 3 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని పటేల్గూడెం గ్రామానికి చెందిన బొమ్మకంటి లక్ష్మీనారాయణ సతీమణి బొమ్మకంటి కలమ్మ ఇటీవల ఆకస్మికంగా మృతి చెందిన విషయం తెలుసుకున్న సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ శనివారం నాడు వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా ఎండి.జహంగీర్ మాట్లాడుతూ కలమ్మ జీవితాంతం పేదల పక్షాన నిలబడి సేవలందించారు.సిపిఎం పార్టీకి అండదండగా నిలుస్తూ తన భర్త ప్రజా ఉద్యమాలలో ముందుకు సాగేందుకు నిరంతరం సహకరించారు.ఆమె లేని లోటు ఈ కుటుంబానికి మాత్రమే కాదు,ఈ గ్రామానికి కూడా తీరని నష్టం అని పేర్కొన్నారు.ఈ పరామర్శ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఎం.ఏ. ఇక్బాల్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌలు,సీఐటీయూ జిల్లా నాయకులు మోరిగాడి రమేష్,గ్రామ సిపిఎం నాయకులు నల్ల మాస తులసయ్య,సుధాకర్ రెడ్డి,గ్యార భాస్కర్,పిక్క గణేష్ తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

వలిగొండ జనవరి 3 (నిజం చెపుతాం)మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీసీ సంఘం ఆధ్వర్యంలో శనివారం సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళా విద్యా ఉద్యమానికి పునాదులు వేసిన మహోనీయురాలని, సామాజిక సంస్కర్త, ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై యుగంధర్, బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి, పట్టణ అధ్యక్షుడు నానచర్ల రమేష్, సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, ప్రజా ప్రశీట్ మండల కన్వీనర్ రాపోలు పవన్ కుమార్, దేగల అంజయ్య, సలిగంజి బిక్షపతి, పోలేపాక యాదయ్య, పిట్టల అంజయ్య, గొలుసుల మల్లేష్, శీలం స్వామి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.




# జీఉరాంఉజీ చట్టాన్ని రద్దు చేయాలి : కొండమడుగు నర్సింహ్మా

ఆలేరు జనవరి 3 (నిజం చెపుతాం)ఉపాధిని హరించే జీఉ రాంఉజీ చట్టాన్ని రద్దు చేసి, 2005 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం ఆలేరు పట్టణంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో



ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టం ప్రజల పోరాటాల ఫలితమని,దాన్ని రద్దు చేయడం గ్రామీణ పేదలు,వ్యవసాయ కార్మికులకు తీవ్ర అన్యాయమని విమర్శించారు.జీఉరాంఉజీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని,ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించేందుకు అన్ని ప్రజాస్వామ్య శక్తులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



రాజపేట,జనవరి3(నిజంచెపుతాం) మండలంలోని రఘునాధపురం ప్రాథమిక పాఠశాలలో శనివారం చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ కలకుంట్ల కళ్యాణి రాజు, ఉపాధ్యాయులు ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల ఆవరణలో శ్రమదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,వార్డు సభ్యులు, గ్రామస్తులు,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనపర్తి పోలీసుల మెరుపు చర్యలు -నాలుగు గంటల్లోనే మైనర్ బాలిక ఆచూకీ గుర్తింపు

అనపర్తి । జనవరి 03(నిజం చెపుతాం న్యూస్) అనపర్తి:రాజానగరం మండలం ముక్కినాడ గ్రామానికి చెందిన మైనర్ బాలిక అనపర్తి గ్రామంలోని గర్ల్స్ హైస్కూల్‌లో పదవ తరగతి చదువుతోంది. జనవరి 2న ఉదయం రోజువారీ మాదిరిగానే ఆటోలో స్కూల్‌కు వెళ్లిన ఆమె, స్కూల్ ముగిసిన అనంతరం ఇంటికి చేరుకోకపోవడంతో కుటుంబ సభ్యుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. చుట్టుపక్కల ప్రాంతాల్లో విస్తృతంగా వెతికినా బాలిక ఆచూకీ లభించకపోవడంతో, అదే రోజు రాత్రి సుమారు 11 గంటలకు అనపర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే అనపర్తి పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎల్. శ్రీను నాయక్ కేసు నమోదు చేసి ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ, ఈస్ట్ జోన్ డీఎస్పీ బి. విద్య ఆదేశాల మేరకు అనపర్తి సర్కిల్ సీఐ సుమంత్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు ప్రారంభించారు. జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో టెక్నికల్ (ఐటీ) బృందం సహకారంతో అన్ని కోణాల్లో వేగవంతమైన దర్యాప్తు చేపట్టిన పోలీసులు, కేవలం నాలుగు గంటల వ్యవధిలోనే బాలిక ఆచూకీ గుర్తించి ఆమెను



సురక్షితంగా కనుగొని తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ ఘటనలో సమర్థంగా పనిచేసిన అనపర్తి సర్కిల్ సీఐ సుమంత్, ఎస్ఐ ఎల్. శ్రీను నాయక్‌తో పాటు పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. అలాగే, అతి తక్కువ సమయంలోనే తమ కుమార్తెను సురక్షితంగా అప్పగించినందుకు మైనర్ బాలిక తల్లిదండ్రులు పోలీసు శాఖకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# సావిత్రీబాయి పూలే సమాజానికి చేసిన సేవలు నిరుపమానం



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (కాజులూరు)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... జనవరి 3..నిజం చెపుతాం న్యూస్..కాజులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకొని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయుడు మార్ని విష్ణుమూర్తి మాట్లాడుతూ...తొలితరం ఉపాధ్యాయిని సావిత్రీబాయి పూలే ఆ రోజులలో మహిళా సాధికారతకు విశేష సేవలు చేసారని ఇంటినుండి బయటకు రానివ్వని బాలికలను, మహిళలను చేరదీసి విద్యావంతులుగా మార్చిన విధానం ప్రస్తుతించదగినదని, సాంఘిక దురాచారాలను రూపుమాపడానికి విశేష కృషి చేసిన ఆవిడ సేవలు నిరుపమానమని కొనియాడారు. ఫస్ట్ అసిస్టెంట్ చింతా నారాయణ మూర్తి మాట్లాడుతూ నేటి తరం విద్యార్థినిలు అందరూ సావిత్రీబాయి పూలే తో పాటు మన పాఠశాలలో గల మహిళా ఉపాధ్యాయినిలను ఆదర్శంగా తీసుకొని వారి ప్రేరణతో జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. అనంతరం పాఠశాలలో గల మహిళా ఉపాధ్యాయినిలు లక్ష్మీ కామేశ్వరి, రాజ రాజేశ్వరి, సుజాత, గీతా కృష్ణవేణి, విజయలక్ష్మి, నాగేశ్వరి, బషీరున్నీసా,పద్మావతి, గౌతమీ సుధ,గంగా భవానీ లను ఉపాధ్యాయులు అంతా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ హరినాథ్, వల్లీ బాషా, బుజ్జిబాబు, ఈశ్వరరావు, రామకృష్ణ, యుగంధర్, సుబ్రహ్మణ్యం, శివప్రసాద్, శ్రీశా, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆదోనిఉ2 మండల ప్రజా పరిషత్ కార్యాలయం ప్రారంభం





19 గ్రామాలకు చేరువైన పాలనఆదోని, జనవరి 03 (నిజం న్యూస్):ప్రభుత్వ పాలనను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఆదోని మండలంఉ2 మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని శనివారం కూటమి నాయకులు ఘనంగా ప్రారంభించారు. ఈ నూతన మండల పరిధిలో మొత్తం 19 గ్రామాలు చేరడం విశేషం. కొత్తగా ఏర్పాటైన మండలానికి ఎంపిడివో, ఎమ్మార్వో, వ్యవసాయ అధికారి నియామకం జరగనుండటంతో ఇకపై గ్రామాల సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతాయని అధికారులు తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. కొత్త మండలంగా ఏర్పడినందుకు 19 గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, తమ సమస్యలకు ఇకపై సత్వర పరిష్కారం లభిస్తుందనే నమ్మకం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు విట్టా రమేష్, మధిర భాస్కర్ రెడ్డి, పంపాపతి పాల్గొన్నారు. అలాగే డీఎల్పీవో తిమ్మక్క, మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగరాజ్ స్వామి, పంచాయతీ కార్యదర్శులుతో పాటు వివిధ గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి మోడరన్ ఫౌండేషన్ ప్రజావిజేత పురస్కారం



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. జనవరి 3..నిజం చెపుతాం న్యూస్...అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి రామచంద్రపురం పట్టణం మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు మోడరన్ ఫౌండేషన్ తరపున శనివారం ఆరికరేవులలో ప్రజావిజేత పురస్కారం అందజేసారు. ఈ సందర్భంగా జి. వి. రావు, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కొంతసేపు ఆత్మీయంగా ముచ్చడించుకున్నారు. ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి తండ్రి మాజీ ఎమ్మెల్యే మూలారెడ్డితో తనకు గల అనుబంధాన్ని రావు ఈ సందర్బంగా గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా రావు మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే మూలారెడ్డి చేసిన అభివృద్ధి పరంపరను ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి కొనసాగించడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో విద్యావ్యాప్తికి విశేషంగా కృషి చేస్తున్న మోడరన్ అధినేత జి. వి. రావు అభినందనీయులని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మోడరన్ జూనియర్ కాలేజీ అకడమిక్ అడ్వైజర్ చల్లా శ్రీనివాస్, ఆరికరేవుల సర్పంచ్ రెడ్డి నాగవేణికుమారి, గ్రామ ప్రముఖులు రెడ్డి శ్రీనివాసు, ఇందల వీరబాబు, గంగుమళ్ళ శ్రీనివాస్,కొర్ల వినాయకరావు, బొడ్డు గౌతమ్,తదితరులు పాల్గొన్నారు.

# రైతుల హక్కులు, ఆస్తులను కాపాడడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం-మంత్రి సుభాష్



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్... జిల్లా బ్యూరో... జనవరి 3..,నిజం చెపుతాం న్యూస్...రాష్ట్రంలో గత ప్రభుత్వ విధానాలతో ఏర్పడిన భూ సమస్యలను పరిష్కరించి కూటమి ప్రభుత్వం రాజముద్ర తో కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజవర్గం ఓదూరు గ్రామంలో తహశీల్దార్ మృత్యుంజయరావు అధ్యక్షతన రైతులకు పాసుబుక్కులు పంపిణీ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో పంపిణీ చేసిన పాసు పుస్తకాలను రద్దు చేసి, నిర్థిష్టమైన సమాచారంతో రాజముద్రతో రైతులకు అందించినట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అంతులేని భూ సమస్యలు ఉత్పన్నం కావడంతో కూటమి ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. రైతుల హక్కులను కాపాడుతూ, వారి ఆస్తులకు రక్షణ కల్పించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వశీ పనిచేస్తుందన్నారు. భూ సంబంధిత సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చేసి అన్నదాతల సంక్షేమానికి చిత్తశుద్ధితో పనిచేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. తహసిల్దార్ మృత్యుంజయరావు, వీఆర్వో లత, సీనియర్ అసిస్టెంట్ రామారావు, రామచంద్రపురం రూరల్ మండలం టిడిపి అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, కూటమి పార్టీ నాయకులు అద్దంకి సత్య సాయి బాబా, సలాది కృష్ణ, కొండేపూడి శ్రీ నాగ తిరుపతిరావు, బుంగా అప్పారావు, కార్యకర్తలు, రైతులు, గ్రామ ప్రజలు, అధికారులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కె. గంగవరం హైస్కూల్‌లో సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలు



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (కె. గంగవరం)చల్లా శ్రీనివాస్... జిల్లా బ్యూరో.. జనవరి 3..నిజం చెపుతాం న్యూస్.డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, కే. గంగవరం నందు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఆదర్శప్రాయంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఎనిమిది మంది మహిళా ఉపాధ్యాయులను గౌరవిస్తూ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా వ్యవహారించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, జిల్లా సైన్స్ అధికారి జీవీఎస్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే అనేకమంది మహిళలకు ఆదర్శప్రాయమైన వ్యక్తి అని పేర్కొన్నారు. ఆమె చేసిన సేవల ప్రభావంతో స్త్రీ సమానత్వ భావన సమాజంలో బలంగా ఉందని తెలిపారు. ఎన్నో కష్టాలు, అవమానాలు ఎదురైనప్పటికీ ధైర్యంగా స్త్రీ విద్యను అభ్యసించి, స్త్రీ విద్యాభివృద్ధికి జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. మహిళలు విద్య ద్వారా స్వయం శక్తిని సాధించాలనే సందేశాన్ని ఆమె సమాజానికి అందించారని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు పితాని శ్రీనివాస్, శ్రీధర్, శ్రీనివాసు, ఏడుకొండలు, అలాగే ఉపాధ్యాయినులు రామలక్ష్మి, రాఘవ కుమారి, పుష్ప లల్లి, సుమతి, రేణుక, కృష్ణ, రేణుక, బేబీ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# బిక్కవోలు హైస్కూల్‌లో బాల్య వివాహాల నివారణపై విస్తృత అవగాహన




బిక్కవోలు జనవరి 03(నిజం చెపుతాం దినపత్రిక)బాల్య వివాహాల వంటి సామాజిక దురాచారాలను పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలంలోని హైస్కూల్‌లో బాలిక విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో, అనపర్తి కోర్టు ఆదేశాల మేరకు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా లీగల్ సర్వీసెస్ అథారిటీ ప్రతినిధులు మాట్లాడుతూ, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, అవి బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్‌పై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయని వివరించారు. బాలికలు చదువుపై పూర్తి దృష్టి సారించి, తమకు కల్పించిన హక్కులను తెలుసుకుని ధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిక్కవోలు గ్రామ సర్పంచ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ), రెవెన్యూ అధికారి, సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, మండల విద్యాధికారి, వైద్యాధికారి, హైస్కూల్ హెడ్‌మాస్టర్, పంచాయతీ కార్యదర్శి, సచివాలయం సెక్రటరీలతో పాటు బిక్కవోలు, రాయవరం, అనపర్తి మండలాలకు చెందిన లీగల్ వాలంటీర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# బిక్కవోలు మండలంలో రూ.1.60 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

**- మూడు గ్రామాల్లో రోడ్లు, గోశాల షెడ్‌లు, రైతు మౌలిక వసతుల ప్రారంభం**

**-రాజముద్రతో పట్టాదారు పాస్‌బుక్‌ల పంపిణీ**

**- ప్రజల అవసరాలకే ప్రతి రూపాయి ఉ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి**



– బిక్కవోలు జనవరి 03(నిజం చెపుతాం దినపత్రిక)తూర్పుగోదావరి జిల్లా, బిక్కవోలు:అనపర్తి నియోజకవర్గంలో అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకుసాగుతోందని అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. శనివారం బిక్కవోలు మండలంలోని ఊల్లపల్లి, మెళ్ళురు, ఆరికరేవులు గ్రామాల్లో మొత్తం రూ.1.60 కోట్లకు పైగా వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. మొదటగా ఊల్లపల్లి గ్రామంలో రూ.26.70 లక్షలతో నిర్మించిన రెండు సీసీ రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. తదుపరి మెళ్ళురు గ్రామంలో రూ.35 లక్షలతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఇందులో రూ.22 లక్షలతో మూడు సీసీ రోడ్లు, రూ.6 లక్షలతో మూడు గోశాల షెడ్‌లు, రైతు సేవా కేంద్రం వద్ద రూ.7 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులు ఉన్నాయి. అనంతరం రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్‌బుక్‌ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని రైతులకు పాస్‌బుక్‌లు అందజేశారు. అనంతరం ఆరికరేవులు గ్రామంలో రూ.99 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఇందులో రూ.29 లక్షలతో ఎనిమిది సీసీ రోడ్లు, రూ.70 లక్షలతో మెళ్ళురు ఉ వెదురుపాక ఆర్‌అండ్‌బి రోడ్ నుంచి ఆరికరేవులు గ్రామం వరకు నిర్మించిన బీటీ రోడ్డు ఉన్నాయి. అక్కడ కూడా రైతులకు పట్టాదారు పాస్‌బుక్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, రైతు మౌలిక వసతులు, పశుసంరక్షణకు అవసరమైన సదుపాయాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రతి రూపాయిని ప్రజల అవసరాలకే ఖర్చు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో అనపర్తి నియోజకవర్గ కూటమి నాయకులు, బిక్కవోలు మండల కూటమి నాయకులు, సంబంధిత గ్రామాల కూటమి నాయకులు, అధికారులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణే
# ప్రధాన ధ్యేయం

- జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు
- జిల్లా ఎస్పీ సునిత రెడ్డి,
- ప్రజా శాంతి భద్రతలకు భంగం కలిగించే కార్యక్రమాలు పూర్తిగా నిషేధం
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు
- ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి సమావేశాలు నిర్వహించవద్దని ఎస్పీ స్పష్టం




**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 03 (నిజం చెపుతాం)**

జిల్లాలో శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయడం, ప్రజా వాతావరణం ప్రశాంతంగా కొనసాగడం, అనవసర గుమికూడింపులు నివారించడం లక్ష్యంగా జనవరి 01 నుంచి పిబ్రవరి 28 వరకు 30 పోలీస్ యాక్ట్ఉ1861 నిబంధనలు అమల్లో ఉంటాయని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్.ఒక ప్రకటనలో తెలిపారు.ఎస్పీ మాట్లాడుతూ..వనపర్తి జిల్లా పరిధిలో ఎవరైనా పోలీసు ఉన్నతాధికారుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, ర్యాలీలు, బహిరంగ సభలు, భారీ స్థాయి సమావేశాలు నిర్వహించడం కఠినంగా నిషేధం. ప్రజా జీవనాన్ని అంతరాయం కలిగించే, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఏ చర్యకైనా చోటిలేదు" అని స్పష్టం చేశారు. అలాగే "30 పోలీస్ యాక్ట్" ఉల్లంఘనలకు చట్టంలో స్పష్టమైన శిక్షలు ఉన్నాయి. అనుమతి లేకుండా కార్యక్రమాలు చేపట్టిన వారిపై ఎటువంటి మినహాయింపు లేకుండా చర్యలు తీసుకుంటాం. నిబంధనలు ప్రజల భద్రత కోసం పెట్టబడ్డాయో అందరూ తప్పనిసరిగా పాటించాలని హెచ్చరించారు. ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ఏ కార్యక్రమం కావాలన్నా ముందుగానే దరఖాస్తు చేసి అనుమతి పొందండి. ప్రజల సహకారం వల్లనే శాంతిభద్రతలు నిలుస్తాయి. పోలీసుల చర్యలు ప్రజల రక్షణ కోసమేనని ఎస్పీ తెలిపారు.

## మహిళలు ఉచిత నైపుణ్య శిక్షణ పొంది
# పారిశ్రామికవేత్తలుగా రాణించాలి










**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 03 (నిజం చెపుతాం)శనివారం ఉదయం మద్రికుంట మెడికల్ కళాశాల పక్కన ఉన్న గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుట్టగొడుగుల సాగు శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాస్తేలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే రాష్ట్ర ముఖ్యమంత్రి సంకల్పం నెరవేరాలంటే జిల్లాలోని మహిళలు స్వయం ఉపాధికి ముందుకు రావాలని సూచించారు. ఆర్సెటి ద్వారా మహిళలకు, నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, శిక్షణ పొందిన వారికి వివిధ సంస్థలో ఉపాధి అవకాశాలు సైతం కల్పించడం జరుగుతుందన్నారు. మహిళలు యూనిట్లు పెట్టుకొని పారిశ్రామికవేత్తలుగా మారేందుకు ప్రభుత్వం సబ్సిడీ రుణాలు సైతం ఉలిస్తున్నాయన్నారు. పి.యం. ఈ.జి.వై ద్వారా 20 శాతం సబ్సిడీ రుణాలు ఇస్తున్నట్లు తెలిపారు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని తాము ఉపాధి పొందుతూ మరొకరికి ఉపాధి కల్పించాలని సూచించారు.గ్రామీణ స్వయం ఉపాధి సంస్థ ద్వారా ఇస్తున్న శిక్షణ పై గ్రామీణ స్థాయిలో ప్రచారం కల్పించి మరింతమంది శిక్షణకు ముందుకు వచ్చే విధంగా చూడాలన్నారు.పుట్టగొడుగుల సాగు పై జనవరి 3నుండి 12వ తేదీ వరకున్ 10 రోజుల పాటు ఇవ్వనున్న శిక్షణ కార్యక్రమంలో బాగా నేర్చుకొని యూనిట్లు ప్రారంభించి ఆర్థిక సాధికారత సాధించాలని సూచించారు.మొదటి విడతలో వన్ జి.పి. వన్ బిసి సఖి శిక్షణ కార్యక్రమం ద్వారా బ్యాంకు లావాదేవీలు, ఆర్థిక విద్యా, సైబర్ నేరాల పై శిక్షణ పొంది ఉత్తీర్ణత సాధించిన 28 మంది మహిళలకు కలెక్టర్ తన చేతుల మీదుగా ధ్రువపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్సెటి ప్రాజెక్ట్ డైరెక్టర్ అనిల్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, లీడ్ బ్యాంక్ మేనేజర్ శివకుమార్, డి.పి.యం. నాగమల్లిక, ఆర్సెటి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోలు బంకులలో మౌలిక సదుపాయాలు
# అందుబాటులో ఉంచాలి

- కన్స్యూమర్ జిల్లా ప్రెసిడెంట్ బంకల రవీందర్
- కాశీ విశ్వనాథ్, అఖిల భారతీయ గ్రహక్ పంచాయత్ కమిటీ సభ్యులుఉమ్మడి



మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 03 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా కేంద్రంలోని పౌరసరఫరాల ఆఫీస్ నందు నేడు అఖిల భారతీయ గ్రహక్ పంచాయతీ వనపర్తి. వనపర్తి జిల్లా సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథం గారికి నేడు జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకుల్లో మౌలిక వసతులు అందుబాటులో ఉంచాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. జిల్లా జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకులలో మూత్రశాల, త్రాగునీరు ,గాలి,వీటిని తప్పనిసరిగా వినియోగదారులకు సంబంధిత పెట్రోల్ పంపు యాజమాన్యం వినియోగదారుల లేదా మీ యొక్క ఆఫీసు వ్యక్తిగత పరిశీలన చేయగలరు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ గ్రహక్ పంచాయత్ కమిటీ సభ్యులు, కాశీ విశ్వనాథ్, బంకల రవీందర్ పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆదర్శ్ సురభి చేతుల మీదుగా
# "ఖాళీకుర్చీ" పుస్తకం ఆవిష్కరణ






- ఆసక్తికరమైన టైటిలో తప్పక చదువుతా- కలెక్టర్
- ఖాళీకుర్చీ పుస్తకాన్ని రచించిన రచయిత గంగవరం రామకృష్ణారెడ్డి
- టిడబ్ల్యూజేఎఫ్
- జిల్లా అధ్యక్షులు అంబటి స్వామి
- టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బంకల రవీందర్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 03 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా కలెక్టరేట్‌లో శనివారం జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభిని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి, రచయిత గంగవరం రామకృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి తాను రచించిన "ఖాళీకుర్చీ" పుస్తకాన్ని అందజేశారు.ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ వనపర్తి జిల్లా తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలను జిల్లా అధ్యక్షులు స్వామి కలెక్టర్ ఆదర్శ సురభికితెలియజేశారు.స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని జర్నలిస్టులందరికీ తన తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.పుస్తకాన్ని పరిశీలించిన కలెక్టర్ "టైటిల్ చూసేచదవాలనిపిస్తోందిని. తక్కువ పేజీలలోనే ఆకర్షణీయంగా ఉంది" అంటూ ప్రశంసించారు. పుస్తకాన్ని తప్పకుండా చదువుతానని పేర్కొంటూ, తన ఛాంబర్‌లో "ఖాళీకుర్చీ" పుస్తకాన్ని ప్రదర్శించారు.ఈ సందర్భంగా గంగవరం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, "ఖాళీకుర్చీ పుస్తకం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యతలను గుర్తు చేస్తూ, బాధితుల పట్ల స్పందన కలిగించే ఆలోచనాత్మక రచన" అని కలెక్టర్‌కు వివరించారు.ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు అంబటి స్వామి, ఆర్థిక కార్యదర్శి పవన్ కుమార్, సామాజికవేత్త గంధం నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు బంకల రవీందర్, టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు సుజిత్ విష్ణు, ప్రవీణ్, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## అదనపు కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన గిరిజన సంఘం నాయకులు



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 03 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ ఎన్. ఖీమ్యా నాయక్ కి గిరిజన సంఘం నాయకులు 2026 నూతన సంవత్సరం శుభాకాంక్షలు మర్యాదపూర్వకంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎం. చంద్రు నాయక్, గౌరవ అధ్యక్షులు జాత్రు నాయక్, మాజీ జేపీటీసీ సభ్యులు చంద్రశేఖర్ నాయక్, విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ఆంగోత్ రాజ్ కుమార్, సర్పంచులు కిషోర్ నాయక్, సుధాకర్ నాయక్, అడ్వకేట్ తరుణ్ నాయక్ అలాగే సంఘం నాయకులు నీల్య నాయక్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమలులో జిల్లా యంత్రాంగం అందిస్తున్న సహకారాన్ని నాయకులు ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా గిరిజనుల సమస్యల పరిష్కారానికి నిరంతరం సహకారం అందించాలని వారు కోరారు.

## తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికలలో వనపర్తి బాస్ "మున్నూరు" పోటీ

**సీనియర్ న్యాయవాది మున్నూరు రవీందర్**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 03 (నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర బార్ అసోసియేషన్ ఎన్నికలలో బార్ కౌన్సిల్ సభ్యుడిగా వనపర్తి జిల్లా చెందిన సీనియర్ న్యాయవాది మున్నూరు రవీందర్ పోటీలో ఉన్నారు. ఈ సందర్భంగా సీనియర్ మున్నూరు రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ బార్ అసోసియేషన్ కౌన్సిల్ సభ్యుడిగా న్యాయవాదులు తమ కర్తవ్యాన్ని సంక్షేమం కోసం దీర్ఘంగా ఉన్న డిమాండ్ల కోసం తమను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బార్ కౌన్సిల్ సభ్యుడిగా తమను గెలిపిస్తే న్యాయవాదుల సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అంతేకాక న్యాయవాదుల సంక్షేమ కోసం 5 అజెండాలతో ముందుకు వచ్చారు.మల్టీ స్పెషల్ హాస్పిటల్; ప్రతి నెల జూనియరు న్యాయవాదులకు 20 వేల రూపాయల స్టైఫాయిడ్ 5 సం.రాల వరకు.ఇళ్ల స్థలాలు, పారదర్శకంగా లెక్కలు.బారు కౌన్సిల్ నుండి 10 లక్షల ఇన్సురెన్స్ అంతేకాక న్యాయం కోసం వస్తున్న దివ్యాంగులు, పేద బడుగు బలహీనవర్గాల తన వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తానని, తన బాధ్యతను నిర్వర్తిస్తూ బార్ కౌన్సిల్లో న్యాయవాదుల సమస్యలతో పాటు అనేక సమస్యల పైన తన పోరాటం కొనసాగిస్తానని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని న్యాయవాదుల సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా తాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని వెల్లడించారు. తెలంగాణలోని యువతి యువకులకు న్యాయవాద వృత్తిలో మహిళలతో పాటు యువకులకు సమాన అవకాశాలు కల్పిస్తామని వారి సమస్యలను పరిష్కరిస్తూ వాళ్ల సంక్షేమం కోసం తాను కట్టుబడి పని చేస్తానని పేర్కొన్నారు.న్యాయవాద వృత్తిలో జవాబు దారి విధానంలో ఉండే విధంగా పనిచేస్తూ తోటి న్యాయవాదులకు సమాన న్యాయం చేస్తానని వెల్లడించారు. ఈ సందర్భంగా తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యుడిగా తనను గెలిపిస్తే తెలంగాణ రాష్ట్రంలోని న్యాయవాదులకు న్యాయం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అంతేకాక వనపర్తి బార్ కౌన్సిల్ సభ్యులు తనను ఏకగ్రీవంగా ఎన్నుకొని తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యుడిగా పోటీల్లో నిలబెట్టిన వనపర్తి బార్ కౌన్సిల్ సభ్యులకు న్యాయవాదులకు ఇతర తెలంగాణలోని న్యాయవాదులకు ఆయన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. బార్ కౌన్సిల్ సభ్యుడిగా తనను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## కలెక్టర్ ఆదర్శ్ సురభి గారికి
# నూతన సంవత్సర శుభాకాంక్షలు





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 03 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నేడు వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి గారికి మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో (నిజం చెపుతాం) తెలుగు దినపత్రిక బంకల రవి జర్నలిస్ట్..

# బుద్ధారం గ్రామంలో స్వచ్ఛ భారత్

### బుద్ధారం సర్పంచ్ పలుస శేఖరయ్య గౌడ్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 03 (నిజం చెపుతాం)బుద్ధారం గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా నేడు కొత్తగా టిఆర్ఎస్ పార్టీ నుంచి ఎన్నికైనటువంటి సర్పంచ్ శేఖరయ్య గౌడ్ ఆధ్వర్యంలో నేడు బుద్ధారం గ్రామంలో పలు రోడ్లు శుభ్రం చేసి చెత్తాచెదారం గ్రామంలో ఇకనుండి ఉండకూడదని సర్పంచ్ నేరుగా రోడ్లు ఊడ్చి,తన ఉదరా స్వభావాన్ని చాటుకున్నాడు. గ్రామంలో ఇలాంటి సర్పంచ్ ఉండటం వల్ల ప్రజలకు మంచి జరుగుతుందని ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేశారు.





# రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడశ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయం

జనవరి 3/1/ 26 శనివారం నిజం న్యూస్ ఆర్ సి వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభం కావడంతో పాటు మహాశివరాత్రి జాతరను పురస్కరించుకుని అవసరమైన ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి.గౌరవనీయులు ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు శ్రీ ఆది శ్రీనివాస్ గారు మరియు జిల్లా కలెక్టర్ శ్రీమతి గరిమ అగర్వాల్ గారు ఆదేశాల మేరకు ఈ రోజు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన వైద్య సేవలు అందించేందుకు ఈ వైద్య శిబిరం ఎంతో ఉపయోగకరంగా నిలవనుంది.




## సావిత్రి బాయి పూలే 195వ జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను సన్మానించిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు



నిజం న్యూస్ ఆర్ సి వేములవాడ జనవరి 3/1/26 శనివారంసావిత్రి బాయి పూలే గారు తన 17 ఏళ్ల వయస్సులోనే బాలికల కొరకు ప్రత్యేకంగా పాఠశాల ఏర్పాటు చేశారు. తన భర్త జ్యోతీరావు పూలే గారి సహకారంతో ఆమె చదువుకోవడమే కాకుండా బాలికల చదువు కోసం పోరాటం చేశారు. స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసి, దేశంలోనే తొలిబాలికల పాఠశాల ప్రారంభించి, బాల్య వివాహాలపై అలు పెరుగని పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి సంఘ సంస్కర్త శ్రీమతి సావిత్రి బాయి పూలే జయంతిని తెలంగాణ ప్రభుత్వం జనవరి 3న అధికారికంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ప్రకటించిన సందర్భంగా విద్యార్థినీ విద్యార్థుల భవిషత్తుకు తమవంతుగా విద్యా బుద్ధులు నేర్పుతున్న మహిళా టీచర్లను ఈ సందర్భంగా సన్మానించా లన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వ బాలికల పాఠశాలలో పనిచేసే మహిళా ఉపాధ్యాయులను ఈరోజు మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందజేయడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు.ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడమే కాక విద్యార్థినీ విద్యార్థులు చెడు మార్గాల్లో ప్రయా ణించకుండా సక్రమ మార్గంలో పయనించేలా పలు సూచనలుచేస్తూ, మంచిబాటలో పయనించేలా కృషి చేస్తున్న ఉపాధ్యాయుల పాత్ర గొప్పదని ఈ సందర్భంగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు అభినందనలు తెలియ జేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.బన్నాజితో పాటు పాఠశాల సిబ్బంది మరియూ ట్రస్టు సభ్యులు మధు మహేష్, వొడ్యాల వేణు, మహమ్మద్ అబ్దుల్ రఫీక్ సగ్గు రాహుల్ పసుల శ్రీనివాస్ అన్నం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# నేడే ఉద్యమకారుల రిలే నిరాహార దీక్షలు

నిజం న్యూస్ ఆర్ సి వేములవాడ తేదీ:3-1-2026 శనివారం రోజున మధ్యాహ్నం 2:00 గంటలకు తెలంగాణ ఉద్యమకళకారుల ప్రధాన కార్యాలయం వేములవాడ నందు జరిగిన సమావేశంలో కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ (ఖఖీ) తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం పక్షాన ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఈరోజు నుండి ఉద్యమకారుల రిలే నిరాహార దీక్షలు హైదరాబాద్ లోని జయశంకర్ సార్ ప్రాంగణం అల్వాల్ నందు ఉద్యమకారుల ఫోరం వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు డా" చీమ శ్రీనివాస్ రావు గారి ఆధ్వర్యంలో ప్రారంభమగును ఉద్యమ కళాకారులు రచయితలు కవులు సాహితీవేత్తలు వివిధ జిల్లాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు కన్వీనర్లు కో-కన్వీనర్లు బాధ్యతలు తీసుకొని దీక్ష శిబిరానికి హాజరై సంఘీభావాన్ని తెలుపాలని కోరుచున్నాము ఈ సమావేశంలో ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కో-ఆర్డినేటర్ బొడ్డు రాములు గడ్డం సుధాకర్ వెన్నమల్ల వెంకటేష్ తదితర జిల్లాల ఇన్చార్జులు పాల్గొన్నారు




# చందుర్తి మండలం ఎన్గల్ గ్రామ శివారులో చిరుత సంచారం

నిజం న్యూస్ ఆర్ సి వేములవాడ జనవరి 3 /1/26 శనివారంలింబాద్రి ఒర్రె మరియు శ్మశానవాటిక సమీపంలో పాదముద్రలు లభ్యంహన్మాజీపేట నుండి ఎన్గల్ వరకు.. భయపడుతున్న వేములవాడ సరిహద్దు గ్రామాలు!చందుర్తి మండలాల సరిహద్దు గ్రామం ఎన్గల్‌లో చిరుత సంచారం కలకలం రేపుతోంది. రెండు రోజుల క్రితం హన్మాజీపేట రైస్ మిల్లు సమీపంలో కనిపించిన చిరుత, ఇప్పుడు ఎన్గల్ శివారులోని లింబాద్రి ఒర్రె, శ్మశానవాటిక ప్రాంతాలకు చేరుకున్నట్లు స్పష్టమవుతోంది. శుక్రవారం ఉదయం స్థానికులు అక్కడ చిరుత పాదముద్రలను స్పష్టంగా గుర్తించడంతో గ్రామస్తుల్లో భయాందోళనలు మొదలయ్యాయి. అటవీ శాఖ అధికారులు ఇప్పటికే హన్మాజీపేటలో హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో, ఇప్పుడు చిరుత సరిహద్దు దాటి ఎన్గల్ వైపు ప్రవేశించిందనే ప్రచారానికి ఈ పాదముద్రలు బలాన్ని చేకూరుస్తున్నాయి. రైతులు పొలాల వద్దకు వెళ్లేటప్పుడు ఒంటరిగా వెళ్ళవద్దని గ్రామ పెద్దలు సూచిస్తున్నారు.



# అసెంబ్లీ ముట్టడి పిలుపు

వేములవాడలో ఆటో కార్మికుల ముందస్తు అరెస్టు నిజం న్యూస్ ఆర్ సి వేములవాడ జనవరి 3 /1/26 శనివారంహైదరాబాద్‌లో ఆటో జేఏసీ ఆధ్వర్యంలో తలపెట్టిన అసెంబ్లీ ముట్టడి పిలుపు నేపథ్యంలో వేములవాడలో పోలీసులు ముందస్తు అరెస్టులు చేపట్టారు. శనివారం తెల్లవారుజాము నుంచే పోలీసులు నిఘా వేములవాడ ఆటో యూనియన్ నాయకులను అదుపులోకి తీసుకున్నారు.ముఖ్యంగా బీఆర్ఎస్ మద్దతుదారులైన ఆటో యూనియన్ నాయకులు మొహమ్మద్ అంజాద్ పాషా, సయ్యద్ ఉమర్, సుంకపాక దేవరాజు, ఎండీ వకీల్, గుడిసె వాసు, షేక్ రఫీక్ తదితరులను పోలీసులు వారి ఇళ్ల వద్దే అదుపులోకి తీసుకుని వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపేందుకు వెళ్తున్న తమను అక్రమంగా అరెస్టు చేయడంపై ఆటో కార్మిక నాయకులు మండిపడుతున్నారు.



# ఘనంగా మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి

- ముఖ్య అతిథిగా హాజరైన డిసిసి అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్:రాజన్న సిరిసిల్ల జిల్లా, జనవరి 3, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఘనంగా మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలలు సమర్పించి జయంతి వేడుకలను ముదిరాజు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిసిసి జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ,సమాజంలో విద్య ప్రాముఖ్యతను గ్రహించి దురాచారాలు అమలవుతున్న కాలంలోనే చదువుల తల్లి సావిత్రిబాయి పూలే పాఠశాలలను స్థాపించి మహిళలకు విద్యను బోధించిన మహోన్నత వ్యక్తి మహిళల సామాజిక ఎదుగుదలకు తోడ్పడే విధంగా అవగాహన కార్యక్రమాలతో సమాజంలోని దురాచారాలను రూపు మాపేందుకు సావిత్రిబాయి పూలే కృషి చేశారని, సమాజానికి మహిళ ఉపాధ్యాయురాలిగా చదువు చెప్పిన రోజును గుర్తు చేసుకుంటూ నేడు విద్య బోధనలో ప్రత్యేకమైన రోజుగా గుర్తించడం జరిగిందని, వితంతు వివాహాలను ప్రోత్సహించి, బాల్య వివాహాలను రూపు మాపేందుకు అవగాహన కల్పిస్తూ, సతీ సహగమనమును దురాచారాన్ని పారదోలెందుకు కృషి చేశారని, అనగారిన వర్గాల ప్రజలకు చదువు ప్రాముఖ్యతను తెలియజేస్తూ, విద్యా బోధన చేసిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. కార్యక్రమంలో భాగంగా ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు చొక్కాల రాము, సీనియర్ పాత్రికేయులు కరునాల భద్రాచలం, నాయకులు రాగుల రాములు, పర్శ హనుమండ్లు, మేకల కమలాకర్, ఆకునూరి బాలరాజు రెడ్డిమల్ల భాను, ఆకేణి సతీష్ తదితరులు పాల్గొన్నారు.




# బీజేవైఎం జిల్లా కార్యదర్శి బియ్యం వితరణ:

తంగళ్లపల్లి, జనవరి 3, (నిజం చెపుతాం)తంగళ్లపల్లి మండలం కేసీఆర్ నగర్ లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కేటిక ఎల్లయ్య దినకర్మ కార్యక్రమం ఆదివారం వున్ననందున ఈ కార్యక్రమానికి గాను మానవతా దృక్పథంతో కేటిక ఎల్లయ్య కుటుంబానికి బీజేవైఎం జిల్లా కార్యదర్శి చిందం నరేష్ 25 కిలోల బియ్యం అందజేశారు. కష్ట సమయంలో కుటుంబానికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని బీజేవైఎం జిల్లా కార్యదర్శి చిందం నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నే గణేష్, బండి శ్రీను, పురాణం రవి, భాను, సంపతి, గోపాల్, హర్ష నల్ల మల్లికార్జున్, బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అత్యవసర పరిస్థితిలో రక్త దానం చేసిన యువకుడు

తంగళ్లపల్లి, జనవరి 3, (నిజం చెపుతాం)అత్యవసర పరిస్థితిలో తంగళ్ళపల్లి గ్రామానికి చెందిన కుందరపు లక్ష్మీ మహిళకు బి పాజిటివ్ బ్లడ్ అవసరం అనీ తెలియ జేయగానే వాత్సల్య బ్లడ్ ఫౌండేషన్ సభ్యుడిగా రక్తదాతగా మొదటి అడుగు వేసిన జిల్లెల్ల గ్రామానికి చెందిన ఎనిమిదవ వార్డ్ నెంబర్ మాట్ల శంకర్ స్పందించి వెంటనే బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పేషెంట్ కుటుంబీకులు రక్తదాత మట్ల శంకర్ వాత్సల్య బ్లడ్ ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో వాత్సల్య బ్లడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఆకారపు సుధాకర్, ఉపాధ్యక్షుడు లింగంపెల్లి. ప్రేమ్ కుమార్, కార్యదర్శి జింక శేఖర్ పాల్గొన్నారు.




# జిల్లా ప్రధాన న్యాయమూర్తికి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపిన న్యాయవాదులు

వేములవాడ,జనవరి 03,(నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నీరజ మేడంకు వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో కార్యవర్గం శనివారం శాలువాతో సన్మానించి, 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం మాట్లాడుతూ 2026 నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో, ఆనందోత్సవాల మధ్య జీవితం గడపాలని కోరారు. అదేవిధంగా వేములవాడ సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్, జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణరెడ్డి ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, కోళ్ల శ్రీనివాస్,గుజ్జే మనోహర్, కనికరపు శ్రీనివాస్, సాగరం శ్రీధర్, తమిరి అన్నపూర్ణ, మొగిలి సుజాత,పడిగెల మమత తదితరులున్నారు.



# మండలాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచిన సురేష్ రెడ్డికి ఘన వీడ్కోలు

ఇల్లంతకుంట జనవరి 3(నిజం చెపుతాం) ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపురం గ్రామంలో సర్పంచ్ గన్నేరం వసంత నర్సయ్య ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి సురేష్ రెడ్డి కి ఘనంగా వీడ్కోలు పలికారు ఇటీవలే జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో నూతన పాలకవర్గం ఏర్పాటు అయ్యేంతవరకు పెద్దలింగాపూర్ గ్రామ స్పెషల్ ఆఫీసర్ బాధ్యతలు నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి సురేష్ రెడ్డి కి ఘనంగా వీడ్కోలు పలికారు అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ సురేష్ రెడ్డి సేవలు గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచడంలో తన శాయశక్తుల కృషి చేశారని కొనియాడారు ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి తిరుపతి ,ఉప సర్పంచ్ ఎలవెని రమేష్ వార్డు సభ్యులు గ్రామ పంచాయితీ సిబ్బంది యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి

చందుర్తి జనవరి 3(నిజం న్యూస్):శనివారం రోజున చందుర్తి మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు చిలుక పెంటయ్య ఆధ్వర్యంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన. ఈ కార్యక్రమంలో మాజీ ప్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మాజీ కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వరికిల బాబురావు, లక్కర్సు మహేష్, సిరికొండ మల్లయ్య, లక్కర్సు రాజేశం జలగం అజయ్ మర్రి లక్ష్మణ్, పి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# మండల కేంద్రంలో జాతీయ మాల మహానాడు



చందుర్తి జనవరి 3(నిజం న్యూస్):రాజన్నసిరిసిల్లా జిల్లా చందుర్తి మండల కేంద్రంలోని మాల సంఘ భవనంలో, జాతీయ మాల మహానాడు చందుర్తి మండల శాఖ అధ్యక్షులు ఆశీనిపర్తి యేసుకుమార్ ఆధ్వర్యంలో, ముఖ్య అధితులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు సిరిసిల్లా ఇంచార్జి మేడి అంజయ్య జిల్లా అధ్యక్షులు నీరటి శ్రీనివాస్ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి బత్తుల కమలాకర్ మండలంలోని అన్నిగ్రామాలలో గ్రామ పంచాయితీ స్థానిక సంస్థల ఎన్నికలలో నూతన సర్పంచులు, ఉపసర్పంచ్, మరియు వార్డు సభ్యులకు ఆత్మీయ సన్మానం చేయడం జరిగినది. మల్యాల సర్పంచ్, మందాల శారద-అబ్రహం, ఎనుగల్ సర్పంచ్ ఆశీనిపర్తి శోభారాణి -సుధాకర్ తిమ్మాపూర్ సర్పంచ్ కాపిల్లా శంకర్ చందుర్తి ఉపసర్పంచ్ బత్తుల క్రాంతి, మరియు వార్డు సభ్యుల మూడపల్లి నీరటి ప్రసాద్ సంటి బాబు సంటి ప్రశాంతి-నవీన్ పంబ దీపిక-భాస్కర్ ఆశీరెడ్డిపల్లి న్యాత రాజవ్వ-రాజయ్య తిమ్మాపూర్ కాపిల్ల రాజు కాపిల్ల మేనక రామన్నపేట శాతల్ల రవితేజ కాయితీ ఇంద్ర-శంకర్ చందుర్తి బత్తుల మానస-క్రాంతి మల్యాల పిట్ల మనోహర్ ఈసరి శిల్ప-శ్రీనివాస్ గుంటపల్లి నరేష్ పాటి సుధాకర్ పాటి రేణుక-రవి లింగంపేట పురుగుల కవిత సనుగుల యాస నవ్య-సుదర్శన్ కిష్టంపేట అనుపాలా రమ్య-అదిమల్లేష్ ఎనుగల్ ఆశీనిపర్తి మానస- సతీష్ బండపల్లి బత్తుల తిరుపతి పొక్కిలి ఉజ్వల-ప్రవీణ్ న్యాత సుమన్ ఘనంగా సన్మానం చేయడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు నీరటి ప్రసాద్ మండల ప్రధాన కార్యదర్శి గంధం ప్రదీప్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లిబండి శ్రవణ్ కుమార్ మండల కోశాషాధికారి గొర్రె నందు చందుర్తి మాల సంఘం అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ మూడపల్లి గ్రామ అధ్యక్షులు పంబ ప్రభాకర్ తిమ్మాపూర్ గ్రామ అధ్యక్షులు కాపిల్ల నరేందర్ సనుగుల గ్రామ అధ్యక్షులు యాస అంజయ్య అన్నిగ్రామాల మాల సంఘ సభ్యులు

# కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలు




మహబూబాబాద్, 03,జనవరి, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్)మహబూబాబాద్ పట్టణంలోని కృష్ణవేణి పాఠశాలలో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు క్రాంతిజ్యోతి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పురం భూపాల్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ పురం ప్రీతి రెడ్డి, డైరెక్టర్ ఆవుల శ్రీనివాస్ పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ౨"సావిత్రిబాయి పూలే మహిళా లోకానికి ఆదర్శప్రాయమైన సేవలు చేశారు. స్వయంగా చదువుకొని భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా చరిత్ర సృష్టించారు. మహిళల విద్య కోసం తన భర్తతో కలిసి పాఠశాలలను స్థాపించి ఎన్నో అవమానాలు, అడ్డంకులు ఎదుర్కొంటూ సుమారు 53 పాఠశాలలను మహిళల కోసం ఏర్పాటు చేశారు. ఈనాడు ఆమె జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నాము" అని తెలిపారు ఈ సందర్భంగా పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయినీలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# చందుర్తి ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



చందుర్తి జనవరి 3(నిజం న్యూస్):శనివారం రోజున భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు, మహనీయ సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని పీఎం శ్రీ ఎంపీపీ ఎస్ చందుర్తి పాఠశాలలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సేవలందిస్తున్న ఉపాధ్యాయినిలైన వేముల సుజాత, జ్యోతి, స్వప్న, హేమలత ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని వేముల సుజాత మాట్లాడుతూ, "సావిత్రిబాయి పూలే మహిళా విద్యకు మార్గదర్శకురాలు. ఆమె చేసిన పోరాటాలు, సేవలు నేటి ఉపాధ్యాయులకు స్ఫూర్తిదాయకం. బాలికల విద్యను మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉంది" అని పేర్కొన్నారు. ఆమె మహిళా సాధికారత, సమానత్వం, విలువలతో కూడిన విద్య ప్రాముఖ్యతను వివరించారు. సావిత్రిబాయి పూలే జీవితం విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాచకొండ ప్రసాద్, గుఱ్ఱం బాలకిషన్, కొత్తూరి శ్రీధర్, రాకం రవి, మరియు కాపిల్ల నరేష్ గార్లు పాల్గొని, సన్మానం పొందిన ఉపాధ్యాయినిలను అభినందించారు. అలాగే సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల సమక్షంలో నిర్వహించారు.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

**- ఎస్ టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గన్నోజు ప్రసాద్, కొరవి సుధాకరా చారి**

**- ఎస్ టీ యూ క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**




తొర్రూరు జనవరి 03(నిజం చెప్పుతాం)నూతన సంవత్సరంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ఎస్ టీ యూ టీఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గన్నోజు ప్రసాద్, కొరవి సుధాకరా చారిలు కోరారు. ఎస్ టీ యూ సంఘ నూతన సంవత్సర క్యాలెండర్లు, డైరీలను శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ రేట్ లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆవిష్కరించారు. ఆకర్షణీయంగా, సమగ్ర వివరాలతో రూపొందించిన డైరీ , క్యాలెండర్లను చూసి కలెక్టర్ ఆనందం వ్యక్తం చేశారు.అనంతరం ఉపాధ్యాయుల సమస్యలపై కలెక్టర్ కు మెమోరాండం సమర్పించారు. జిల్లాలోని ఉపాధ్యాయ సమస్యలపై కలెక్టర్ ఆరా తీశారు. జిల్లాలో విద్యారంగం అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, వారి సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని కలెక్టర్ హామీనిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గన్నోజు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి సుధాకరాచారి లు. మాట్లాడుతూ... గడిచిన ఏడాది కాలంలో ఉపాధ్యాయ లోకాన్ని ఏకం చేసి ఎస్టియూ అనేక పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలైన సిపిఎస్ రద్దు, పెండింగ్ బిల్లుల చెల్లింపు, సర్వీస్ రూల్స్ సాధన, నగదరహిత వైద్య సేవలు, మోడల్ స్కూల్స్ టీచర్ల సర్వీస్ అంశాలు, కాంట్రాక్ట్ టీచర్ల జీతాల చెల్లింపు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, జీరో వన్ జీరో సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కారమయ్యేంతవరకు సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ టీ యూ జిల్లా మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు బి. శకుంతల, సీనియర్ సభ్యులు బొడ్డు సుధాకర్, వెంకటయ్యలు పాల్గొన్నారు.

# 'వాగ్దేవి' లో తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు





చందుర్తి జనవరి 3(నిజం న్యూస్):చందుర్తి మండల కేంద్రం జోగాపూర్ గ్రామం వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో భారతదేశపు తొలి మహిళ ఉపాధ్యాయురాలు మహనీయ సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని పాఠశాలలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రాజూరి సద్గుణ చారి మాట్లాడుతూ.... సావిత్రిబాయి పూలే మహిళా విద్యకు మార్గదర్శకురాలు, ఆమె చేసిన పోరాటాలు సేవలు నేటి ఉపాధ్యాయులకు స్ఫూర్తిదాయకం, బాలికల విద్యను మరింత బలోపేతం చేసిన మహిళా అని, ఆమెకు పిల్లలు చదవాలి ముఖ్యంగా అమ్మాయిలు చదవాలి అనే గొప్ప ఆలోచన ఉండేది, ఆ కాలంలో అమ్మాయిలకు స్కూలుకు వెళ్లడానికి అనుమతి లేదు కానీ సావిత్రిబాయి పూలే భయపడకుండా స్కూల్ కి వెళ్లి పిల్లలకు చదువు చెప్పారు. ప్రజలు ఆమెను అవమానించారు, రాళ్లు కూడా వేశారు అయినా ఆమె చదువు చాలా ముఖ్యమని నమ్మి వెనక్కి తగ్గలేదు. సావిత్రిబాయి పూలే వల్లే ఈరోజు అమ్మాయిలు, అబ్బాయిలు అందరూ స్కూల్కు వెళ్లగలుగుతున్నారు. సావిత్రిబాయి పూలే మనకు ఒక మంచి సందేశం ఇచ్చారు, చదువు మన భవిష్యత్తు అని, చదువు అందరికీ సమానం, లింగం, కులం, పేదరికం అడ్డంకులు కావు అని చెప్పినటువంటి ఉపాధ్యాయురాలు అని పిల్లలకు అర్థమయ్యే విధంగా వివరించారు. అనంతరం పిల్లలు సావిత్రిబాయి పూలే గురించి ఆంగ్లంలో ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే 195వ జయంతి ఘనంగా వేడుకలు



తలారి అశోక్తొర్రూరు జనవరి 03(నిజం చెప్పుతాం)అరిపిరాల గ్రామంలో ఈరోజు సావిత్రిబాయి పూలే 195 వ జయంతి ఉత్సవాలు స్థానిక స్కూల్ ఆవరణంలో స్థానిక హెచ్ఎం .బి.వి రావు ఆధ్వర్యంలో స్కూల్ టీచర్స్ విద్యార్థులు గ్రామ సర్పంచ్ చెంచర్ల స్వాతి రాజు వారి ఆధ్వర్యంలో ఘనముగా జరిగించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా తలారి అశోక్ మాట్లాడుతూ ఈ దేశంలో మహిళలు చదువుకోవడానికి వారికి చదువు చెప్పడానికి ఎవరు ముందుకు రాని పరిస్థితుల్లో మహాత్మ జ్యోతిరావు పూలే తన భార్య అయిన సావిత్రిబాయి పూలే కి తన ఇంట్లోనే విద్యాబుద్ధులు నేర్పించడం జరిగింది . ఆ విద్యాబుద్ధులు నేర్చుకున్నటువంటి ఆ మహాతల్లి సావిత్రిబాయి పూలే తను ఒక్కదాన్ని చదువుకోవడం వల్ల ఉపయోగం లేదని తనతో పాటు అనేకమంది స్త్రీలు చదువుకుంటే కుటుంబము సమాజము సంఘము దేశము అభివృద్ధి చెందుతాయని ఆలోచన చేసి వంటింటికే పరిమితమైనటువంటి మహిళ లోకాన్ని ఆకాశంలో సైతం విమానాల నడిపించే స్థాయికి తీసుకొచ్చినటువంటి మహాను ఘనురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు చదువుకొని వారు ఇతరులకు చదువు చెప్పే క్రమంలో ఎన్నో అవమానాలు ఎదుర్కొని ఈ మహిళ లోకానికి ఈ దేశానికి చదువు అనే ఒక వెలుగును ప్రసాదించినటువంటి చదువుల తల్లి సావిత్రిబాయి పూలే ని వారు కొనియారడం జరిగింది . ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన ఈ మొదటి మహిళా ఉపాధ్యాయురాల దినోత్సవాన్ని నిర్ణయం తీసుకున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో పిఎస్ హెచ్ఎం దర్గయ్య ఉప సర్పంచ్ కూన వెంకన్న స్కూల్ చైర్మన్ పిండిపోలు లలిత ఉపాధ్యాయని ఉపాధ్యాయులు. విద్యార్థులు తదితరులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది.

# నూతన గౌడ సర్పంచ్‌లు ఆదర్శవంతమైన పాలన చేయాలి



గోపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ గౌడ్తొర్రూరు జనవరి 03(నిజం చెప్పుతాం) మహబూబాబాద్ జిల్లాలో నూతనంగా ఎన్నికైన గౌడ సర్పంచ్లు ఆదర్శవంతమైన పాలన చేస్తూ మిగతా వారందరికీ స్ఫూర్తిని ఇవ్వాలని గోపా రాష్ట్ర ఉపాధ్యక్షులు రాం మోహన్ గౌడ్ జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస గౌడ్ అన్నారు. గోపా మహబూబాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన తొర్రూరు డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి రమేష్ గౌడ్ సౌజన్యంతో స్థానిక వికాస్ హైస్కూల్లో హైస్కూల్ నూతన భవనంలో ఏర్పాటుచేసిన మహబూబాబాద్ జిల్లా స్థాయి నూతన గౌడ సర్పంచుల సన్మాన మహోత్సవానికి ముఖ్యఅతిథులుగా గోపా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్,పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభాధ్యక్షులు గోపా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జిల్లా గోపాఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రత్యేకంగా తొర్రూర్ లో గౌడ సహకార పరపతిసంఘం,కౌండిన్య సహకార పరపతి సంఘం, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అసోసియేషన్ మరియు కంఠమహేశ్వర సహకార పరపతి సంఘాల సమన్వయంతోటి ఈ ప్రాంతంలో పేద పిల్లల అభ్యున్నతికి పాటుపడుతున్నామని, అదేవిధంగా విద్యార్థులను ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం ప్రతిభా పురస్కారాలు అందజేస్తామని, అందజేస్తున్నామని వివిధ పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థులకు పరీక్ష సామాగ్రి, స్టడీ మెటీరియల్ అందజేస్తున్నామని అదేవిధంగా తాడిచెట్టు పై నుంచి పడి ఇబ్బందులు పడినటువంటి కుటుంబాలను ఇతోధికంగా సహాయం చేస్తూ, భరోసా కల్పిస్తున్నామని అదే రీతిలో మన గౌడ మిత్రులు నూతనంగా ఎన్నికైనటువంటి సర్పంచ్ లను కూడా పలు సందర్భాలలో సన్మానించామని అలాంటి సేవా తత్పరతను కొనసాగిస్తూనే ఈ సంవత్సరం కూడా జిల్లాలో ఎన్నిక కాబడినటువంటి సర్పంచులను జిల్లా గోపా ఆధ్వర్యంలో సన్మానించుకోవడం నాకు సంతోషంగానూ అదే రీతిలో గర్వంగా ఉందని అన్నారు రాబోయే కాలంలో గౌడులందరూ కూడా కలిసికట్టుగా ముందుకు సాగి స్థానిక సంస్థల ఎన్నికలలో , అదేవిధంగా మున్సిపల్ ఎన్నికలలో కూడా మన యొక్క సత్తా చాటాల్సిన అవసరం ఉందని అన్నారు. హాజరైన అందరికీ తొర్రూర్ గోపా ఆధ్వర్యంలో స్నాక్స్, జి.ఎస్.పి.ఎస్ ఆధ్వర్యంలో స్వీట్స్ మరియు తోరూర్ డివిజన్ అధ్యక్షులు వికాస్ స్కూల్ కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ తాళ్లపల్లి రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో వచ్చిన గౌడ బంధువులందరికీ కూడా రాత్రి డిన్నర్ ఏర్పాటు చేశారు అందరు కూడా ఆద్యంతం చాలా ఆనందంగా సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో గౌడ నాయకులు బిక్కి వెంకటేశ్వర్లు ,బండి దీపక్ గౌడ్,చిరగాని రమేష్ గౌడ్, బాలగాని నరసయ్య గౌడ్ కుంభం మహేష్ గౌడ్ , వెంకన్న గౌడ్, పనస ప్రవీణ్ గౌడ్, రావుల శోభన్ బాబు గౌడ్, చీకటి రమేష్ గౌడ్ ,కొండంవసుందర్ గౌడ్,, జనార్దన్ గౌడ్, నగేష్ గౌడ్, జలగం రామ్మూర్తి గౌడ్, ఓం ప్రకాష్ గౌడ్, మోడెం సోమనర్సయ్య గౌడ్ బలగాని వెంకన్న గౌడ్ రావుల సదానందం గౌడ్ రావుల యాదగిరి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పై బీఆర్ఎస్ బీజేపీ కపటప్రేమ

**-50 శాతం చేసి 90 శాతం పనులు చేసామని కేసీఆర్ అబద్ధాలు చెప్పారు**



జడ్చర్ల జనవరి 3, (నిజం చెపుతాం)-రోజా ఇంట చేపలపులుసు తినడానికి టైమ్ ఇచ్చారులిఉదండాపూర్ నిర్వాసితులను కలవడానికి టైమ్ ఇవ్వలేదు ప్రజా ప్రభుత్వంలో ఇప్పటికే రూ.223 కోట్లు ఇచ్చారులిఆర్అండ్ఆర్ ప్యాకేజీ మొత్తాలను కూడా సీఎం రేవంత్ పెంచారులితాము అధికారంలోకి వస్తే జాతీయ హోదా ఇస్తానని 2014 ఎన్నికలకు ముందు మహబూబ్ నగర్ లో నరేంద్ర మోదీని ప్రకటించారు ఇప్పుడు ఈ విషయం గురించి బీజేపీ నేతలు ప్రధానిని ఎందుకు అడగరు?అసెంబ్లీలో నిప్పులు చెరిగిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిలి పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులు 90శాతం పూర్తయిపోయాయని ఎన్నికలకు ముందు నార్లాపూర్ లో జరిగిన సభలో అప్పటి సీఎం కేసీఆర్ అబద్ధాలు చెప్పారని, వాస్తవానికి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 50శాతం పనులు మాత్రమే పూర్తి చేసారని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్పష్టం చేసారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే ఈ ప్రాజెక్టు పనుల్లో కదలిక వచ్చిందని, ఉదండాపూర్ నిర్వాసితులకు ఆర్ అండ్ ప్యాకేజీ కింద రూ.223 కోట్ల నిధులు కూడా వచ్చాయని వివరించారు.శనివారం సాయంత్రం అసెంబ్లీలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై జరిగిన చర్చలో అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, ఈ ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్, బీజేపీ నేతల ద్వంద్వ విధానాలను ఎండగట్టారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ కు గుండె కాయవంటి ఉదండాపూర్ రిజర్వాయర్ పనులు పూర్తయితే 8 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని, ఈ రిజర్వాయర్ కుడి, ఎడమ కాల్వల ద్వారా మునుగోడు వరకూ నీళ్లు చేరుతాయని చెప్పారు.రోజా ఇంటికి వెళ్లి చేపల పులుసు తినడానికి కేసీఆర్ కు టైమ్ ఉందని, కానీ ఉదండాపూర్ నిర్వాసితులు ఆయనను కలవడానికి వెళ్తే టైమ్ లేదని వారిని అరెస్ట్ చేయించారని విమర్శించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పై మొసలి కన్నీరు కారుసక్తున్న కేసీఆర్ ఇప్పుడు పాలమూరు లో బహిరంగ సభ పెడతానని అంటున్నారని, అయితే ఆయన ఈ సభ పెట్టకముందే ఉదండాపూర్ నిర్వాసితులకు క్షమాపణ చెప్పాలని అనిరుధ్ రెడ్డి డిమాండ్ చేసారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు లో భాగమైన కరివెన రిజర్వాయర్ వద్ద కుర్చీ వేసుకొని కూర్చొని పనులు పూర్తి చేయిస్తానని కేసీఆర్ హామీ ఇచ్చారని గుర్తు చేసారు. అయితే ఇప్పుడు కేసీఆర్ కనిపించడం లేదు, ఆయన కుర్చీ కూడా కనిపించడం లేదంటూ అనిరుధ్ రెడ్డి ఎద్దేవా చేసారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణపనులు 90శాతం పూర్తయ్యాయని నార్లాపూర్ లో కేసీఆర్ అబద్ధాలు చెప్పారని, వాస్తవానికి బీఆర్ఎస్ హయాంలో 50 శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయని స్పష్టం చేసారు. ప్రాజెక్టులు పూర్తి చేయడం బీఆర్ఎస్ నేతల లక్ష్యం కాదని, వాటిని అసంపూర్తిగా పెట్టి అంచనాలు పెంచి కమీషన్లు దండుకోవడమే వారి విధానమని తీవ్రస్థాయిలో విమర్శించారు. రైతులకు సంకెళ్లు వేసి, కాంట్రాక్టర్ల జేబులు నింపడమే బీఆర్ఎస్ నేతల నీతి అని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వ హయాంలోనూ ఉదండాపూర్ నిర్వాసితులు ధర్నాలు చేసినా తాము వారిని అరెస్టులు చేయించలేదని, అందరినీ ఒప్పించి ఈరోజున ఎలాంటి ఇబ్బందులు లేకుండా రిజర్వాయర్ పనులు చేయిస్తున్నామని అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు. రాబోయే మూడేళ్ల కాలంలో ప్రాజెక్టు పనులు, రిజర్వాయర్ కు సంబంధించిన కుడి, ఎడమ కాల్వల పనులు పూర్తి చేయాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు జిల్లా వాసి కావడంతో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ను పూర్తి చేయడానికి కృతనిశ్చయంతో ఉన్నారని చెబుతూ, సీఎం రేవంత్ కు, డిప్యూటీ సీఎం భట్టికి అనిరుధ్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదాలు జరగకుండా రహదారులపై ఏర్పడిన గుంతలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులకు అదేశాలు

**-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**




జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) జనవరి 03:శనివారం ఐడిఓసి కార్యాలయంలో పోలీస్, రవాణా, ఆర్అండ్బి, జాతీయ రహదారులు, వైద్య, పంచాయతీ రాజ్ తదితర శాఖల అధికారులతో డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి పోలీస్, రవాణ, ఆర్అండ్బి అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి ప్రమాదాల నియంత్రణకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు కోసం ప్రతిపాదనలు పంపాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. రహదారులపై పశువుల సంచారాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్, పంచాయతి రాజ్ అధికారులను ఆదేశించారు. ప్రతి నెలా క్రమం తప్పక రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాలు తప్పనిసరిగా నిర్వహించాలని స్పష్టం చేశారు. అలాగే నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ద్వారా పెట్రోలింగ్, అంబులెన్స్ సేవలను అందుబాటులోకి తేవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు మరియు అన్ని సంక్షేమ శాఖల వసతి గృహాల విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించాలని, విద్యార్థుల ద్వారా తల్లిదండ్రులు రోడ్డు భద్రత నియమాలు పాటించేలా ప్రరోడ్డు ప్రమాదాల నివారణలో అవగాహన (ఎడ్యుకేట్), చట్టాలు అమలు (ఎన్ఫోర్స్), మెరుగైన రహదారి రూపకల్పన (ఇంజనీరింగ్), తక్షణ వైద్య సహాయం (ఎమర్జెన్సీ) అత్యంత కీలకమని ఆయన తెలిపారు. వాహనదారుల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచడం, మద్యం సేవించి వాహనం నడపడంపై కఠిన చర్యలు, హెల్మెట్ఉసీట్ బెల్ట్ తప్పనిసరి అమలు, ప్రమాదం జరిగిన వెంటనే అత్యవసర వైద్య సేవలు అందేలా వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. రోడ్డు భద్రత లక్ష్యంగా ప్రతి శాఖ తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తేనే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ఆయన పేర్కొన్నారు. ప్రమాదం జరిగినప్పుడు క్షతగాత్రులను అత్యవసర వైద్య సేవలకు తరలించిన వ్యక్తులకు రహవీర్ అవార్డుతో పాటు రూ.25 వేలు నగదు బహుమతి అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నరేష్ కుమార్, ఆర్టీఓ సంధాని, ఆర్అండ్బి ఈఈ రమేష్, ఎన్ హెచ్ ఈఈ మనోహర్, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాధికారి డా. మధుసూదన్, ఐరాడ్- డిఆర్ఎం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.చారం చేయాలని తెలిపారు.

**భూ సంబంధిత దరఖాస్తులకు పరిష్కారం వేగవంతం చేయండి**

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) జనవరి 03: భూపాలపల్లి జిల్లాలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు అన్ని స్థాయిలలో పూర్తిగా పరిష్కారం అయినప్పుడే ప్రయోజనం చేకూరుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం ఐడీఓసీ కార్యాలయంలో భూ భారతి, 22-ఏ, సాదా బైనామా, అసైన్డ్ భూముల దరఖాస్తులపై అన్ని మండలాల తహసీల్దార్లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల స్థితిగతులను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సంబంధిత దరఖాస్తులను నిబంధనల ప్రకారం వేగవంతంగా పరిష్కరించాలని తహశీల్దార్లను ఆదేశించారు. దరఖాస్తుదారులు కార్యాలయాల చుట్టూ తిరగకుండా సమయపాలనతో స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. పెండింగ్‌కు కారణాలను గుర్తించి వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు.

# సావిత్రిబాయి పూలే జయంతి ఘనోత్సవం మహిళా ఉపాధ్యాయినులకు సన్మానరౌ





మహబూబాబాద్, 03,జనవరి, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్)భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ & మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ హాజరై, అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో (స్థానిక సంస్థలు), కె. అనిల్ కుమార్ (రెవెన్యూ) లతో కలిసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం విద్యారంగంలో విశిష్ట సేవలు అందించిన మహిళా ఉపాధ్యాయినులకు సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, జడ్పీ సీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, బీసీ & మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్, వెల్ఫేర్ అధికారి సబిత, విద్యా శాఖ అధికారులు అప్పారావు, శ్రీరాములు, విజయకుమారితో పాటు వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ



మహబూబాబాద్,జనవరి,03,జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్)భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, మహనీయ సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శుక్రవారం మహబూబాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ టీ. రాజేశ్వర్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమె భారతదేశపు తొలి ఆధునిక మహిళా ఉపాధ్యాయురాలిగా భావించబడుతుంది; పూణెలో బాలికలకు బోధిస్తూ తన సేవ మొదలుపెట్టింది. 1848లో పూణెలోని భీడే వాడలో భర్త జ్యోతిరావుతో కలిసి దేశంలోనే మొదటి బాలికల పాఠశాల స్థాపించింది; 1850ల నాటికి 15ఒ18 పాఠశాలలు ప్రారంభించడంలో పూలే దంపతుల పాత్ర ఉంది. మహిళా విద్యాభివృద్ధికి సావిత్రిబాయి పూలే చేసిన సేవలు దేశానికి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీధర్, మెప్మా డిఎంసీ విజయ, ఆర్వో రఘు, ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీహరి, కల్రాం తదితర అధికారులు, సిబ్బంది పాల్గొని సావిత్రిబాయి పూలే సేవలను స్మరించుకున్నారు.

# హంగర్-విక్స్ ఆఫ్ సర్వీస్ కార్యక్రమం..





లయన్స్ ఇంటర్నేషనల్ పిలుపుమేరకు రామగుండం జనవరి 3, (నిజం న్యూస్)లయన్స్ ఇంటర్నేషనల్ పిలుపు మేరకు హంగర్-వీక్స్ ఆఫ్ సర్వీస్ కార్యక్రమాన్ని 3 జనవరి నుంచి,11 జనవరి 2026 వరకు నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ద్వారా.. ప్రజాసేవను లక్ష్యంగా చేసుకుని ఆహార పంపిణీ, ఆరోగ్యకరమైన మరియు పోషకాహారంపై అవగాహన,జంక్ ఫుడ్‌ను నివారించడం,రైతులకు మద్దతు,సామూహిక భోజన కార్యక్రమాలు,అలాగే పిల్లలు మరియు గర్భిణీ/పాలిచ్చే మహిళల్లో పోషకాహార లోపంపై అవగాహన కల్పించడం వంటి వివిధ కార్యక్రమాలు చేపట్టబడ్డాయి. ఈ గ్లోబల్ కార్యక్రమానికి అనుగుణంగా,లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం మగువా తొమ్మిది రోజుల పాటు నిర్వహించేందుకు పలు వినూత్న సేవా కార్యక్రమాలను ప్రణాళికబద్ధంగా రూపొందించింది. డే-1గా..కార్యక్రమం ప్రారంభమై, ప్రారంభోత్సవం అనంతరం లయన్స్ సర్వీస్ సెంటర్‌లో 120 మంది పేద మరియు అవసరమైన వారికి పులిహోర పంపిణీ చేయబడింది. ఈ కార్యక్రమాలు సమాజ సంక్షేమంపై క్లబ్‌కు ఉన్న దయ, నిబద్ధతను ప్రతిబింబించడంతో పాటు, క్లబ్ ప్రజాదరణను మరింత పెంచుతున్నాయి. ఈ కార్యక్రమంలో.. అధ్యక్షురాలు లయన్ బీనా సింగ్ ఎం జె ఎఫ్,కార్యదర్శి లయన్ అట్లూరి శశికళ ఎం జె ఎఫ్,జోన్ చైర్‌పర్సన్ లయన్ జి.సునీత ఎం జె ఎఫ్ పాల్గొన్నారు. సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడిన అధ్యక్షురాలు,లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ సేవా కార్యక్రమాల్లో..ముందుండి పనిచేస్తోందని,గత ఆరు నెలల్లో 436 కార్యక్రమాల ద్వారా, 49,000 మందికి పైగా లబ్ధి చేకూర్చినట్టు తెలిపారు. ఈ విజయానికి సహకరించిన అన్ని క్లబ్ సభ్యులకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.

# హలో కామ్రేడ్ ఛలో ఖమ్మం

**- జనవరి 18న ఖమ్మం లో జరిగే సిపిఐ శతాబ్ది సభ జయప్రదానికై పోస్టర్ల ఆవిష్కరణ**

**- వేలాదిగా కదలిరండి సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారది**




మహబూబాబాద్, 03,జనవరి, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్) భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా ఖమ్మం పట్టణ కేంద్రంలో జనవరి 18న 5 లక్షల మందితో జరిగే భారీ బహిరంగ సభకు వేలాదిగా మానుకోట ప్రాంతం నుంచి కదలి రావాలని నేడు బహిరంగ సభ పోస్టర్లను ఆవిష్కరించారు ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి మాట్లాడుతూ దేశంలో నాడు స్వాతంత్రోద్యమం నుండి నేటి వరకు ప్రజల కోసం ఉద్యమించిన ఏకైక పార్టీ సిపిఐ 100 సంవత్సరాలు ఉత్సవాలు జరుపుకోవడం గర్వకారణమని ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు వేలాదిగా ఈ ప్రాంతం నుంచి కదలి రావాలని పిలుపునిచ్చారు దేశంలో ఫాసిస్టు బీజేపీ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు భారతదేశంలో విభజించి పాలించే బిజెపిని ఓడించాలన్నారు కమ్యూనిస్టులు ఎక్కడున్నారు అనే వారికి ఖమ్మం లో జరిగే భారీ బహిరంగ సభ ద్వారా ఈ పాలకులు కు బుద్ధి చెబుతామన్నారు 40 దేశాల నుండి ప్రతినిధులు హాజరవుతున్నారని దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి సిపిఐ ప్రతినిధులు శ్రేయులు వేలాదిగా తరలివస్తున్న ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు ఎర్ర చొక్కాలు ఎర్ర చీరలు ధరించి ఖమ్మంలో కదం తొక్క పోతున్నామని హాలో కామ్రేడ్ ఛలో కంభం పేరుతో వేలాదిగా కదలి వచ్చి బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మరియు పెరుగు కుమార్ దేశ పల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న తండ సందీప్ వీరవెల్లి రవి జలగం ప్రవీణ్ గాదం శ్యాం ప్రసాద్ యాదవ్ బల్లెం శ్రీకాంత్ మెతుకు కుమార్ మిరియాల మల్లికార్జున్ రమేష్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అభ్యున్నతికి చిత్తశుద్ధితో పని చేయాలి






**- .జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- అంగన్వాడి,మహిళ ఉపాధ్యాయురాల్లా కి సన్మానం**

**- ఘనంగా జరిగిన మహిళ ఉపాధ్యాయురాల దినోత్సవం వేడుకలు**

రామగుండం జనవరి 3,( నిజం న్యూస్)ప్రభుత్వ పాఠశాలల్లో.. చదువుకునే విద్యార్థుల అభ్యున్నతికి చిత్తశుద్ధితో కృషి చేయాలని,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా, నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కార్యక్రమాన్ని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా నిర్వహించాలని,రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, బాలికల విద్య కోసం సావిత్రిబాయి పూలే చాలా కృషి చేశారని, దేశంలోనే మొట్టమొదటిసారిగా మహిళల విద్య కోసం ప్రత్యేకంగా పాఠశాలలు ప్రారంభించారని తెలిపారు. సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మనం ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థుల అభ్యున్నతి కోసం కృషి చేయాలని, విద్యార్థులలో విద్యా ప్రమాణాలు పెంచే దిశగా ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ సూచించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలోని మహిళ ఉపాధ్యాయులను, అంగన్వాడి ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో.. జిల్లా విద్యాశాఖ అధికారి శారద,జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త మల్లేశం,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య స్కూల్ లో..జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం ఘనంగా నిర్వహణ



రామగుండం జనవరి 3,( నిజం న్యూస్)గోదావరిఖని పట్టణంలోని సప్తగిరి కాలనీలో ఉన్న,శ్రీ చైతన్య స్కూల్‌లో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో అవగాహన ప్రధాన పాత్ర పోషిస్తుందనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని విద్యార్థుల్లో చైతన్యం కలిగేలా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా..రామగుండం ఆర్టీఏ అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ సాగర్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలను పాటించడం ద్వారా,అనేక విలువైన ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ వినియోగించు కోవాలని, సూచించారు. అలాగే ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం,వాహన వేగాన్ని నియంత్రించడం, సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపకూడదని స్పష్టంగా వివరించారు. చిన్న వయసులోనే రోడ్డు భద్రతపై సరైన అవగాహన కలిగి ఉంటే భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా మారతారని ఆయన అన్నారు. విద్యార్థులు నేర్చుకున్న విషయాలను తమ తల్లిదండ్రులు, స్నేహితులు,పరిసర ప్రజలకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో..ఏజీఎం అరవింద్ రెడ్డి రోడ్డు భద్రత అనేది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా,ప్రతి పౌరుడి కర్తవ్యమని తెలిపారు. స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల భద్రతే స్కూల్ యొక్క ప్రధాన లక్ష్యమని,రోడ్డు భద్రతపై ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు. ఇంచార్జి అనీల్ మాట్లాడుతూ...రోడ్డు నియమాలు పాటించడం ద్వారా,ప్రమాదాలను నివారించవచ్చని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో.. ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.



# మోదీపై కూనంనేని వ్యాఖ్యలు.. తీవ్రంగా స్పందించిన కిషన్ రెడ్డి

రాజకీయాల్లో హుందాతనం, పరిణతి అవసరమని, కానీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వ్యక్తిగత దూషణలు, అర్థంలేని ఆరోపణలు చేయడం దురదృష్టకరమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ప్రధానిపై ఆయన చేసిన వ్యాఖ్యలు హేయమైనవని అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికై, దేశాభివృద్ధికి అహోరాత్రులు శ్రమిస్తూ, అంతర్జాతీయస్థాయిలో భారతదేశ గౌరవాన్ని పెంచుతున్న నాయకుడు మోదీ అని కొనియాడారు. అలాంటి ప్రధానిపై కూనంనేని అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయడాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని కిషన్ రెడ్డి అన్నారు. ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయ దివాలాకోరుతనాన్ని బయటపెట్టాయని విమర్శించారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారనే విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. కూనంనేని వంటి వారు చేస్తున్న వ్యాఖ్యలతో ప్రజాస్వామ్య విలువలపై,

# శ్రీ చైతన్య స్కూల్ లో..జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం ఘనంగా నిర్వహణ





రామగుండం జనవరి 3,( నిజం న్యూస్)గోదావరిఖని పట్టణంలోని సప్తగిరి కాలనీలో ఉన్న,శ్రీ చైతన్య స్కూల్లో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు.రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో అవగాహన ప్రధాన పాత్ర పోషిస్తుందనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని విద్యార్థుల్లో చైతన్యం కలిగేలా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా..రామగుండం ఆర్టీఏ అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ సాగర్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలను పాటించడం ద్వారా,అనేక విలువైన ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు.ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ వినియోగించుకోవాలని, సూచించారు.అలాగే ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం,వాహన వేగాన్ని నియంత్రించడం, సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపకూడదని స్పష్టంగా వివరించారు.చిన్న వయసులోనే రోడ్డు భద్రతపై సరైన అవగాహన కలిగి ఉంటే భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా మారతారని ఆయన అన్నారు.విద్యార్థులు నేర్చుకున్న విషయాలను తమ తల్లిదండ్రులు, స్నేహితులు,పరిసర ప్రజలకు తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో..ఏజీఎం అరవింద్ రెడ్డి రోడ్డు భద్రత అనేది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా,ప్రతి పౌరుడి కర్తవ్యమని తెలిపారు. స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల భద్రతే స్కూల్ యొక్క ప్రధాన లక్ష్యమని,రోడ్డు భద్రతపై ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు.ఇంచార్జి అనీల్ మాట్లాడుతూ...రోడ్డు నియమాలు పాటించడం ద్వారా,ప్రమాదాలను నివారించవచ్చని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో.. ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# జిల్లా ఎస్పీ డా. శబరీష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన హెడ్ కానిస్టేబుళ్లు

మహబూబాబాద్,03,జనవరి,జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్)వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏఆర్‌పీసీలుగా విధులు నిర్వహిస్తూ, ఇటీవల ఏఆర్ హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొందిన అధికారులు గురువారం మహబూబాబాద్ జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా. శబరీష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు మహబూబాబాద్ జిల్లాకు కేటాయించబడిన అధికారులు ఎటి. సురేంద్ర బాబు, ఎ. నరేందర్, ఎం. జియ్యుద్దీన్, ఎం. విద్యాసాగర్ రెడ్డి, టి. దామోదర్, ఎం. ఇంకేశఫ్ అలీ ు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీని కలసి తమకు అప్పగించిన బాధ్యతలను క్రమశిక్షణతో, నిబద్ధతతో నిర్వర్తిస్తూ పోలీస్ శాఖ ప్రతిష్టను మరింత పెంచేందుకు కృషి చేస్తామని తెలిపారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. శబరీష్



పదోన్నతి పొందిన అధికారులను అభినందిస్తూ,ప్రజా భద్రత, చట్ట పరిరక్షణలో మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు విధి నిర్వహణలో నిజాయితీ, బాధ్యత, సమర్పణ భావంతో పని చేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని వారికి హితవు పలికారు.

# భాదేపల్లి హై స్కూల్ శతాబ్ది ఉత్సవాలకు సీఎం రాక.

జడ్చర్ల జనవరి 3, (నిజం చెపుతాం)ఫిబ్రవరి 3 వ తేదీన జడ్చర్ల మున్సిపాలిటీ భాదేపల్లి హైస్కూల్ శతాబ్ది ఉత్సవాలలో పాల్గొనడానికి సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఖరారు అయ్యింది.ఈ సందర్భంగా శతాబ్ది ఉత్సవాల కమిటీ సభ్యులు మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయిని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతూ,ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో హై స్కూల్ లో ఒక నెలలో చేపట్టాల్సిన పనుల వివరాలు కలెక్టర్ దృష్టికి తెగా పంచాయతీరాజ్ ఇ ఇ ని పంపనున్నట్లు కలెక్టర్ తెలిపారు.జడ్చర్ల ఎంఎల్ఏ జనంపల్లి అనిరుధ్ రెడ్డి సహకారంతో తో ఏర్పాట్లు ఊపందుకున్నాయని కమిటీ సభ్యులు తెలిపారు కలెక్టర్ ను కలిసిన వారిలో శతాబ్ది



ఉత్సవాల కమిటీ సభ్యులు బాదామి రవిశంకర్,వడ్ల కృష్ణ, పెద్ది బాలకృష్ణ,రమణా చారి, జయ ప్రకాష్, ఎంఈఓ మంజుల,ప్రధానోపాధ్యాయులు చంద్రకళ ,టీచర్లు పాల్గొన్నారు

# గాడేపల్లి జడ్.పి.హెచ్.ఎస్ లో సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు

వరంగల్ జనవరి 3( నిజం న్యూస్ ) కిల్లా వరంగల్ మండల.గాడే పెల్లి జడ్.పి.హెచ్.ఎస్. పాఠశాల యందు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల జడ్.పి.హెచ్.ఎస్. ప్రధానోపాధ్యాయులు వెంకన్న అధ్యక్షతన జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు వెంకన్న మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఆనాడు సమాజంలో ఉన్న మూఢనమ్మకాలను తొలగించుటకు కృషిని వివరించారు సావిత్రిబాయి పూలే మొదటి మహిళా ఉపాధ్యాయురాలు గా చేసిన విషయాలను తెలుపుతూ తన జీవిత కాలములో 52 పాఠశాలలను స్థాపించినారని అన్నారు. ఈ కార్యక్రమంలోని విద్యార్థులు సావిత్రిబాయి పూలే పాటలతో మరియు ఉపన్యాసాన్ని కార్యక్రమం లో కొనసాగించారు. సావిత్రిబాయి పూలే జయంతి భాగముగా పాఠశాలలోని మహిళ



ఉపాధ్యాయులు కృష్ణవేణి మరియు సరళను ఉపాధ్యాయ బృందం విద్యార్థులు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయ బృందం ప్రవీణ్ కుమార్ పాపిరెడ్డి కుమారస్వామి సుదర్శన్ విద్యార్థులు గ్రామస్తులు యువకు లు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# సావిత్రిబాయి పూలే 195 వ జయంతి వేడుకలు

ప్రిన్సిపాల్ పి. అపర్ణ

వరంగల్ జనవరి 3( నిజం న్యూస్ ) వరంగల్ పర్వతగిరి మండల కేంద్రంలోని పీఎం సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల అండ్ కళాశాల లో ని ప్రిన్సిపల్ పి. అపర్ణ ఆధ్వర్యంలో మహిళ ఉపాధ్యాయుల దినోత్సవంగా సందర్భంగా సావిత్రిబాయి పూలే 195 వ జయంతి ని పురస్కరించుకొని పీఎం సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల అండ్ కళాశాల లోని సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలోని ప్రిన్సిపాల్ పి అపర్ణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళా విద్యకు అంకితమై సమాజంలో అణగారిన వర్గాల కోసం నిరంతరం పోరాడిన మహానీయురాలు సావిత్రిబాయి పూలే అన్నారు. మహిళల విద్య స్వాతంత్ర్యం సమాన హక్కుల కోసం ఆమె చేసిన సేవలు చిరస్మిరణియమని అన్నారు. సావిత్రిబాయి పూలే ఆశయాలను ప్రతి ఒక్కరు తమ జీవితాల్లో అనుసరించాలని ముఖ్యంగా యువత



విద్యను ఆయుధంగా చేసుకొని సమాజ పురోగతికి కృషి చేయాలని ప్రిన్సిపాల్ పి.అపర్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ స్వాతి పాల్గొన్న ఉపాధ్యాయ బృందం ప్రవళిక జెయల్. భవాని ఎస్ ఆర్ ఈ ఈ. శోభ. శ్రీదేవి. ఉష. మాధవి. రజిని. వీణ. కవిత. సంధ్య. శ్రావణి. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# అసంపూర్తిగా ఉన్న ఇందిరమ్మ ఇళ్లు(డబుల్ బెడ్ రూమ్)నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి..

**- కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే అభివృద్ధి జరిగింది**

**- రామగుండం శాసనసభ్యులు స్పష్టీకరణ..**



రామగుండం జనవరి 3,( నిజం న్యూస్)రామగుండం నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో పెండింగ్‌లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు & రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శనివారం అసెంబ్లీలో జరిగిన సమావేశంలో ఆయన నియోజకవర్గ అభివృద్ధి గురించి ప్రస్తావించారు. గోదావరి నది పరీవాహక ప్రాంతంలో నిరుపేదలకు ఇళ్ల నిర్మాణం చేపట్టామని,అయితే ప్రతిసారి గోదావరి వచ్చే సమయంలో..ఈ నిర్మాణాలు నది వరద నీటితో నిండుకుంటున్నాయని పేర్కొన్నారు.అలా కాకుండా ఈసారి ప్రత్యేక నిధులు కేటాయిస్తే మరమ్మతులు చేసి నిరుపేదలకు అందిద్దామని పేర్కొన్నారు. వైయస్సార్ సర్కారు హయాంలోనే సుమారు 18వేల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చామని గుర్తు చేశారు.అలాగే ఈసారి ఈ ప్రాంతంలో కాంట్రాక్టు కార్మికులు అధికంగా ఉన్నారని... వారి బతుకుదెరువు కోసం ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేద్దామని పేర్కొన్నారు.ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి,భట్టి విక్రమార్క పరిశీలించి ఇళ్ల నిర్మాణానికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ఆయన ప్రత్యేకంగా కోరారు.

# బ్యాంకుల్లో భద్రతపై గోదావరిఖని సీఐ తనిఖీ





రామగుండం జనవరి 3,( నిజం న్యూస్)ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు, భద్రతా చర్యల్లో భాగంగా గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్ పక్కన, ఎస్బిఐ బ్యాంక్,న్యూ అశోక్ థియేటర్ పక్కన యూనియన్ బ్యాంక్, మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఉన్న హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్,రమేష్ నగర్ లోని యూనియన్ బ్యాంక్ లలో,గోదావరి అర్బన్ బ్యాంక్ మున్సిపల్ ఆఫీస్,బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర,గోదావరి అర్బన్ బ్యాంక్ మున్సిపల్ ఆఫీస్, ఇండియన్ బ్యాంక్ అలహాబాద్ బ్యాంక్ మార్కండేయ కాలనీ, గాయత్రి బ్యాంక్ లక్ష్మీ నగర్,ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ లక్ష్మీ నగర్,ఎటిఎం సెంటర్ లను గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి తనిఖీలు నిర్వహించారు. అదేవిదంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని మిగతా బ్యాంకుల్లో భద్రతపై ఎస్ ఐ అనూష,క్రైమ్ పార్టీ సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ,ప్రైవేట్ బ్యాంకుల్లో,ఏటీఎంల వద్ద తనిఖీలు నిర్వహించారు.నేరా నియంత్రణ ముందస్తు చర్యలలో భాగంగా బ్యాంక్,ఎటిఎం సెంటర్లలో అలారం పనిచేసేలా చూడాలని,అదేవిధంగా హై రిజల్యూషన్ కలిగిన సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలనీ అవి పని చేస్తున్నాయా లేదా తప్పనిసరిగా చెక్ చేయాలనీ సూచించి అందులో రికార్డు అయినా దృశ్యాలు,ఫోటో లు చెక్ చేయడం జరిగింది.ఏదైనా నేరం జరిగినప్పుడు సీసీ కెమెరాలు వలన నిందితులను గుర్తించడానికి, అనుమానాస్పద వ్యక్తులు బ్యాంకు ఏటీఎం పరిసరాల్లో తిరిగినా కూడా గుర్తించే అవకాశం ఉంటుందని సీఐ బ్యాంక్ అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ...సీసీ టీవీ కెమెరాలు బ్యాంకులు భద్రత ప్రయోజనాల కోసం కలిగి ఉండాలని సూచించారు. తదనుగుణంగా బ్యాంకు భద్రతాంశాలపై బ్యాంకు ఆవరణ అంతా కవర్ అయ్యేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, స్ట్రాంగ్ రూమ్,సెక్యూరిటీ గార్డ్,సీసీ కెమెరాలు,లైటింగ్, సెక్యూరిటీ గార్డ్ ఏర్పాటు,బ్యాంకుల్లో భద్రతా లోపాలు ఉండకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.బ్యాంక్ కు వచ్చే కస్టమర్ లకు ఎవరైనా ఎక్కువ సమయం బ్యాంక్ లో ఉన్నట్టు అనుమానస్పదంగా అనిపిస్తే సమాచారం చెప్పాలని,బ్యాంకు నుండి డబ్బులు డ్రా చేసుకొని వెళ్లేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా కస్టమర్లకు అవగాహన కల్పించాలని బ్యాంక్ అధికారులకు సిఐ సూచించారు.

# సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయం





కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) జనవరి 03: బాలికల కోసం తొలి పాఠశాలను స్థాపించి మహిళా విద్యకు దిశానిర్దేశం చేసిన సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయమని కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ కొనియాడారు. సావిత్రిబాయి పూలే 195వ జయంతిని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో, శనివారం జిల్లా ఐడిఓసి కార్యాలయంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు ఆత్మవిశ్వాసంతో, ధైర్యంతో, సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని సూచించారు. అత్యున్నత ప్రమాణాలతో విద్యాబోధన చేస్తూ దేశానికి ఉత్తమ పౌరులను అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. సావిత్రిబాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని బాలబాలికల్లో ప్రేరణ కలిగించేలా విద్యాబోధన చేయాలని, సమసమాజ నిర్మాణంలో విద్యార్థులను భాగస్వాములుగా తీర్చిదిద్దాలని కోరారు. ఆత్మవిశ్వాసంతో ప్రతి సమస్యను అధిగమించేలా విద్యార్థులను మలచాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. అనంతరం జిల్లాలోని 18 మంది ఉపాధ్యాయులను విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఇటీవల గ్రూప్‌ఉ 1 అధికారిగా ఎంపికైన ఎస్సీ వెల్ఫేర్ శాఖ అధికారిణి సుకీర్తిని ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాజేందర్, సంక్షేమ అధికారి మల్లేశ్వరి, సీఎమ్ఓ సామల రమేష్, ఎఎంఓ పింగిలి విజయపాల్ రెడ్డి, ఏఎస్ఓ రామకృష్ణ, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అవార్డు గ్రహీతలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న ఫోన్ బాధితుడికి అప్పగించిన పసర పోలీసులు

గోవిందరావుపేట ప్రతినిధి జనవరి 3 (నిజంచెపూతాం) పసరా గ్రామానికి చెందిన చెరుకుల సురేష్ కొద్దిరోజుల క్రితం సెల్ ఫోన్ ఎక్కడో పోవడంతో వెంటనే పసరా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా పసర పోలీసులు చాకచక్యంగా పోగొట్టుకున్న ఫోన్ ని కనిపెట్టగా ఈరోజు పసరా ఎస్సై తాజుద్దీన్ బాధితుడు సురేష్ కి అప్పగించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్సై తాజుద్దీన్ మాట్లాడుతూ సెల్ ఫోన్ వాడే ప్రజలు ఫోన్లో విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు బాధితుడు చెరుకుల సురేష్ పోగొట్టుకున్న సెల్ ఫోన్ ని కనిపెట్టి అందజేసినందుకు



ఎస్ఐ తాజుద్దీన్ కు మరియు పోలీసు బృందానికి కృతజ్ఞతలు తెలిపారు

# జాతీయ రోడ్ భద్రత మాసోత్సవం-2026

ఉ జిల్లా రవాణాశాఖ అధికారి మహమ్మద్ సంధాని.జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) జనవరి 03: భారత దేశం అభివృద్ధి చెందుతున్న దేశాలలో నాల్గవ స్థానంలో ఉన్నప్పటికీ, రోడ్డు ప్రమాదాల పరంగా దురదృష్టవశాత్తు మొదటి స్థానంలో నిలుస్తోందని జిల్లా రవాణాశాఖ అధికారి మహమ్మద్ సంధాని తెలిపారు. శనివారం 5 ఇంక్లైన్ లో రహదారి భద్రతా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు విస్తరణ పెరిగినప్పటికీ, వాహనాల సంఖ్య గణనీయంగా పెరగడం వల్ల ప్రమాదాలు కూడా అధికమవు తున్నాయని పేర్కొన్నారు. 2024 సంవత్సరంలో దేశవ్యాప్తంగా సుమారు 4,80,000 రోడ్డు ప్రమాదాలు జరగగా, అందులో 1,70,000 మంది మృతి చెందారని, మిగిలిన వారు తీవ్రంగా గాయపడి క్షతగాత్రులుగా మారి కుటుంబాలకు, సమాజానికి భారంగా మారుతున్నారని తెలిపారు. జరిగిన మొత్తం రోడ్డు ప్రమాదాలలో సుమారు 80 శాతం మంది యువతే ఉన్నారని, వీరిలో 18 నుంచి 45 సంవత్సరాల వయస్సు కలిగి కుటుంబాలను పోషించే వారు ఎక్కువగా ఉన్నారని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో యువత మరణించడం వల్ల దేశానికి ఏటా సుమారు 3.14 శాతం జిడిపి నష్టం వాటిల్లుతోందని వివరించారు. రోడ్డు ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గత 37 సంవత్సరాలుగా "రోడ్ సేఫ్టీ వీక్" నిర్వహించినప్పటికీ ప్రమాదాలు తగ్గకపోవడంతో, భారత ప్రభుత్వం దీనిని జాతీయ రోడ్ భద్రత మాసోత్సవంగా మార్పు చేసి, ప్రతి సంవత్సరం జనవరి నెల మొత్తం విస్తృతంగా



అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ఈ మాసోత్సవం ద్వారా రోడ్డు ప్రమాదాలను వరకు తగ్గించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం రహ వీర్ ను అమలు చేస్తోందన్నారు. రోడ్డు ప్రమాదం జరిగిన అనంతరం గాయపడిన క్షతగాత్రులను త్వరితగతిన ఆసుపత్రికి చేర్చి ప్రాణాలను కాపాడిన వారికి ప్రభుత్వం రూ.25,000 నగదు ప్రోత్సాహకం అందించడంతో పాటు, ఎలాంటి చట్టపరమైన ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగంతో పాటు మద్యం సేవించి వాహనాలు నడపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా రవాణాశాఖ అధికారి మహమ్మద్ సంధాని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ ఏఎంవిఐ సుందర్ లాల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట డఫోడిల్స్ హైస్కూల్‌లో ఘనంగా సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు

### ప్రిన్సిపల్ జుబేధ్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహణ - ముఖ్య అతిథిగా కరస్పాండెంట్ చింతల నరేందర్

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జనవరి 3(నిజం న్యూస్)చదువుల తల్లి, మహిళా విద్యకు మార్గదర్శకురాలైన మహనీయురాలు సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలను వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని డఫోడిల్స్ హైస్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపల్ జుబేధ్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించగా, డఫోడిల్స్ హైస్కూల్ కరస్పాండెంట్ చింతల నరేందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ చింతల నరేందర్ మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే దంపతులు సుమారు 180 సంవత్సరాల క్రితమే మహిళా విద్యకు వేసిన బలమైన పునాదులే నేటి మహిళా స్వేచ్ఛకు, సమాన హక్కులకు ప్రధాన కారణమని పేర్కొన్నారు.కులాల పేరుతో తరతరాలుగా అణచివేతకు గురైన బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహానుభావుడు మహాత్మా జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. మహిళల సాధికారతకు నిలువెత్తు ప్రతీకగా నిలిచిన ఆమె, దేశంలో బడుగు బలహీన వర్గాలకు చెందిన మహిళలు చదువుకునే అవకాశాలు కల్పించేందుకు పాఠశాలలు




ప్రారంభించారని తెలిపారు.తన భర్త జ్యోతిరావు పూలేతో కలిసి సత్యశోధక సమాజాన్ని స్థాపించి, బాల్య వివాహాలు, మూఢనమ్మకాల నిర్మూలన కోసం అహర్నిశలు శ్రమించిన వీరనారి సావిత్రిబాయి పూలే అని గుర్తుచేశారు. ఆమె ఆశయాలను విద్యార్థులు తమ జీవితాల్లో అమలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డఫోడిల్స్ హైస్కూల్ ప్రిన్సిపల్ జుబేధ్ ఖాన్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# ఆత్మవిశ్వాసంతో మెరిసిన ఇనాయా ఫాతిమా

టి ఈ డి ఎస్ కార్నివల్ 2025లో ప్రతిభ చాటిన ప్రతినిధి సత్తార్ కుమార్తెజడ్చర్ల జనవరి 3 (నిజం చెపుతాం)బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని మాంటిస్సోరి హైస్కూల్, గంజ్ ఉ జడ్చర్లలో తెలంగాణ ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ సొసైటీ ( టి ఈ డి ఎస్) ఆధ్వర్యంలో టి ఈ డి ఎస్ కార్నివల్ 2025ను ఘనంగా, ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమం నవంబర్ 14 తారీకు జరిగింది. వివిధ తరగతులకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సృజనాత్మక మరియు కళాత్మక ప్రతిభను ప్రదర్శించారు.ఈ కార్నివల్ యొక్క ప్రధాన ఉద్దేశ్యం బాలల సర్వతోముఖాభివృద్ధిని సాధించడం, అలాగే వారి అంతర్లీన ప్రతిభను వెలికి తీసుకురావడం. ఈ సందర్భంగా నర్సరీ విద్యార్థిని ఇనాయా ఫాతిమా, ప్రతినిధి సత్తార్ కుమార్తె, బాలల దినోత్సవ ప్రత్యేక పోటీల్లో అత్యుత్సాహంతో, ఆత్మవిశ్వాసంతో పాల్గొని అందరి దృష్టిని ఆకర్షించింది. ఆమె చూపిన విశేష ప్రతిభకు గాను టి ఈ డి ఎస్ సంస్థ ఆమెను ప్రశంసాపత్రంతో సత్కరించింది.ఈ కార్యక్రమంలో మాట్లాడిన టి ఈ డి ఎస్ బాధ్యులు, చిన్న వయసులోనే పిల్లల ప్రతిభను ప్రోత్సహించడం భవిష్యత్తుకు



బలమైన పునాదిగా మారుతుందని తెలిపారు. పిల్లల విద్య, వ్యక్తిత్వ వికాసం మరియు సృజనాత్మక నైపుణ్యాల అభివృద్ధికి టీఈడీఎస్ సంస్థ నిరంతరం కృషి చేస్తుందని వారు స్పష్టం చేశారు. టి ఈ డి ఎస్ కార్నివల్ 2025 సంతోషభరితమైన మరియు ఆశావహ వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

# నర్సంపేట సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్ నందు ఘనంగా సావిత్ర్రి బాయి పూలే జయంతి.




నర్సంపేట 03 జనవరి 2026(నిజం చెపుతాం న్యూస్):నర్సంపేట సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్‌లో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ఉమామహేశ్వర్ మాట్లాడుతూ, మహిళల విద్య కోసం జీవితాన్ని అంకితం చేసిన సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆమె చూపిన మార్గాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొని సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర, మహిళా విద్య ప్రాముఖ్యతపై ప్రసంగాలు చేశారు. కార్యక్రమం మొత్తం విద్యార్థుల్లో సామాజిక చైతన్యం పెంచేలా సాగింది.



# శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం 2 వ రోజు

జడ్చర్ల జనవరి 3 (నిజం చెపుతాం)జనంపల్లి అనిరుద్ రెడ్డి శాసనసభ్యులు గారి ఆదేశాల మేరకు మున్సిపాలిటీ పరిధిలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం 2 వ రోజు 14వార్డులో నిర్వహించడం జరిగినది ఇట్టి కార్యక్రమానికి కోనేటి పుష్పలత చైర్ పర్సన్ మరియు జి లక్ష్మారెడ్డి కమిషనర్ మరియు శానిటేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో రోడ్ల పరిశుభ్రత, డ్రైనేజీలను శుభ్రం చేయడం, ప్రతి వార్డులో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం ప్రతిరోజు నిర్వహిస్తామని మున్సిపల్ కమిషనర్ తెలియజేయడం జరిగినది



# ఘనంగా సావిత్రిబాయి పూలే 195 వ జయంతి వేడుకలు

జడ్చర్ల జనవరి 3, (నిజం చెపుతాం) సావిత్రిబాయి పూలే 195 వ జయంతి ని పురస్కరించుకొని సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలోని జడ్చర్ల అసెంబ్లీ బీసీ జన సేన అధ్యక్షులు ఎల్పుటి వినయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళా విద్యకు అంకితమై సమాజంలో అణగారిన వర్గాల కోసం నిరంతరం పోరాడిన మహానీయురాలు సావిత్రిబాయి పూలే అన్నారు. మహిళల విద్య స్వాతంత్ర్యం సమాన హక్కుల కోసం ఆమె చేసిన సేవలు చిరస్మిరణియమని అన్నారు. సావిత్రిబాయి పూలే ఆశయాలను ప్రతి ఒక్కరు తమ జీవితాల్లో అనుసరించాలని ముఖ్యంగా యువత విద్యను ఆయుధంగా చేసుకొని సమాజ పురోగతికి కృషి చేయాలని జడ్చర్ల అసెంబ్లీ బీసీ జన సేన ఎల్పుటి వినయ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్ శ్రీను స్వామి కుమార్ జాంగిర్ బృందం గోపాల్ శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి.





బయ్యారం:జనవరి.03.(నిజం చెపుతాం) బయ్యారం మండలంలోని జగ్గుతండ పంచాయతీ పరిధిలో శనివారం సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు.జగ్గుతండ గ్రామంలో సంత రోడ్డులో గల సావిత్రిబాయి పూలే విగ్రహానికి సర్పంచ్ జయంతి వెంకటకృష్ణ,ఉపసర్పంచ్ గుంజ వీరస్వామి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు.నిమ్న వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరగని పోరాటం చేసి మహిళా విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేసిన సామాజిక కార్యకర్త సావిత్రిబాయి పూలే అని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీసీ జన సభ నాయకులు గౌని భాస్కర్,ప్రముఖ కవి కొమరె సాకి,వార్డు సభ్యులు ఇసం పావని,బానోత్ స్వాతి, మక్కల దుర్గారావు, తమ్మిశెట్టి రాందాస్, తునికిపాటి నాగేంద్ర చారి, బండారి నాగబాబు, యెలగోటి సునీల్,తునికి పాటి అనుష, పొన్నం మహేష్,బానోత్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్య సామాజిక మార్పునకు పునాది మండల విద్యాశాఖ అధికారి రవికుమార్ టిపిటిఎఫ్

గూడూరు ప్రతినిధి జనవరి 03 నిజం చెబుతాం గూడూరు మండల శాఖ ఆధ్వర్యంలో నూతన క్యాలెండరు ను మండల విద్యాశాఖ అధికారి జే రవికుమార్ చే జడ్పీహెచ్ఎస్ అయోధ్య పురం పాఠశాలలో ఆవిష్కరించడమైనది. వారు మాట్లాడుతూ విద్య అనేది సామాజిక మార్పునకు పునాది అని సావిత్రిబాయి పూలే నిరూపించారని అటువంటి కార్యక్రమాలను టి పి టి ఎఫ్ ఎల్లప్పుడూ నిర్వహిస్తుందని సమాజంలో మార్పులు రావాలంటే ప్రతి ఒక్కరు బాధ్యతతో ప్రవర్తించాలని చెప్పారు, హక్కులతో పాటు బాధ్యతలు కూడా నిర్వహించినప్పుడే సామాజిక మార్పు ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈక ఆదినారాయణ, ఉదయ్



కిరణ్, శ్రీనివాస్, రాజశేఖర్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# దొరవారితిమ్మాపురంలో స్వెట్టర్ల పంపిణీ

గూడూరు ప్రతినిధి జనవరి 03 నిజం చెబుతాం గూడూరు మండలం మట్టెవాడ గ్రామపంచాయతీ పరిధిలోని దొరవారి తిమ్మాపురం గ్రామంలో నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి కాంగ్రెస్ పార్టీ నాయకుడు బుడిగె సతీష్ గౌడ్ స్వెట్టర్ లను అందించారు. నిరుపేదలను చలి తీవ్రత నుంచి ఆదుకోవడానికి వీటిని అందించినట్లు ఈ సందర్భంగా సతీష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మట్టవాడ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు, వాసం వీరస్వామి, హనుమాన్ తండ సర్పంచ్ అజ్మీర రమేష్ నాయక్, భూపతి శ్రీను, ధనసరి రమేష్, పెనుక మహేందర్, శ్రావణ్ కుమార్, శ్రీధర్ శర్మ, ఈసం గణేష్, పూణెం లోకేష్, సురనేని మనీ



పటేల్, పూణేం సాయిరాం, మరియు ముఖ్య కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీ. మంద కృష్ణమాదిగ మర్యాదపూర్వకంగా కలిసిన కుర్రి శ్రీనివాస్

హుజూర్ నగర్,జనవరి3,(నిజం చెపుతాం)ది 03.01.2026 శనివారం నాడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మరియు యంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు గౌరవ, శ్రీ. మంద కృష్ణమాదిగ గారు మన హుజూర్ నగర్ నియోజకవర్గంలో కర్ల రాజేష్ లకప్ మరణం పట్ల విచారణ కోసం హుజుర్ నగర్ జైలు పర్యవేక్షణమరియు ప్రభుత్వ దౌఖానాన్ని సందర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమ నాయకులందరూ ఘన స్వాగతం పలకడం జరిగింది ఈ కార్యక్రమంలో కృష్ణన్న గారితో ప్రత్యేకంగా కుర్రి శ్రీనివాస్ యాతవాకిళ్ళ గ్రామ యంఆర్పీఎస్ అధ్యక్షులు మఠంపల్లి మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఇరుగు ప్రభు గారు మరియు ఇతర గ్రామ అధ్యక్షులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

